
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

తూర్పుగోదావరి

మంగళవారం 29 ఆగస్టు 2017 • 16



బిగ్ బాస్‌ల మాటల తూటాలు

సీఎం చంద్రబాబు..

బెట్టింగ్ ముఠాలు.. భూకబ్జా రాయుళ్లకు ఓటేయకండి
కాకినాడను పులివెందుల చేస్తామంటున్నారు
ఆ నేతల రూ.50 కోట్ల భూబాగోతం సంగతి తేలుస్తాం
కాకినాడను గ్రీన్ సిటీగా చేస్తాం...



ఎన్నికల సందర్భంలో అధినేతల వ్యాఖ్యలు ఇవీ..

వైసీపీ అధినేత జగన్..

సముద్రం సాక్షిగా సీఎంను బంగాళాఖాతంలో కలిపేయాలి
నంద్యాలతో నాంది.. కాకినాడలో తుది తీర్పు
చంద్రబాబు అబద్ధాల వాగ్దానాలకు మోసపోవద్దు
ఏడాదిలో వచ్చేది మేమే.. ఎవరు కావాలో తేల్చుకోండి



మొత్తం ఓటర్లు : 2,29,373	ఎన్నికలు జరిగే డివిజన్లు : 48	పోలింగ్ ఉదయం
పురుషులు : 1,13,044	బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య : 241	7 గంటల నుంచి
మహిళలు : 1,16,329	పోలింగ్ స్టేషన్ల సంఖ్య : 196	సాయంత్రం 5 వరకు



పోలింగ్ సామగ్రితో వెళుతున్న ఉద్యోగిని



నేడే పోలింగ్

- కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు సర్వంసిద్ధం
- పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది
- నంద్యాల ప్రభావంపై వైసీపీలో ఆందోళన
- కాకినాడలో నేడు సెలవు



ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ కార్తికేయ



నంద్యాల గెలుపు సందర్భంగా యనమల కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కళా వెంకట్రావు, ఇతర మంత్రులు

నంద్యాల ఉప ఎన్నిక ఫలితంతో జిల్లా 'దేశం'లో జోష్

కాకినాడ (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలు మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయి. మొత్తం 48 డివిజన్లకు జరిగే ఎన్నికలలో 2,29,373 మంది ఓటర్లుండగా.. ఇందులో మహిళా ఓటర్లు 1,16,329 మంది, పురుష ఓటర్లు 1,13,044 ఉన్నారు. టీడీపీ 39 డివిజన్లలోనూ, బీజేపీ 9 చోట్ల అభ్యర్థులను బరిలోకి దింపగా, వైసీపీ 48 డివిజన్లలలో బరిలో - మిగతా 15లో



గిరిజనుల సమస్యలపై అభ్యర్థనలు స్వీకరిస్తున్న ఎస్టీ శాసనసభా కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు - వార్త 16లో

లేఅవుట్‌ల అక్రమాలు..
రూ.200 కోట్లు

- డీఎల్‌పీవోలతో విజిలెన్స్ ఎస్పీ సమీక్ష
- ప్రస్తుతం రూ.16 కోట్ల రికవరీకి నోటీసులు

(రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

జిల్లాలో అనధికార లేఅవుట్ల అక్రమాలు సుమారు రూ.200 కోట్లుగా తేలింది. విజిలెన్స్ అధికారులు ఈ లెక్కను తేల్చారు. ఇక వీటిని రికవరీ చేయడంపై దృష్టి పెట్టారు. రాజమహేంద్రవరంలోని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్పీకార్యాలయంలో ఎస్పీ కె.రాంప్రసాద్ సోమవారం వివిధ డివిజన్ల పంచాయతీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. 1979 నుంచి 2007 వరకూ వివిధ పంచాయతీల్లో లేఅవుట్ వేసిన వందలాది మంది లేఅవుట్ యజమానులకు నోటీసులు ఇవ్వడానికి నిర్ణయించారు. రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం, పెద్దాపురం డీఎల్‌పీవోల పరిధిలోని - మిగతా 15లో

కిర్లంపూడిలో పెరిగిన పోలీసు పహారా - 7లో

పాన్ కార్డులకు ఆధార్ లింక్‌కు 31 వరకు గడువు - 7లో

తెలుగు వీర లేవరా..

నేడు గిడుగు రామ్మూర్తి జయంతి
మాతృభాషా దినోత్సవం - 2లో



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో సోమవారం 976 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.8లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.80,500వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	28
ఓల్డ్‌సీసీ	47	22
న్యూసీసీ	47	19
ప్రకాశ్‌సదన్	86	14
ఎస్‌జీహెచ్	59	10
హరిహరసదన్	140	85
సత్యనికేతన్	60	30
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి సోమవారం 476మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.14115ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.13965 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.59

తెలుగువీర లేవరా.. దీక్షబూని సాగరా!

నేడు గిడుగు రామ్మూర్తి జయంతి.. మాతృభాషా దినోత్సవం

అమలాపురం రూరల్: తెలుగువీర లేవరా.. దీక్షబూని సాగరా.. అవును.. నిజమే తెలుగుభాష పునర్జీవం కోసం దీక్షబూని సాగాల్సిన సమయం ఆసన్నమైంది. లేకుంటే ప్రపంచవ్యాప్తంగా మృతభాషల జాబితాలో తెలుగుభాష చేరిపోయే ప్రమాదముంది. ప్రపంచీకరణ ప్రభావంతో ఇప్పటికే పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాల స్థాయినుంచి తెలుగుమాధ్యమం అనేది లేకుండాపోయింది. కాలక్రమంలో మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలకు ఈ ప్రమాదం విస్తరించే అవకాశం ఉంది. తెలుగుభాష ఔన్నత్యాన్ని పాలకులు విస్మరించినా అమ్మభాషను గౌరవించాల్సిన బాధ్యత మాత్రం ప్రతిఒక్కరిపై ఎంతైనా ఉంది. వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడైన గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఆగస్టు 29న తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇప్పుడైనా తెలుగుభాష పునర్జీవానికి తెలుగువారంతా దీక్షబూని సాగడానికి ప్రతినబూనాలి.

మృదుమధురమైన తెలుగుభాష

మృదుమధురమైన తెలుగుభాష. ముత్యాల వంటి అక్షరాలు తెలుగుభాష సొత్తు. తెలుగులోని శబ్దమాధుర్యం.. భావ సౌందర్యం నేటి ఆధునిక భాషల్లో ఎక్కడోగానీ కనిపించదు. అమ్మకంటే కమ్మని పదం లేదు. మాతృభాష కంటే మధురపదం లేదు. పండు వెన్నెల రాత్రిలో.. చేరదే శపు చెలులు దగ్గరుండగా.. చక్కటి తెలుగుపాట పాడుతూ.. సింధునదిలో పడవ నడుపుదాం.. అన్నాడు తమిళ మహాకవి సుబ్రహ్మణ్యభారతి. అటువంటి తెలుగుభాష నేటితరంలో అంతరాన్ని పెంచుతోంది. తెలుగు చదివేవారి సంఖ్య అంతకంతకూ తగ్గిపోతోంది. తెలుగుసాహిత్యం, తెలుగుపద్యం, తెలుగుకథలు, తెలుగు కళలు పరిజ్ఞానం క్రమంగా తగ్గుతూ వస్తోంది. కార్పొరేట్, ప్రైవేట్‌విద్యాసంస్థల్లో ఎవరైనా విద్యార్థులు మాతృభాషలో మాట్లాడితే వారికి శిక్షలు విధించే సంప్రదాయం ఉంది. ఈ పరిస్థితి పురపాలకసంఘ పాఠశాలలకు విస్తరించనుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆంగ్లమాధ్యమానికి సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతైనా ఉంది.

రుగ్వేదకాలంనుంచి..

రుగ్వేదానికి చెందిన ఐతరేయ బ్రాహ్మణంలో (క్రీ.పూ. 1000) హరిశ్చంద్రోపాఖ్యానంలో ఆంధ్ర పదం జాతిపరంగా ప్రయోగించారు. భరతుని నాట్యశాస్త్రంలో ఆంధ్రజాతి ప్రసక్తి ఉంది. మత్స్యపురాణం దక్షిణాపథంలో నివశించే జాతుల్లో ఆంధ్రజాతిని పేర్కొంది. తెలుగుజాతి అంతటి పురాణమైనది. తెలుగుభాష చాలా ప్రాచీనమైనది. తెలుగు ప్రజల చరిత్ర అతి సుదీర్ఘమైనది. రామాయణం, మహాభారతం, భాగవంతం వంటి గ్రంథాల్లోనే ఆంధ్రజాతి గురించిఉంది. రామాయణంలో శ్రీరామచంద్రుడు తండ్రి ఆజ్ఞను శిరసావహించి వనవాసం కోసం దండకారాణ్యానికి వచ్చినపుడు దక్షిణాపథంలో ఆంధ్రులు ఉన్నట్టు పేర్కొన్నారు. మహాభారతంలో రాజసూయ యాగానికి ముందు సహదేవుడు దక్షిణ దిగ్విజయ యాత్రకు పోయి ఆంధ్రులను జయిస్తాడు. గ్రీకు దేశానికి చెందిన టాలమీ పేర్కొన్న ట్రిలింగాన్ దేశమే.. త్రిలింగ దేశం.. అదే తెలుగు ప్రదేశమని పరిశోధకుల అభిప్రాయం.

గగనసఖి..శుభోదయం

ప్రభుత్వవిధానాలతో తెలుగునేలపై తెలుగుభాష మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. మహాత్మాగాంధీ రోడ్డు అని పెద్దలు ముచ్చటగా పేరుపెడితే నేటితరం ఎంజీ రోడ్డు అంటుంది. ఎయిర్‌హోస్ట్‌ను తెలుగులో గగనసఖి అంటే ఎంత అందంగా ఉంది. గుడ్‌మార్నింగ్‌కు బదులు శుభోదయం అనడంలోనే సంస్కారం కనిపిస్తుంది.

తెలుగు తల్లి ముద్దు బిడ్డ గిడుగు రామ్మూర్తి

పల్లవి:
తెలుగు తల్లి ముద్దుబిడ్డ - గిడుగు రామ్మూర్తి!
వెలుగుబాట చూపిన ముందడుగు - రామ్మూర్తి!
ఛాందస వాదాల పాలి - పిడుగు - రామ్మూర్తి!
వ్యవహారిక భాషోద్యమ గొడుగు - రామ్మూర్తి!

చరణం-1
సరళతనెరిగిన భాషా, సాహితి వ్యవహర్త!
శాసనాలజాడెరిగిన ఘన చరిత్రకర్త!
సామాన్యుల మనసెరిగిన సమాజ సంస్కర్త!
సవరభాష లిపి, వ్యాకరణాల సృష్టకర్త!

చరణం-2
సత్యాన్వేషణ విడువని నిత్యకార్యశీలి!
మొక్కవోని కార్యదీక్ష చూపిన దీశాలి!
అమ్మభాషకై తపించినట్టి త్యాగశీలి!
జీవభాష విలువ తెలిపినట్టి జ్ఞానశీలి!



నూజిళ్ల శ్రీనివాస్, ఆంగ్లోపన్యాసకులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆలమూరు
ఫోన్: 9440836041

వెయ్యేళ్లకు మించిన చరిత్ర



తెలుగుభాషకు వెయ్యేళ్లకు మించిన లిఖిత సాహిత్యం ఉంది. అపారమైన జానపద సాహిత్యం ఉంది. క్రీస్తుశకం 11వ శతాబ్దానికి చెందిన నన్నయ భారతాన్ని తొలి తెలుగు కావ్యంగా మనం పేర్కొంటున్నా ఆయనకంటే ముందే తెలుగు సాహిత్యం ఉంటుందన్న పరిశోధకుల అభిప్రాయాన్ని అంగీకరించాల్సిందే. ఏ భాషా పదజాలాన్నైనా కొంచెం మార్పులతో తనలో కలుపుకుని భావప్రకటనకు శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. తెలుగుభాషకు తొలినాళ్లలో సంస్కృత పదజాలాన్ని, మలినాళ్లలో ఉర్దూ, పారశీక పదాలను, ఇవాళ ఆంగ్ల పదాలను తనలో కలుపుకోగలుగుతోంది. ఎంతటి సున్నితమైన భావాన్నైనా చెప్పగలిగిన శక్తి తెలుగుభాషకు మాత్రమే ఉంది.

-రేకపల్లి శ్రీనివాసమూర్తి, ప్రముఖ సాహితీవేత్త, అమలాపురం

జాతి ఉనికిని చెప్పే మాతృభాష



ఒక జాతి ఉనికిని చెప్పడానికి భాషే ప్రధాన ఆధారం. మనం తెలుగుజాతి వాళ్లం అని చెప్పుకోవాలంటే తల్లిభాష తెలుగును మాట్లాడుతూ ఉండాలి. తెలుగును చదువుతూ ఉండాలి. అప్పుడే తెలుగువాళ్లమని చెప్పుకోవడానికి వీలవుతుంది. మాతృభాష లేకుంటే జాతి మనుగడ సాధ్యం కాదని గుర్తించాలి.

-మండలీక ఆదినారాయణ, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు

మృతభాషల జాబితాలో చేర్చొద్దు



మరణించబోయే భాషల జాబితాలో తెలుగును చేర్చారు. యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థ నివేదిక ప్రకటనతో మాతృభాష మరణిస్తే తెలుగుజాతి మనుగడ ఏంటి మరి. ప్రపంచవ్యాప్తంగా వ్యవహారంలో ఉన్న ఆరువేల భాషల్లో ఇప్పటికే మూడువేల భాషలు మరణించాయి. ఇదే పరిస్థితి కొనసాగితే మరికొన్ని భాషలు కాలగర్భంలో కలిసిపోవాల్సిందే. మాతృభాషను మృతభాషగా చేయకుండా కాపాడాల్సిన బాధ్యత తెలుగువారమైన మనందరిపై ఉంది.

-నల్లా నరసింహమూర్తి, నానీల కవి


మాతృభాషకు ప్రాముఖ్యం కల్పించాలి



విద్యారంగంలో మాతృభాషకు ప్రాముఖ్యం కల్పించాలి. పాఠశాల స్థాయిలో మాతృభాషా మాధ్యమంలో బోధన జరగాల్సిన అవసరాన్ని అందరూ గుర్తించాలి. శిశువుకు తల్లిపాలు ఎటువంటివో విద్యార్థికి మాతృభాషలో బోధన అటువంటిదని రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పిన మాటలను గుర్తించుకోవాలి. ప్రైవేటు విద్యారంగంలో తెలుగు ఒక సబ్జెక్టుగా మాత్రమే మిగిలిపోయింది. మిగిలిన అన్ని సబ్జెక్టులు ఆంగ్లమయం అయినపుడు తెలుగుపట్ల మక్కువ ఎక్కడ ఉంటుంది. తెలుగును సైతం టెలుగు అని స్టైయిల్‌గా చెప్పే రోజులొచ్చేశాయి.

-డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరి, ఆంధ్రోపన్యాసకుడు, అమలాపురం

తెలుగు పద్యంలోనే వ్యక్తిత్వ వికాసం



వ్యక్తిత్వ వికాసం, భావవ్యక్తీకరణకోసం శిక్షణలు పొందేవారు కొందరైతే, వాటి పేరిట విడుదలవుతున్న పుస్తకాలను చదువుతూ అభివృద్ధివైపు అడుగులు వేసేవారు మరికొందరు ఉన్నారు. తెలుగుపద్యంలోనే వ్యక్తిత్వ వికాసంతోపాటు భావవ్యక్తీకరణ పెంపొందించుకునే అవకాశం ఎంతో ఉంది. అమ్మను ఎలా గౌరవిస్తామో మాతృభాషను అంతకుమించి గౌరవించాలి.

-యర్రాప్రగడ రామకృష్ణ, ప్రముఖ సాహితీవేత్త, రాజమహేంద్రవరం

తెలుగుదనం సంతరించుకున్న శతక సహస్ర సౌరభం

భారత్‌బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రాబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

అమలాపురం టౌన్: తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాల విద్యార్థుల వేషధారణలతో తెలుగుదనాన్ని సంతరించుకుంది. వ్యవహారిక భాషోద్యమకర్త గిడుగు రామ్మూర్తిపంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగువిభాగం ఆధ్వర్యంలో సోమవారం శకత సహస్ర సౌరభం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వక్కలంక కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలుగుపద్యాల పరిమళాలను విశ్వవ్యాప్తం చేసిన ఎందరో ప్రముఖుల శతకపద్యాలను కళాశాల విద్యార్థులు ఆలపించి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. దైవ భక్తి, దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం, ప్రపంచ శాంతి, మానవతా విలువలు, సమసమాజ స్థాపన, జాతీయ సమైక్యత తదితర అంశాలతో నిండిఉన్న శతక పద్యాలను ఎంచుకుని మరీ విద్యార్థులు ఆలపించిన తీరు అందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. కళాశాలకు చెందిన అంధ విద్యార్థి పలు శతకాల్లో పద్యాలను గుక్కతిప్పుకోకుండా ఎక్కడా తడుముకోకుండా ఆలపించిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రధానంగా తెలుగుబాల శతకంతో ప్రారంభించి విశ్వయోగి శతకం, కుమారశతకం, శ్రీకృష్ణ శతకం, బాపూజీ శతకం, హరిజన శతకం, పిల్లీశతకం, మిత్రార్థ శతకం, వేమన శతకం, సుమతీ శతకాల్లోని పద్యాలను 40మంది విద్యార్థులు పఠించి రికార్డుల్లో చోటుదక్కించుకున్నారు. పది శతకాలు.. వంద నిమిషాల వ్యవధిలో వెయ్యికి పైగా శతకపద్యాలను ఆలపించిన వీరు భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. రికార్డులు, అవార్డు సాధకుల సంక్షేమ సంఘం అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చింతా శ్యాంజాదూగర్, భారత్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ ఛీఫ్ ఎడిటర్ ఎ.అన్నపూర్ణ, భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్యూరీ మెంబర్ సీహెచ్ తేజస్వి శతక సహస్ర సౌరభాన్ని రికార్డుల్లో నమోదుచేశారు. భారత్‌బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రాబుక్ ఆఫ్ రికార్డ్స్‌లను కళాశాల పాలకవర్గ కార్యదర్శి జేవీజీఆర్ భానో, ప్రిన్సిపాల్ వక్కలంక కృష్ణ మోహన్ తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎస్ఆర్ఎస్‌కొల్లూరిలకు అందజేశారు. శతక సహస్ర సౌరభంలో భాగంగా తెలుగుతల్లి, ఆదికవి నన్నయ్య, తొలి తెలుగు కవయిత్రి తాళ్లపాక తిమ్మక్క వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలుగుదనం ఉట్టిపడేలా కళాశాల ప్రాంగణం అందమైన రంగవల్లులు, మామిడితోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శతక సహస్ర సౌరభంతో శ్రీకోనసీమ భానోజీరామర్స్ కళాశాలకు రికార్డుల్లో చోటుదక్కించేందుకు నిరంతరం శ్రమించిన తెలుగు విభాగాధిపతి డాక్టర్ కొల్లూరి, అధ్యాపకులు పెమ్మరాజు గోపాల్, కేటీ పద్మజ, బి.కృష్ణమూర్తి, వై.అంజలిలను కళాశాల తరపున జేవీజీఆర్ భానో ఆధ్వర్యంలో దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సహస్ర సౌరభంలో పాల్గొన్న 40మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలతోపాటు రికార్డు ప్రతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పెచ్చెట్టి కృష్ణకిశోర్, బి.ఆశీష్‌బాబు, డి.రమణ, కె.ప్రసాద్, ఎ.శర్మ, పి.శారద పాల్గొన్నారు.



అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాలలో శతక సహస్ర సౌరభంలో రికార్డు నమోదు సర్టిఫికెట్లను అందుకున్న విద్యార్థులు

'నేను మెచ్చే ఉపాధ్యాయుడు' పోటీలు

ఆత్రేయపురం: భారత టాలెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే సందర్భంగా వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్టు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు చింతా అన్నపూర్ణ పేర్కొన్నారు. సోమవారం ర్యాలి మ్యాజిక్ హౌస్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ 'నేను మెచ్చే ఉపాధ్యాయుడు' పోటీలకు సంబంధించి సీనియర్, జూనియర్స్ విభాగాల్లో వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో వ్యాసరచనను ఐదు నిమిషాలలోపు మాట్లాడిన వీడియోను 9866372645 నెంబరుకు వాట్సాప్ ద్వారా పంపించాలని ఆమె కోరారు. గెలుపొందిన విజేతలకు తమ సంస్థ ద్వారా అవార్డులు ప్రదానం చేస్తామన్నారు.


వీరవేణి


సతీష్‌చంద్ర

జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు
యానాం విద్యార్థుల ఎంపిక

యానాం: యానాం క్యారమ్స్ క్లబ్‌లో శిక్షణ పొంది త్వరలో జరగనున్న 63వ నేషనల్ స్కూల్ గేమ్స్ క్యారమ్స్ చాంపియన్‌షిప్ పోటీలకు యానాం నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు యానాం క్యారమ్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఇటీవల ప్రాంతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో నల్లా వీరవేణి, పొన్నాడ సతీష్‌చంద్ర ప్రతిభ కనబర్చి పుదుచ్చేరిలో రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. అక్కడ కూడా ప్రతిభ కనబర్చడంతో త్వరలో మధురైలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు. వీరిని యానాం క్యారమ్ క్లబ్ ప్రతినిధులు తదితరులు అభినందించారు.

జిల్లాలో 24 గంటల్లో నమోదైన
వర్షపాతం వివరాలు

కలెక్టరేట్: జిల్లాలో గడచిన 24 గంటల్లో 4.2 మిల్లీమీటర్ల సరాసరితో మొత్తం 269.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కోటనందూరు మండలంలో 34.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, అత్యల్పంగా సామర్లకోట మండలంలో 0.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా వర్షపాతం వివరాలు మిల్లీమీటర్లలో ఇలా ఉన్నాయి. మారేడుమిల్లి 4.8, రంపచోడవరం 25.4, శంఖవరం 9.8, గండేపల్లి 2.0, రాజమహేంద్రవరం రూరల్ 0.8, రామచంద్రపురం 2.2, ఆత్రేయపురం 3.0, ముమ్మిడివరం 4.2, అమలాపురం 3.4, సఖినేటిపల్లి 9.2, వీఆర్ పురం 2.8, తుని 8.6, రాజవొమ్మంగి 8.4, సీతానగరం 3.2, కాకినాడ రూరల్ 0.6, రాజమహేంద్రవరం అర్బన్ 2.0, పెదపూడి 1.2, పి.గన్నవరం 6.8, కొత్తపేట 6.8, అల్లవరం 10.2, రౌతులపూడి 5.8, ఏలేశ్వరం 3.2, గొల్లప్రోలు 2.2, కోరుకొండ 1.2, రాజానగరం 2.2, కాజులూరు 2.2, తాళ్లరేవు 1.0, అంబాజీపేట 4.0, కాట్రేనికోన 2.2, రాజోలు 7.2, కూనవరం 3.0, తొండంగి 1.8, కోటనందూరు 34.8, గోకవరం 1.8, కాకినాడ అర్బన్ 3.2, కడియం 1.0, ఆలమూరు 1.4, పామర్రు 2.8, ఉప్పలగుప్తం 2.4, మల్కీపురం 6.8, చింతూరు 6.8 మిల్లీమీటర్లలో నమోదయ్యాయి.

31 నుంచి అంతర్వేదిలో
వార్షిక పవిత్రోత్సవాలు

అంతర్వేది: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారి వార్షిక పవిత్రోత్సవాలను 31వ తేదీ నుంచి సెప్టెంబరు 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 31వ తేదీ రాత్రి అంకురార్పణ, ఆదివాసములు, 1న ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్ఠాపన, సాయంత్రం పవిత్రారోహణ, ప్రాయోశ్చిత్త హోమాలు ఉంటాయన్నారు. అలాగే 3న విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అభిషేకం, అలంకార తిరుమంజనం, హోమం, మధ్యాహ్నం ప్రాయోశ్చిత్తహోమం, మహాశాంతి హోమం, పూర్ణాహుతి, పవిత్ర అవరోహణ, విశేషార్చన, నీరాజన మంత్రపుష్పాలు, పవిత్రాల వినియోగం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ పవిత్రోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ కోరారు. ఇప్పటికే అహోబిలం నుంచి పవిత్రాలను తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.


అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి

తీరనున్న కరెంటు కష్టాలు



శంఖవరం: కొద్ది సంవత్సరాలుగా కరెంటు సమస్యతో బాధపడుతున్న కత్తిపూడి గ్రామస్థులకు ఇకపై కరెంటు కష్టాలు తీరనున్నాయి. ఇటీవల కత్తిపూడి గ్రామస్థులు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేయడంతో విశేష స్పందన లభించింది. దీంతో గ్రామంలో 10 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్టు టీడీపీ నాయకులు వెన్నా ఈశ్వరుడు(శివ) తదితరులు అప్పట్లో తెలిపారు. జగ్గంపేట విద్యుత్ శాఖ అధికారులతో గ్రామస్థులు సమావేశమై కరెంటు సమస్యలను వివరించడంతో వారు ఇచ్చిన హామీ మేరకు నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్లను వేస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా 24 గంటల నిరంతర విద్యుత్తుకు వినతిపత్రం అందించామని త్వరలోనే ఆ సమస్య కూడా తీరనుందని ఆయన తెలిపారు.

ప్రమాదానికి గురైన ఎంపీడీవో ప్రయాణిస్తున్న కారు ఎంపీడీవో క్షేమం

రాజవొమ్మంగి: ఎంపీడీవో కేఆర్ విజయ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురి కాగా, త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. రంపచోడవరంలో సోమవారం జరగనున్న ఎస్టీ శాసనసభ కమిటీ సమావేశానికి హాజరుకావడానికి ఆమె కారులో బయలుదేరారు. రంపచోడవరం సమీపంలోని చినబీరంపల్లి సమీపంలో పెద్ద మలుపు ఉన్న వంతెన వద్ద కారు ఎదుట చక్రం పేలిపోయింది. దీంతో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి కారును అదుపులోకి తీసుకువచ్చి పక్కనే ఉన్న తుప్పల్లోకి తిప్పగా వెనుకకు తిరిగి ఆగిపోయింది. ఏమాత్రం డ్రైవర్ అప్రమత్తంగా లేకపోయినా సమీపంలోని వంతెన నుంచి పెద్ద లోయలో పడి పెద్ద ప్రమాదం జరిగేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

ఎస్టీ శాసనసభ కమిటీకి సమస్యల ఏకరువు



నరసాపురం పీహెచ్‌సీలో ఎస్టీ కమిటీ పర్యటన

రంపచోడవరం: సోమవారం రంపచోడవరం ఐటీడీఏలో పర్యటించిన ఎస్టీ శాసన సభ కమిటీకి అనేక గిరిజన సంఘాలు, గిరిజన నేతలు, గిరిజనులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఆయా సమస్యలను స్వీకరించిన కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, సభ్యులు వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చి, ఐటీడీఏ, జిల్లా స్థాయి సమస్యలను అక్కడికక్కడే పీవో దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జునకు అందచేసి పరిష్కరించేలా ఆదేశాలు ఇచ్చారు. గిరిజన సంఘం తరపున తెల్ల అబ్బాయి వినతిపత్రాన్ని అందచేశారు. పోడు భూముల్లో నేటికీ గిరిజనులకు పట్టాలను మంజూరు చేయలేదన్నారు. నేటికీ అనేక గ్రామాల్లో మంచినీటి ఎద్దడి ఉందని వివరించారు. ఎస్ఎఫ్ఐ కార్యదర్శి బి.పవన్ పలు సమస్యలపై వినతిపత్రాలు అందచేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని, మెస్ బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. యూటీఎఫ్ నాయకులు కె.ఆదిరెడ్డి, వై.విల్సన్ బాబు, ఆండ్రయ్య, లచ్చిరెడ్డి, వెంగళరావు, సూరిబాబు తదితరులు పలు ఉపాధ్యాయ సమస్యలను కమిటీకి వివరించారు. విలీన మండలాలకు జిల్లా నుంచి 246 మందిని తాత్కాలికంగా బదిలీ చేయడం సరైంది కాదన్నారు. అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా వాటి భర్తీకి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. 2011లో నియమించబడినా అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులకు ఇన్‌సర్వీస్ డీఈడీ శిక్షణ ఇప్పించాలన్నారు. మన్యంలో నకిలీ గిరిజనులు, 1/70 చట్టానికి తూట్లు అంశంపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఫిర్యాదు చేశారు. 11మండలాల 25 ఆదివాసీ సమస్యలపై ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం నాయకులు కంగల శ్రీనువాసు, కత్తుల ఆదిరెడ్డి, కుంజం అగ్గిదొర కమిటీకి వినతిపత్రం అందచేశారు. ఏజెన్సీ గౌడు సంఘం తరపున పలువురు గౌడు జాతీయులను కూడా గిరిజనులుగా గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలు అందచేయాలని కోరారు. మన్యంలో ఆయా రంగాలలో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని ఏజెన్సీ గిరిజన

చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ

యువత తరపున ఎంవీవీ సత్యనారాయణదొర, వెంకటేశ్వర్‌రావు దొర కోరారు. ఎస్టీయూ తరపున లండా వేణుగోపాల్ కమిటీని కలిసి ఏకీకృత సర్వీసు నిబంధనలు, ఇతర సమస్యలపై వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాజేశ్వరి, ఎమ్మెల్సీలు రత్నాబాయి, బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ ఆర్.సూర్యారావు, జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జున, ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్, ఆర్డీవో రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలతో ఆరోగ్యానికి భరోసా కల్పించాలి

పీహెచ్‌సీని సందర్శించిన ఎస్టీ శాసన సభ కమిటీ

ఆరోగ్య కేంద్రాల్లో గిరిజనుల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని ఏపీ శాసన సభా సంఘం చైర్మన్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రంపచోడవరం మండలం నరసాపురం పీహెచ్‌సీని కమిటీ పరిశీలించింది. ఈసందర్భంగా ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేశ్వరి, ఎమ్మెల్సీలు రత్నాబాయి, బాలసుబ్రహ్మణ్యం, పీవో దినేష్‌కుమార్, ఆసుపత్రి కమిటీ చైర్మన్ బాపన్నదొర పాల్గొన్నారు.

గుడిబాపనమ్మను దర్శించుకున్న కమిటీ

గిరిజనుల ఆరాధ్య దైవం సీతపల్లి బాపనమ్మ ఆలయాన్ని ఎస్టీ శాసన సభ కమిటీ సోమవారం దర్శించుకుంది. కమిటీకి ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ పండా చెల్లన్నదొర ఆధ్వ ర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.గిరిజనుల ఆరాధ్య దైవంగా పేరుగాంచిన బాపనమ్మను దర్శించుకోవడం తమ అదృష్టమని చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు.

సీతపల్లి బాలికల గురుకుల పాఠశాల నిర్వహణ భేష్

రంపచోడవరం మండలం సీతపల్లి బాలికల గురుకుల పాఠశాలను ఎస్టీ శాసనసభా కమిటీ పరిశీలించింది. పాఠశాల నిర్వహణా తీరు, బాలికల క్రమశిక్షణ, బోధన, భోజన శాల నిర్వహణలపై కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. పాఠశాల విద్యార్థినులతో కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, సభ్యులు రత్నాబాయి, రాజేశ్వరి, బాలసుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడారు. నిర్వహణపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఏజెన్సీలో సమస్యలు పరిష్కరించండి

గంగవరం: మండలంలో నెలకొన్న సమస్యలను ఎస్టీ శాసనసభ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీపీ తీగల ప్రభ తెలిపారు. సోమవారం ఏజెన్సీ పర్య టనలో ఉన్న ఎస్టీ శాసనసభ కమిటీ దృష్టికి సమస్యలు తీసు కెళ్లామన్నారు. మండలంలో లింక్ రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, పలు రహదారులు కూడా పాడైపోయాయని శాశ్వత ప్రాతిపదికన పక్కా రహదారులు నిర్మించాలని కోరామ న్నారు. కొండరెడ్డి కులస్తుల్లో 50ఏళ్ల నిండిన వారికి ఇస్తున్న ట్లుగానే పింఛన్లను ఎస్టీల్లోని అన్ని తెగల వారికి అందేలా చూడాలని కోరారు. ఏజెన్సీలో జీవోను సక్రమంగా అమలు చేయాలని ఎస్టీ ఉద్యోగులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని కోరుతూ వినతిపత్రాలు అందించామన్నారు. ఆమె వెంట టీడీపీ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు బాపనమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.



ఎటపాక ఎస్టీ శాసన కమిటీ కి సమస్యపై వినతులు సమర్పిస్తున్న కుంజా శ్రీను



ఎస్టీ శాసనసభ కమిటీ చైర్మన్‌కు సమస్యలు వివరిస్తున్న గంగవరం ఎంపీపీ తీగల ప్రభ

ఎస్టీ శాసన సభ కమిటీ దృష్టికి మన్యం సమస్యలు

ఫిర్యాదు చేసిన ఏఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఎటపాక: రంపచోడవరంలో పర్యటించిన ఎస్టీ శాసనసభ కమిటీ దృష్టికి ఎటపాకలోని సమస్యలను ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీసుకెళ్లారు. సోమవారం ఎస్టీ శాసనసభ కమిటీకి పలు సమస్యలపై ఫిర్యాదులు అందజేశారు. ఈసందర్భంగా శ్రీను మాట్లాడారు. ముంపు మండలాలు విలీనం అయినప్పటి నుంచి ఈప్రాం త వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. ఏజెన్సీలోని విలీన మండలాల్లో కనీస మౌలిక సదు పాయాలు లేవని, దీంతో ఈప్రాంత ప్రజల వెతలు వర్ణనాతీతం అన్నారు. ప్రధానంగా విద్య, వైద్యం అందని ద్రాక్షవలే మారాయన్నారు. ఈప్రాంత ప్రజల పాలన సౌకర్యార్థంగా ఏర్పాటుచేసిన చింతూరు ఐటీడీఏ సక్రమంగా పనిచేయడం లేదన్నారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో వైద్యులను నియమించలేదన్నారు. దీంతో ఈప్రాంత వాసులకు తెలంగాణలోని భద్రాచలం ఏరియా ఆసుపత్రే దిక్కవుతుం దన్నారు. ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదని, దీంతో విద్యార్థులు విద్యకు దూరమ వుతున్నారని వివరించారు. ఏజెన్సీలో గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరులకు ఏజెన్సీ నకిలీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

'చిరుధాన్యాలపై దృష్టి సారించండి'

అడ్డతీగల: ఏజెన్సీలో వ్యవసాయం సాగి స్తున్న రైతులు చిరుధాన్యాలపై దృష్టి సారించాలని ఏవో గాంధీ రైతులకు సూచించారు. అడ్డతీగల వ్యవసాయ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని రైతులు చిరుధాన్యాలు పండిస్తే వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. చిరుధాన్యాలు రాగి, కొర్ర, జనుము, చేమ వంటి పంటలకు దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మంచి గిట్టుబాటు ధర ఉందని, సేంద్రీయ వ్యవసాయం ద్వారా ఈపంటలు సేద్యం చేస్తే తక్కువ కాలంలో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.

ఎంపీడీవో నర్సింగరావు బాధ్యతల స్వీకరణ

ఎటపాక: ఎటపాక ఎంపీడీవోగా కె.నర్సింగరావు నియమితులయ్యారు. ఆయన సోమవారం బాధ్యతలు స్వీక రించారు. జగ్గంపేట మండలంలో ఈవోపీఆర్డీగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జీ ఎంపీడీవోగా రఘురామారావు పనిచేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో నర్సింగరావు మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సమస్యలపై ప్రజలు తనకు నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు.

మారేడుమిల్లిలో టీడీపీ నాయకుల సంబరాలు

మారేడుమిల్లి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మారేడుమిల్లిలో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు కాసగాని సూరిబాబు, మాజీ అధ్యక్షుడు పిశెట్టి అప్పారావు, గొర్ల పరమానందరావు, కాసగాని పుల్లయ్య, టి.లక్ష్మీనారాయణ, గొర్ల అనుదీప్, పుచ్చలవీరన్న మార్కెట్ సెంటర్లో బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు.

కుండపోత వర్షం... పొంగిన వాగులు

డొంకరాయి: సోమవారం ఉదయం డొంకరాయి పరిసర ప్రాంతాల్లో కురిసిన కుండపోత వర్షంతో కొండవాగులు ఉగ్రరూపం దాల్చాయి. ఏకధాటిగా రెండు గంటలపాటు కురిసిన భారీ వర్షంతో డొంకరాయికి 7కిలోమీటర్ల దూరంలోని ఏపీపీ డ్యామ్ వద్ద అలిమెర వాగు ఉప్పొంగి ప్రవహించింది.కొండకోనల్లో కురిసిన భారీవర్షం వాగులు, వంకల రూపంలో అలిమెర వాగులో కలవడంతో సుమారు 5వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఏపీపీ రిజర్వాయర్‌లో పెరగడంతో హుటాహుటిన అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తి అదనపు నీటిని దిగువకు విడుదల చేశారు. మధ్యాహ్నానికి వర్షం తగ్గుముఖం పట్టి రిజర్వాయర్‌లో ఇన్‌ఫ్లో తగ్గటంతో డ్యామ్ గేట్లు దించివేశారు. మరోవైపు ఇక్కడి నుంచి విడుదలైన నీరు శబరి నదిలో కలుస్తుండటంతో చింతూరు మండలంలోని గిరిజన గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని భావించిన చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు 4ముంపు మండలాల్లోని రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాలను అప్రమత్తం చేశారు.

వై.రామవరంలో కుండపోత వర్షం

వై.రామవరం: మండలంలో సోమవారం ఉదయం కుండపోత వర్షం కురిసింది. రెండు గంటలు పాటు కురిసిన వర్షం సాయంత్రం వరకూ చిన్నపాటి చినుకులు పడ్డాయి. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గిరి జన గ్రామాల్లోని పలు వాగులు, కొండకాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు గిరిజన గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాల్లో ఇబ్బందులు తలెత్తాయి. పలు లోతట్టు ప్రాంతాల్లో రహదారులు బురదమయంగా మారడంతో కాలినడక నడవడానికి ప్రజలు కష్టాలు పడ్డారు. వ్యవసాయ రంగానికి వర్షం ఊరటనిచ్చింది. రైతులు వరినాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు.

పొంగుతున్న వాగులు వంకలు

మోతుగూడెం: చింతూరు మండలం మోతుగూడెంలో సోమవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎడతెరిపిలేకుండా కురవడంతో ప్రజలు బయటకు వచ్చే వీలుకాలేదు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు భారీ వర్షానికి ఇబ్బందులు పడ్డారు. మోతుగూడెం ప్రాంతంలో భారీ వర్షం పడటంతో ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈప్రాంతంలోఉన్న వాగులు వంకలు పొంగిపొర్లు తున్నాయి. వర్షం రావడంతో అనుకూలంగా ఉండటంతో వరినాట్లు వేసే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు.

'గిరిజన విద్యకు ప్రాధాన్యం'

గంగవరం: గిరిజన విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీటీసీ సభ్యురాలు వరలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని కొత్తాడ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు ఐటీడీఏ సమకూర్చిన స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం నాలుగు జతల యూనిఫామ్స్, కాస్మొటిక్ చార్జీలు, పుస్తకాలు అందిస్తుందని విద్యార్థులు శ్రద్ధగా చదివి భవిష్యత్‌కు పునాది వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పారావు తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

గంగవరం: తరగతి గదిలో ఆట పాటల ద్వారా విద్యాబోధన చేయాలని ఎంఈవో వై.మల్లేశ్వరరావు సూచించారు. సోమవారం మండలంలోని యండపల్లి, ఇ.రామవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు తనిఖీ చేశారు. ఈసందర్భంగా మధ్యాహ్నభోజన పథ కాన్ని తనిఖీచేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భోజన పథ కానికి సరఫరా చేస్తున్న కోడిగుడ్లు సక్రమంగా ఉన్నది లేనిది పరిశీ లించుకోవాలని, గుడ్డు నాణ్యత లేకపోతే తీసుకోవద్దని సూచించారు. విద్యార్థుల విద్యాప్రమాణాలు పరిశీలించారు. ఆయన వెంట ప్రధానో పాధ్యాయులు కుసుమ, పద్మ, చిన్నారెడ్డి, సీఆర్పీ ప్రసాద్ ఉన్నారు.

నిత్యపూజలందుకుంటున్న గణనాథులు

వై.రామవరం:మండలంలో గణేష్ నవరాత్రులు పురస్కరించుకుని పలుచోట్ల గణనాథులకు నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. వై.రామవరంలో బస్ సెంటర్ జంక్షన్, రామాలయంలో, రెడ్డివీధి మార్గంవైపు ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాల వద్ద భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. లడ్డూ, పులిహోర, శెనగలు, సేమియా ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

యార్లగడ్డలో గణేష్ నిమజ్జన వేడుకలు

యార్లగడ్డ గ్రామంలో సోమవారం వినాయకుని నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానికుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్‌పై పలు గ్రామాలు మీదుగా ఊరేగిస్తూ దేవరమడుగుల, పెద్దేరు వాగులో నిమజ్జనం చేశారు. డప్పు వాయిద్యాలు, డ్యాన్స్‌లతో సందడి చేశారు.



నంద్యాలలో టీడీపీ విజయంపై ఏజెన్సీలో సంబరాలు



చింతూరులో టీడీపీ నాయకుల విజయోత్సవ ర్యాలీ

ఎటపాక: నంద్యాల విజయం వైసీపీకి చెంపపెట్టు లాంటి దని టీడీపీ ఎటపాక మండల అధ్యక్షుడు మాదిరెడ్డి కృష్ణ బాబు, టీడీపీ సినీయర్ నాయకులు పూసం రాఘవయ్య, పూరేటి వెంకటేశ్వరావు అన్నారు. నంద్యాల ఉపఎన్నికలో వైసీపీ అభ్యర్థిపై టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27వేల మెజార్టీతో ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఎటపాక టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, అభిమానులు విజయోత్సరాలీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సీతాపురంలో టీడీపీ నాయకులు, అభిమానులు, యువకులు రం గులు చల్లుకుంటూ పార్టీ జెండాలతో జైతెలుగుదేశం, జైచంద్ర బాబు అంటూ నినాదాలతో బ్యాండ్ మేళాలతో విజయోత్స ర్యాలీ నిర్వహించారు. సీతాపురం నుంచి తోటపల్లి గ్రామం వరకు ర్యాలీ చేశారు. అనంతరం నాయకులు ఆనందోత్సవాల నడుమ కేక్ కట్ చేశారు. నెల్లిపాకలో టీడీపీ నాయకులు విజ యోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్చుతూ చంద్ర బాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుసుమరాజు సురేష్, దుద్దుకూరి సింహాద్రి, కుసుమరాజు పుల్లయ్య, కడి యాల వెంకటేశ్వరావు, వీరభద్రరావు, బలుసు సుబ్బారావు పాల్గొన్నారు.

నంద్యాల తీర్పు జగన్‌కు చెంపపెట్టు

డొంకరాయి: రాష్ట్రపార్టీ అధ్యక్షుడి హోదాలో నంద్యాలో 13 రోజులపాటు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసినా జగన్‌కు ప్రజలు ఇచ్చిన తీర్పు చెప్పపెట్టు అని, సీఎం చంద్రబాబుపట్ల అతని ఉన్మాధ, ఆరాచక, అప్రజాస్వామిక వ్యాఖ్యలే టీడీపీ భారీ మెజార్జికి దోహదం చేశాయని టీడీపీ రాష్ట్ర బీసీసెట్ కార్యదర్శి కేవి. రమణ అన్నారు. నంద్యాల గెలుపుతో డొంకరాయిలోని పార్టీ కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ చంద్రబాబు బెదిరింపులకు భయపడి నంద్యాల ప్రజలు ఓట్లు వేశారని జగన్ వ్యాఖ్యానించడం అతనికి ప్రజలపై విశ్వాసంగాని ప్రజాస్వామ్యం పట్ల నమ్మకంగాని లేదనడానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా జగన్ తన ప్రవర్తన మార్చుకోకపోతే 2019 ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

నంద్యాల తీర్పు వైకాపాకు చెంపపెట్టు: బాబూరమేష్

రంపచోడవరం: నంద్యాల ప్రజలు ఇచ్చిన తీర్పు వైసీపీకి చెంపపెట్టని మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబూరమేశ్ అన్నారు. నంద్యాల విజయం నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం ఇప్పుడు చంద్రబాబు వెంటే ఉన్నదని, వైసీపీ కనీసం ప్రతిపక్ష స్థానాన్ని కూడా పొందే అర్హతను కూడా కోల్పోయిందని, రాష్ట్రం మొత్తం మీద భవిష్యత్‌లో నంద్యాల తరహా తీర్పే వెలువడుతుందన్నారు. ప్రగల్భాలు పలికే జగన్‌ఇక తోకముడుచుకోవాల్సిందేనన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా వైసీపీకి గట్టి బుద్ధి చెబుతారన్నారు.

నంద్యాల తీర్పుతో వైసీపీని ప్రజలు ఉరి తీశారు

టీడీపీ రంపచోడవరం ఇన్‌చార్జీ శీతంశెట్టి

రంపచోడవరం: నంధ్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశానికి పట్టం కడుతూ ఇచ్చిన తీర్పుతోనే అక్కడి ప్రజలు వైసీపీని ఉరితీశారని రంపచోడవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యమని, ఫ్యాక్షన్ రాజకీయాలతో ఒరిగేది లేదని, వైసీపీకి గట్టి బుద్ధి చెప్పారని, కాకినాడ కార్పొరేషన్‌లో కూడా తెలుగుదేశానిదే విజయమన్నారు. జగన్ ఎన్ని మాటలు, ప్రగల్భాలు పలికినా ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. ప్రజలు చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. ఇకనైనా వైసీపీ నేతులు బుద్ధి తెచ్చుకోవాలన్నారు.

రంపచోడవరంలో దేశం సంబరాలు

నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం ఘన విజయం సాధించిన నేపథ్యంలో రంపచోడవరంలో తెలుగుదేశం నేతలు సంబరాలు చేసుకున్నారు. పార్టీ మండల కార్యాలయంలో అధ్యక్షుడు అడబాల బాపిరాజు అధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి పంచుకున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు సారాధ్యానికి ఇది సంకేతమన్నారు. రంపచోడవరం పుర వీధుల్లో రంపచోడవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది బాపిరాజు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో నాయకులు పి.సూర్యనారాయణ రాజు, పి.సురేశ్, వై.నిరంజనీ దేవి, మిర్తివాడ అచ్యుతరావు, వైఎస్‌బోస్, కారం శేషాయమ్మ, ఎస్‌కె ఇబ్రహీం, కడబాల రామయమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయోత్సవ ర్యాలీ

చింతూరు: నంద్యాల ఉప ఎన్నిక గెలుపు నేపథ్యంలో చింతూరులో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు టీడీపీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో మిఠాయిలు పంచారు. అనంతరం ఆనందోత్సహంతో బాణసంచా కాల్చారు. ఈసందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ ఓబిళ్ళనేని రామారావుచౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపట్టిన, చేపడుతున్న అభివృద్ధికి నంద్యాల ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు చేస్తున్న కృషికి, పట్టుదలకు నంద్యాల విజయం ముఖ్యమంత్రికి ప్రజలు ఇచ్చిన ఓ బహుమతి అన్నారు. ఇదేవిజయం రానున్న ఎన్నికల్లో కూడా వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు ఎపుడూ అభివృద్ధి చేస్తున్న నాయకుల వైపే ఉంటారని, అందుకు నంద్యాల విజయమే ఉదాహరణ అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు టిఎల్ నర్సింహారావు, సోమక బాబూరావు, ఆకోజు నూకాచారి, మల్లెల వెంకటేశ్వరరావు, పొదిలి రామారావు, ముత్యాల శ్రీరాం, జి.సురేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

టీడీపీ నాయకుల హర్షం

కూనవరం: నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలుపొందడంపై మండలంలోని టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు రంగులు జలుకుంటూ ర్యాలీ నిర్వహించారు. కూనవరం సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సోడె రామయ్య, జడ్పీటీసీ సభ్యురాలు యడవల్లి కన్యకాపరమేశ్వరి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు అరవా వెంకటరామారావు, యడవల్లి భాస్కర్, గడేసుల ప్రేమ్‌చంద్, సింహ, షరీఫ్, రత్తయ్య, సోమక సత్తిబాబు, బండారు శివయ్య, ధన్నూరి. శ్రీను పాల్గొన్నారు.

మోతుగూడెంలో సీట్లు పంచిన టీడీపీ నాయకులు

మోతుగూడెం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపొందడం పట్ల చింతూరు మండలం మోతుగూడెం టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మోతుగూడెంలో నూతన ఉత్సాహంతో నాయకులు స్వీట్స్ పంపిణీ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధికి నంద్యాల ప్రజలు టీడీపీ అభ్యర్థిని గెలుపించారన్నారు. 2019లో కూడా ప్రభుత్వం టీడీపీదేనన్నారు. ఈసందర్భంగా ప్రజలకు, ఉద్యోగులకు, వ్యాపారులకు నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు సూరిశెట్టి నారాయణమూర్తి, పట్టణ అధ్యక్షుడు కారం బాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం

వరరామచంద్రాపురం: నంద్యాల ఎన్నికల్లో టీడీపీ గెలుపొందడం పట్ల టీడీపీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వరరామచంద్రాపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి సీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ముత్యాల కుసుమాంబ, ముత్యాల రామారావు, బొర్రా నరసింహారావు, గొంది చంద్రయ్య, ఎంపీటీసీ వాళ్ల వెంకటేశ్వరరెడ్డి, నరేష్, ఆదినారాయణ, జంగాల మల్లికార్జు నరావు, పాయం రామారావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ విజయం వైసీపీకి చెంపపెట్టు

రాజవొమ్మంగి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయ సాధించడం వైసీపీకి చెంపపెట్టని వైస్ ఎంపీపీ దంతులూరి శివరామచంద్రరాజు అన్నారు. ఈవిజయం సీఎం చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు నిదర్శనమన్నారు. మంగళవారం కాకినాడలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో విజయం సాధించి, పీఠం దక్కించుకోవడం ఖాయమన్నారు. 2019ఎన్నికల్లో అన్ని ఎమ్మెల్యే సీట్లను టీడీపీ తమ ఖాతాలో వేసుకోవడానికి నంద్యాల విజయం ఇదోక నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి పట్ల జగన్ అసభ్యకరంగా మాట్లాడే తీరును గమనించిన ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారన్నారు. బాణసంచా కాల్చి, అందరికి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గణజాల తాతారావు, ఎంపీపీ కలింకోట నూకరత్నం, ఆత్మా కమిటీ ఛైర్మన్ బొడ్డు రాంబాబు, జడ్డంగి పీహెచ్‌సీ కమిటీ ఛైర్మన్ వాసంశెట్టి గంగాధర్, పార్టీ నేతలు తోలాటి దుర్గాప్రసాద్, నక్కా గోవింద్, పెద్దా, యేసు, డానియల్, బీవీఎస్ఎన్ గుప్తా, పెదిరెడ్ల సత్యనారాయణ, కొరువాడ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



అడ్డతీగలలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



మోతుగూడెంలో స్వీట్లు పంచుతున్న టీడీపీ నాయకులు



రంపచోడవరంలో మిఠాయిలు పంచుతున్న నేతలు

టీడీపీ గెలుపుపై హర్షం

అడ్డతీగల: నంద్యాలలో టీడీపీ విజయంపై టీడీపీ మండల నాయకుడు ఆడారి నాగబాబు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చి, మిఠా యిలు పంపిణీ చేశారు. అడ్డతీగల సీతపల్లి సెంటర్ నుంచి దేవీసెంటర్, గాంధీబొమ్మ మీదుగా బాణసంచా కాలుస్తూ గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. హాస్పటల్ కమిటీ ఛైర్మన్ వంకా సతీష్‌గౌడ్, కేశనకుర్తి ఆనందరావు, ఎంపీటీసీ సభ్యురాలు ఆదిలక్ష్మి, సలాది శ్రీను, ఎ.శ్రీను పాల్గొన్నారు.

నంద్యాల గెలుపు పట్ల హర్షం

గంగవరం: నంద్యాల శాసనసభ ఉప ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించడం పట్ల టీడీపీ మండల కమిటీ, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. 2019 సాధారణ ఎన్నికల్లో టీడీపీదే ఘన విజయం సాధిస్తుందని ఎంపీపీ తీగల ప్రభ, జడ్పీటీసీ సభ్యుడు పాము సూర్యకాంతం, ఎంపీటీసీ సభ్యులు బుల్లియ్యమ్మ, బుల్లమ్మ, వరలక్ష్మి, వైస్ ఎంపీపీ ముసలయ్యదొర, డీసీసీబీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వర రావు, టీడీపీ నాయకులు పాము అర్జున్, కనిగిరి రాంబాబు, రాఘవరెడ్డి, బాపనమ్మ, పలువురు సర్పంచ్‌లు పేర్కొన్నారు.



ఎటపాక సీతాపురంలో విజయోత్సవ ర్యాలీ చేస్తున్న టీడీపీ శ్రేణులు



రాజవొమ్మంగిలో సంబరాలు చేసుకుంటున్న నేతలు



కూనవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



వీఆర్‌పురంలో టీడీపీ నాయకుల బైక్ ర్యాలీ

హత్యకేసులో ఇద్దరికి జీవిత ఖైదు

జగ్గంపేట: వివాహేతర సంబంధం హత్యకు దారి తీసిన కేసులో ఇద్దరికి జీవిత ఖైదు శిక్ష విధించినట్టు రైటర్ నూకరాజు తెలిపారు. జగ్గంపేట మండలం కాట్రావులపల్లికి చెందిన తాతపూడి వీరబాబు భార్య కుమారి, అదే గ్రామానికి చెందిన కందా నాగేశ్వరరావుతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. 2011లో భర్త వీరబాబు అడ్డు తొలగించుకోవాలనే నెపంతో కుమారి, తన ప్రియుడు నాగేశ్వరరావు పథకం వేశారు. వీరబాబు మెడకు తాడు బిగించి హత్య చేశారు. దీనిపై వీరబాబు తండ్రి పెద అప్పారావు జగ్గంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అప్పటి సీఐ సుబ్రహ్మణ్యేశ్వరరావు కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ కరణం కుమార్ దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు. ఈమేరకు సోమవారం రాజమహేంద్రవరం ఎస్సీ,ఎస్టీ జిల్లా జూనియర్ కోర్టులో కేసు వాదనకు వచ్చింది. పీపీ సుభాషిణి, గోపాల్‌రావు కేసు వాదించగా జడ్జి సి.యామిని నిందితులకు జీవిత ఖైదు శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.100 చొప్పున జరిమానా విధించారు.

తేటగుంటలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

తునిరూరల్: తేటగుంటలో శివారు చెరువుగట్టు సమీపంలో లిక్కర్‌షాపు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. అధికారులు అటువైపుగా వస్తున్నారన్న సమాచారంతో నిర్వాహకులు పరారయ్యారు. దీంతో చుట్టుపక్కల క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టిన అధికారులు మద్యం విక్రయాలు జరిగితే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐ ఎమ్.రామకృష్ణదాస్ పాల్గొన్నారు.

పొలం తగాదాలో ఇద్దరికి గాయాలు

గండేపల్లి: మండలంలోని కె.గోపాలపురంలో నాయకుల సూరిబాబు పొలంలో సోమవారం తగాదా జరగడంతో ఇద్దరు గాయపడ్డారు. పొలంలో తుప్పలు నరుకుతుండగా ఒకరిపై మరొకరు కత్తులు దూసుకోవడంతో వీరెడ్డి కృష్ణమ, నాగులాపల్లి శివకుమార్ గాయాలపాలయ్యారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

తునిరూరల్: మండలంలో తుని నర్సీపట్నం రహదారిపై డి.పోలవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. కోటనందూరు మండలం మల్లవరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఒకే బైక్‌పై ప్రయాణిస్తు తుని నుంచి వస్తున్న ప్యాసింజర్ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైలపూడి సత్తిబాబు, గాడి కన్నబాబు, గాడి రాజ్‌కుమార్‌కు తీవ్రగాయాలవ్వడంతో స్థానికులు 108కి సమాచారం ఇచ్చారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.

మృతురాలి ఆచూకీ లభ్యం



ఆత్రేయపురం: అనుమానాస్పదంగా మృతిచెందిన వివాహిత ఆచూకీ లభ్యమైంది. ఆత్రేయపురం మండలం లొల్ల మురుగుడ్రెయిన్‌లో ఈనెల 27న లభ్యమైన మృతదేహానికి సంబంధించి అనుమానాస్పద మృతిగా కేసునమోదు చేశారు. మృతురాలు రావులపాలేనికి చెందిన దూది కామాక్షి (30)గా గుర్తించారు. మృతి కారణాలు విచారణలో వెల్లడి కావాల్సిఉంది. మురుగుడ్రెయిన్‌లో శవమై కనిపించిన మృతురాలి వివరాలపై పోలీసులు ఆరాతీస్తున్నారు. హత్య లేక ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు.

కళాశాల విద్యార్థులకు చుక్కెదురు

● ఫీజు చెల్లించని యాజమాన్యం ● పరీక్ష రాయలేని విద్యార్థులు

మండపేట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో సోమవారం దూరవిద్యపరీక్షలు రాసేందుకు 51మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసిన ఓ ప్రైవేటు విద్యాసంస్థ దూరవిద్య కేంద్రానికి ఫీజు చెల్లించకపోవడంతో పరీక్షరాసే హక్కును కోల్పోయారు. రామచంద్రపురం మండలం ద్రాక్షారామకు చెందిన ప్రతిభా డిగ్రీకాలేజి విద్యార్థులు దూరవిద్య ద్వారా చదువుకునేందుకు ఫీజులు చెల్లించారు. ఆ కళాశాల యాజమాన్యం మాత్రం ఆన్‌లైన్‌లో ఫీజులు సకాలంలో చెల్లించకపోవడం వల్ల ఒక విద్యాసంవత్సరాన్ని విద్యార్థులు నష్టపోవాల్సి వచ్చింది. ఆర్థిక, వివిధ రకాల కారణాలతో విద్యార్థులు ప్రైవేటుగా చదువుకునేందుకు కట్టిన ఫీజులు వృథాకాగా పరీక్షరాసేందుకు వచ్చిన తర్వాత హాల్‌టికెట్‌లు రాకపోవడంతో అవాక్కయ్యారు. దీంతో విద్యార్థులు రోడ్డెక్కారు. ఫీజులు చెల్లించిన వారిలో 121 మంది డిగ్రీ విద్యార్థులు కాగా 30మంది పీజీ విద్యార్థులు ఉన్నారు. సుమారు రూ.3 లక్షల వరకు చెల్లించారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సంబంధించి డైరెక్టర్ రవినాయుడును వివరణ కోరగా కాలేజీ నిర్వాహకుల నిర్వాకం వల్ల విద్యార్థులకు నష్టం వాటిల్లిందన్నారు. తాము చెల్లించిన ఫీజులు తక్షణమే తిరిగి చెల్లించాలని విద్యార్థులు ఆందోళన చేశారు. నిర్వాహకుడు అంగీకరించడంతో వివాదం సద్దుమణిగింది. కాలేజి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివాదం పరిష్కారం కావడంతో అధ్యాపకులు ఊపిరి పీల్చుకున్నారు. ఇకనుంచైనా ఇలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల జీవితాలతో ఆడుకునే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పలువురు కోరుతున్నారు.



మండపేటలో డిగ్రీ కాలేజీ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు

పొంగుతున్న కొండ కాలువలు

● కొట్టుకుపోయిన ఆటో ● సురక్షితంగా బయటపడిన నలుగురు ప్రయాణికులు



చిన్నేరు కాలువలో కొట్టుకుపోయిన ఆటోను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్న గ్రామస్థులు

రాజవొమ్మంగి: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండ కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. సోమవారం కొండ కాలువలోని చప్టా నుంచి ప్రయాణిస్తున్న ఓ ఆటో వరద నీటి ఉధృతికి కొట్టుకుపోగా నలుగురు ప్రయాణికులు సురక్షితంగా బయట పడినట్టు ప్రత్యక్ష సాక్షులు, గ్రామస్థులు తెలిపారు. లబ్బర్తికి చెందిన బొరగా చిన దుర్గా ప్రసాద్ తన ఆటోలో రాజవొమ్మంగిలోని రైస్ మిల్‌లో ధాన్యం ఆడించి బియ్యాన్ని లబ్బర్తి తీసుకువెళ్లేందుకు బయలుదేరాడు. ఆటోలో ప్రసాద్‌తో పాటు మిరియాల లోవ సత్యనారాయణ, ఎం రామకృష్ణ, పొట్టబోయిన చిన్నారావు ఉన్నారు. నెల్లిమెట్ల కాలనీ దాటిన తరువాత చప్టాపై చిన్నేరు వాగు నుంచి వెళ్లాలి. ఈ ఆటో కాలువ దగ్గరకు వచ్చేసరికి నెమ్మదిగానే నీరు ప్రవహిస్తుండడంతో అవతల ఒడ్డుకు చేరుకునే లోపు వాగు ఉధృత్తి ఒక్కసారిగా పెరిగింది. ఆటో బోల్తా పడడంతో ఆ నలుగురు, బియ్యం మూటలు చెల్లా చెదురుగా పడ్డాయి. అప్పటికే తేరుకున్న ఆ నలుగురు కాలువ వెంబడి ఉన్న తుప్పలను పట్టుకుని సురక్షితంగా బయటపడ్డారు. ఆటో దాదాపుగా అర కిలో మీటరు మేర కాలువ వరదనీటిలో కొట్టుకుపోయింది. విషయం తెలుసుకున్న సమీప గ్రామస్థులు, యువకులు ఆటో కోసం కాలువ వెంబడి ఈత గాళ్ళ సహాయంతో వెతకడం ప్రారంభించారు. కొంత దూరంలో కాలువ నీటికి అడుగున ఆటో ఉన్నట్టు ఈతగాళ్లు గుర్తించి పైకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. కానీ వాగు ఉధృతికి సాధ్యపడలేదు. ఓ వైపు చీకటి పడడం మరో వైపు వర్షం మొదలు కావడం, కాలువ మళ్లీ పొంగుతుండడంతో ఈతగాళ్ళు, యువకులు తమ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

కొండ కాలువలు పొంగుతున్నా పట్టించుకోని అధికారులు

మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండ కాలువలు ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్న తగు చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం పట్టనట్టు వ్యవహరిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విశాఖ జిల్లా మన్యం నుంచి వచ్చే చిన్నేరు, పెదేరుతోపాటు మండలంలోని అప్పలరాజు పేట వద్ద వట్టిగడ్డ రిజర్వాయర్‌లకు వరద నీటి ప్రవహించి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ కాలువలను దాటి మండలంలోని లోతట్టు గ్రామాల గిరిజనులు తమ ఇళ్లకు వెళుతుంటారు. వరద ఉధృతిని లెక్క చేయకుండా కాలువల్లోకి దిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. దీనిపై ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఆయా గ్రామాలకు చెందిన వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు వివిధ చర్యలు చేపట్టేవారు. నేడు ఆ పరిస్థితి కానరావడం లేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేలుకుని వరదనీటిలో గిరిజనులు దిగి ప్రాణాలు మీదకు తెచ్చుకోకుండా తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక ఆల్‌కట్ తోటకు చెందిన అప్పారి దుర్గాప్రసాద్(46) గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలో జరిగిన ప్రమాదంలో అప్పారి దుర్గాప్రసాద్ తలకు గాయమై అప్పటినుంచి మానసిక స్థితి బాగోలేదు. ఈ నేపథ్యంలో ఆదివారం నుంచి అతడు కనిపించకపోవడంతో బంధువులు టూటౌన్‌లో ఫిర్యాదు చేశారు. తెల్లవారేసరికి ఆల్‌కట్‌తోట సమీపంలోని దుర్గాఘాట్ రేవులో దుర్గాప్రసాద్ శవమై తేలాడు. పోలీసులు గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. మానసిక స్థితి బాగోకపోవడంవల్లే అతడు ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దుర్గాప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

భర్తపై హత్యాయత్నం కేసు

రాజమహేంద్రవరం సిటీ: భార్యపై విచక్షణారహితంగా దాడి చేసిన భర్తపై వన్‌టౌన్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదుచేశారు. అన్నపూర్ణంపేటకు చెందిన కుమారిని ఆమె భర్త శ్యామలరావు పైశాచికంగా తీవ్రంగా దాడి చేసిగాయపర్చాడు. దీంతో ఆమెను బంధువులు రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: జాంపేట వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఒక మహిళ తీవ్రంగా గాయపడినట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. ఆనాల వెంకటప్పారావు రోడ్డుకు చెందిన పింగళి వెంకటకనకదుర్గ తన స్కూటీపై జాంపేట వెళ్లి వస్తుండగా ఓ బైక్ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో కనకదుర్గ తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆమెను వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం లాలాచెరువు జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడినట్టు బొమ్మూరు పోలీసులు తెలిపారు. దివాన్‌చెరువుకు చెందిన ఇంటి వెంకటేశ్వరరావు తన బైక్‌పై రాజమహేంద్రవరం వస్తుండగా మార్గమధ్యలో లాలాచెరువు వద్ద ఏపీ5టీయూ5577 నెంబర్‌గల లారీ వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వరరావును స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిద్రమాత్రలు మింగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: క్వారీసెంటర్‌లో యశ్వంత్ ఎన్‌క్లేవ్‌కు చెందిన దంగేటి సునీల్ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. అప్పుల బాధ బరాయించలేక అప్పిచ్చిన వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక సోమవారం అతడు నిద్రమాత్రలు మింగేశాడు. గమనించిన స్థానికులు అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

● ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషయం
● కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స

గొల్లప్రోలు: ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో పట్టణానికి చెందిన గాడా రామారావు మృతిచెందాడు. సింగం అప్పారావు అనే రైతుకు తీవ్రగాయాలయ్యాయి. పొలం పనులకు వెళ్లి తిరిగి వస్తున్న అప్పారావు, మేకలకు పచ్చగడ్డి పట్టుకుని నడిచి వస్తున్న రామారావుపై స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీపంలో తుని నుంచి కాకినాడ వెళ్లుతున్న ఆర్టీసీ బస్సు అదుపుతప్పి దూసుకువెళ్లింది. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. పలువురు సురక్షితంగా బయపడ్డారు. గాయపడిన వారిని పిఠాపురం, తదనంతరం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ రామారావు రాత్రి మరణించినట్లు పోలీసులు తెలిపారు. అప్పారావు పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు బస్సును అడ్డుకున్నారు.

స్పందించని 108

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108కు ఫోన్ చేశారు. కాల్‌సెంటర్ నుంచి స్పందన లేకపోవడంతో క్షతగాత్రులు అరగంటకు పైగా రోడ్డుపైనే ఉండిపోయారు. గొల్లప్రోలుకు కేటాయించిన 108 అంబులెన్స్‌ను ఇతర ప్రాంతాలకు తరలించడంతో అందుబాటులో లేకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బంధువులు క్షతగాత్రులను ఆటోలో ఆస్పత్రికి తీసుకువెళ్లారు.


సంఘటన స్థలంలో క్షతగాత్రులు


ప్రమాదానికి కారణమైన బస్సు

మన్యంలో వ్యవస్థలకు చికిత్స ప్రారంభమయ్యింది

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాసన సభా సంఘం అధ్యక్షుడు మొడియం శ్రీనివాసరావు

(రంపచోడవరం): ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో అనారోగ్యంతో అల్లాడే మన్యాన్ని కాపాడేందుకు అన్ని వ్యవస్థలకు ప్రభుత్వం చికిత్స ప్రారంభించిందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాసన సభా సంఘం అధ్యక్షుడు మొడియం శ్రీనివాసరావు అన్నారు. శాసన సభా సంఘం రంపచోడవరం ఐటీడీఏ కార్యక్రమాలను పరిశీలించిన అనంతరం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. గిరిజనాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. చాపరాయిలో 16 మంది గిరిజనులు మరణించిన ఘటన నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను ముఖ్యమంత్రి సంబంధిత వ్యవస్థలకు నేర్పించారని, తద్వారా రాష్ట్ర స్థాయిలోనే గిరిజన ఆరోగ్యంపై ప్రత్యేక ఫోకస్ వచ్చిందని ఆయన అన్నారు. దీంతో గిరిజన ఆరోగ్య పరిరక్షణ కోసం వ్యవస్థలన్నీ పటిష్టమయ్యాయన్నారు. రాష్ట్ర స్థాయిలో గిరిజన సంబంధిత శాఖలతో ఇప్పటికే ఓ సమీక్ష నిర్వహించామని, గిరిజన సంక్షేమానికి, అభివృద్ధికి నిర్దేశించిన కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాల్సిన ఆవశ్యకతను వివరించామన్నారు. గిరిజన ప్రాంతాలలో ఉన్న అన్ని రకాల పోస్టులు గిరిజనులతోనే భర్తీ చేయాలన్న నిబంధనను కచ్చితంగా అమలు చేసేందుకు కృషి జరుగుతోందని చెప్పారు. అయితే పలు చోట్ల న్యాయపరమైన ఇబ్బందులు కూడా ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గిరిజన విద్యాలయాలను డిజిటలైజేషన్ చేయాలని చర్యలు చేపట్టామన్నారు. రేషనలైజేషన్ కారణంగా మూతపడిన పాఠశాలల విషయమై పలు వినతులు వస్తున్నాయని, ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రంపచోడవరం ఐటీడీఏ పనితీరు మెరుగ్గానే ఉందన్నారు. అన్ని ఐటీడీఏల పరిశీలన అనంతరం ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని అన్నారు.


విద్యార్థినులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కిర్లంపూడిలో పెరిగిన పోలీసు పహారా


కిర్లంపూడి ఏనుగువీధి సెంటర్‌లో మోహరించిన పోలీసులు

కిర్లంపూడి: కిర్లంపూడిలో పోలీసులు మళ్లీ మోహరించారు. ఆదివారం ముద్రగడ ఒక్కసారిగా పాదయాత్రకు యత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన పోలీసులు తిరిగి గ్రామంలో బందోబస్తును పెంచారు. ఆదివారం అర్ధరాత్రి దాకా హైడ్రామా నడిచింది. పోలీసులు ముద్రగడను ముందుగా కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌కు తరలించి అక్కడ నుంచి రాత్రి 2 గంటలకు ఆయన నివాసంలో వదిలిపెట్టారు. ముద్రగడ నిరవధిక పాదయాత్రను రెండు రోజులు వాయిదా వేయడంతో ఆయనను కలిసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఉద్యమ కార్యాచరణపై బుధవారం కాపు జేఏసీ నాయకుల సమావేశం ఉంటుందని ముద్రగడ స్పష్టం చేశారు. మరో పక్క పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. వచ్చిపోయే వారి వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం కిర్లంపూడిలో ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయి.

అదుపు తప్పిన బైక్: ఒకరి మృతి

చింతూరు: బుర్కనకోట - గంగన్నమెట్ట పరిసర ప్రాంతంలో సోమవారం బైక్ అదుపుతప్పి చింతూరుకు చెందిన బోగరి మహేష్ మృతి చెందాడు. మహేష్ కొంతకాలం నుంచి భద్రాచలంలో నివాసముంటున్నాడు. సోమవారం చింతూరులో తన బంధువుల ఇంట్లో జరుగుతున్న ఓ కార్యక్రమానికి భద్రాచలం నుంచి వస్తుండగా బుర్కనకోట - గంగన్నమెట్ట వద్ద బైక్ అదుపుతప్పి కిందపడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. చింతూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అబ్దుల్ కలాం ఇగ్నైట్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సామర్లకోట: సాంకేతిక సృజనాత్మకత కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్‌కలాం ఇగ్నైట్ 2017 అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డులకు దరఖాస్తులు కోరుతున్నారు. ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉంది. అక్టోబర్ 15న అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకుని అవార్డులు ప్రదానం చేస్తారు. అవార్డు పొందిన ప్రాజెక్టులు, ఆలోచనలు, ఆవిష్కరణల ప్రదర్శనలో ఉంచుతారు.

పోటీలో పాల్గొనేందుకు వీరు అర్హులు..

నిత్య జీవితంలో వివిధ వృత్తులు, యంత్రాలు, వారి జీవన శైలికి సంబంధించి సాంకేతిక అంశాలను జోడిస్తూ ప్రాజెక్టులు రూపొందించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 17 ఏళ్ల వయస్సు ఉన్న విద్యార్థులు అర్హులు.. బడి బయట ఉన్న పిల్లలు కూడా పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు. సైన్స్ విద్యార్థులే కాకుండా అందరూ పాల్గొనవచ్చు.. విద్యార్థులు వారి సొంత ఆలోచనలను, ఆవిష్కరణలను పంపాలి. ఎంట్రీలను ఈ నెలాఖరులోగా అందజేయాలి. అన్ని విద్యాసంస్థలోని విద్యార్థులు పాల్గొనవచ్చు. వ్యక్తిగతంగా, బృందాలుగా కూడా ప్రాజెక్టులను సమర్పించవచ్చు.. ఈ నెల 31వ తేదీలోగా గడువు ఉన్నందున త్వరగా వచ్చే ఎంట్రీలను వచ్చే సంవత్సర పోటీలకు తీసుకుంటారు. విజేతకు రూ.పది వేలు, ట్యాబ్ అందిస్తారు.


ఆన్‌లైన్ ఎంట్రీలు ఇలా..

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ nif.org.in అనే వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి. కనిపించే ముఖ చిత్రంలో కిందిభాగంలో ఏపీజే అబ్దుల్‌కలాం ఎగ్నైట్ కాంపిటేషన్స్ విండోపై క్లిక్ చేయాలి. సబ్‌మిట్ బటన్ క్లిక్ చేస్తే అక్కడ ఎగ్నైట్/ఇన్‌స్పైర్ మానక్ అనే ట్యాగ్‌లలో ఇగ్నైట్ క్లిక్ చేయాలి. అక్కడ వివరాలు, ఐడియా నమోదు చేయాలి. మీ ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాలు అప్‌లోడ్ చేయాలి. పక్కనే ఉన్న కేప్చ కోడ్ నమోదు చేసి సబ్‌మిట్ క్లిక్ చేయాలి. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు. 2008 నుంచి 2016 వరకు అవార్డులు పొందిన వారి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

పాన్‌కార్డులకు ఆధార్ లింక్

ఈ నెల 31 వరకు గడువు

సామర్లకోట: ఆదాయపన్ను చెల్లింపుదారులతో పాటు కొత్తగా రిటర్నులు దాఖలు చేసిన వారు ఈ నెల 31లోగా తమ పాన్ నెంబర్లను ఆధార్ లింక్ చేయాలని ఆదాయ పన్నుల శాఖ సూచించింది. ఈ మేరకు ఆదాయ పన్నుల శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. ఇటీవల ఆధార్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆధార్ లింక్ చేయకుండా ఉండడానికి ఎంత మాత్రం వీలులేదని ఆదాయపన్ను శాఖ ప్రకటించింది. ఆదాయపన్ను రిటర్నులు దాఖలు చేసిన వారిలో ఇప్పటి వరకు సగం మంది మాత్రమే ఆధార్‌తో లింకు అయినట్లు గుర్తించింది. అయితే మరి కొంత మంది ఆధార్‌లింక్ అయినప్పటికీ రిటర్నులు దాఖలు చేసి రిజిస్టర్ చేయించుకోలేదని వెల్లడించింది. రిటర్నులలో ఇప్పటి వరకు నాలుగో వంతు రిటర్నులను ఈ-వెరిఫికేషన్‌ను నిర్వహించినట్లు తెలిసింది. ఉదాహరణకు సుమారు లక్షమంది రిటర్నులు దాఖలు చేస్తే వారిలో 25 వేల రిటర్న్‌లు మాత్రమే ఈ-వెరిఫికేషన్ అయ్యాయి. ఈ-వెరిఫికేషన్‌లో ఏమైనా తేడాలు వచ్చినట్లయితే వాటిని సరిచేసుకోవాలని లేకపోతే నోటీసు వచ్చే అవకాశం ఉందని అధికారులు వ్యాపారులకు చెబుతున్నారు. ఆదాయ పన్ను చెల్లింపుదారులు తమ రిటర్నులు దాఖలు చేసేందుకు గాను ఫారం-29బీ ద్వారా డిక్లరేషన్ ఇచ్చేవారని అయితే ప్రస్తుతం ఇది ఎంత మాత్రం చెల్లదని కొత్త ఫార్మేట్‌లోనే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ప్రత్యక్ష పన్నుల బోర్డు ఈ మేరకు త్వరలో కొత్త ఫార్మేట్‌ను ప్రకటించనున్నట్లు చెబుతున్నారు. ఈ-ఫైలింగ్ చేసే వారికి ఈ కొత్త ఫార్మేట్ జారీ చేసిన అనంతరం అమలులోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు.



పురుగు మందు తాగి యువకుడి మృతి

ఆత్రేయపురం: పి.గన్నవరం మండలం ఊడిమూడి గ్రామానికి చెందిన కోట నాగేంద్రప్రసాద్(18) కడుపునొప్పి తాళలేక పురుగుల మందు తాగి చనిపోయాడు. ఈనెల 26న ఆత్రేయపురం మండలం లొల్లలో అమ్మమ్మ ఇంటికి ప్రసాద్ వచ్చాడు. కడుపునొప్పి తాళలేక అక్కడే ఉన్న కలుపు నివారణ మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడని ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ చెప్పారు.

నేడు భాషోద్యమకారులకు సత్కారం

విజయవాడ: గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విజయవాడలో నిర్వహించే తెలుగు భాషా దినోత్సవంలో 30 మంది తెలుగు భాషోద్యమకారులను సీఎం చంద్రబాబు సన్మానించనున్నారు. సన్మాన గ్రహీతల్లో ఆర్.అనంతపద్మనాభరావు (నెల్లూరు), రామ్‌మోహన్‌రాయ్ (గుంటూరు), ఆచార్య చందు సుబ్బారావు (విశాఖపట్నం), శంకరనారాయణ (ప్రకాశం), విహారి (కృష్ణా), డాక్టర్ జి.దామోదరనాయుడు (చిత్తూరు), డాక్టర్ తిరునగరి (హైదరాబాద్), రామతీర్థం (తూర్పు గోదావరి), ద్రావిడదేశం కృష్ణారావు (చెన్నై), వి.వి.రామారావు నాయుడు (శ్రీకాకుళం), కృష్ణాజీ (విజయనగరం), డాక్టర్ గూటం స్వామి (తూర్పు గోదావరి), ఎం.వి.ఆర్.వి.సత్యనారాయణమూర్తి (పశ్చిమ గోదావరి), కోకా విమలకుమారి (కృష్ణా), రసరాజు (పశ్చిమ గోదావరి), వి.సింగారావు (గుంటూరు), వి.ఆర్.రాసాని (చిత్తూరు) తదితరులు ఉన్నారు. వీరికి సన్మానంతో పాటు రూ.25 వేల నగదు బహుమతిని అందజేయనున్నారు.

'నంద్యాల' విజయానందం టీడీపీ



కాకినాడలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ చిక్కాల, ఎమ్మెల్యే గోరంట్ల, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన, నేతలు



ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఫ్లెక్సీలతో కార్యకర్తల సందడి



అమలాపురంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసిన తెలుగు యువత



పిఠాపురంలో బాజా మోగిస్తున్న ఎమ్మెల్యే వర్మ, కార్యకర్తల ఆనందం



రాజమహేంద్రవరంలో కేక్ కట్ చేస్తున్న మేయర్ రజనీశేషసాయి, నేతలు



రాజానగరంలో..హార్షాతిరేకాలు



తునిలో బైక్ ర్యాలీ

కాకినాడ 'స్మార్ట్' పోల్-2017







ఎన్నికల్లో యువత

ఇంటర్నెట్ వెబ్ టెలీ కాస్టింగ్.. శిక్షణకు హాజరైన ఇంజనీరింగ్ విద్యార్థులు... మొబైల్ ఫోన్లలో, ఇంటర్నెట్ ద్వారా క్షణాల్లో సమాచారాన్ని చేరవేసేందుకు సిద్ధమైన ఏర్పాట్లు

బందోబస్తు



కాకినాడ పెరేడ్ గ్రౌండ్ నుంచి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న పోలీస్ సిబ్బంది

కట్టుదిట్టమైన భద్రత నడుమ 'కాకినాడ'

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

కాకినాడ క్రైం: నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని వెల్లడించారు. ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, కీలకనేతలు హోరాహోరీ ప్రచారం సాగించిన నేపథ్యంలో నగరపాలక సంస్థ ఎన్నికలు తీవ్ర ఉత్కంఠగా మారే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్‌శాఖ సుమారు 1200 మంది అదనపు బలగాలతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. నగరంలోని 50 డివిజన్లలో రెండు డివిజన్లు మినహా 48 డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ కేంద్రాలను, ఈవీఎంలను ఎస్పీ సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతతతో కూడిన ఓటింగ్ జరిగే విధంగా నగర ఓటర్లు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ ఎన్నికల్లో నలుగురు అడిషనల్ ఎస్పీల పర్యవేక్షణలో జరుగుతుందని తెలియజేశారు. ముందుగా సోమవారం ఉదయం పెరేడ్ గ్రౌండ్‌లో కాకినాడ ఇన్‌చార్జ్ ఎస్‌డీపీవో ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బందికి డ్యూటీలు కేటాయించడంతో మధ్యాహ్నానికి ఎవరికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వారు వెళ్లి విధుల్లో చేరారు. ఎక్కడికక్కడ సమాచార వ్యవస్థను పటిష్టం చేశారు. వాకీటాకీలలో ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకునేలా చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక, అతిసమస్యాత్మక ప్రాంతాల్లో బందోబస్తు ఎక్కువ చేశారు. కొన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే డ్రోన్ కెమెరాల సహాయం తీసుకుంటున్నారు.



పోలింగ్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ

నంద్యాల మంత్రం.. కాకినాడలో గెలుపు తథ్యం

ఆర్థిక మంత్రి యనమల అతిథిగృహంలో విజయోత్సవ సంబరాలు

కాకినాడ సిటీ

నంద్యాల ప్రజలు అభివృద్ధి మంత్రానికి పెద్దపీట వేస్తూ టీడీపీని గెలిపించారని విద్యుత్ శాఖా మంత్రి కిమిడి కళావెంకట్రావు అన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి విధానాల వల్ల.. టీడీపీ అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డి 27వేల ఓట్లతో విజయం సాధించారని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంతో సోమవారం కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామ పరిధిలోని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అతిథి గృహంలో మంత్రి కిమిడి కళావెంకట్రావు, డిప్యూటీ సీఎం నిమ్మకాయల చినరాజప్ప సమక్షంలో విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఆర్థిక మంత్రి యనమల మాట్లాడుతూ అరాచకాలకు ప్రజలు దూరంగా ఉంటారనడానికి నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయమే నిదర్శనం అన్నారు. ప్రతిపక్ష నేత వివాదాస్పద వ్యాఖ్య లు చేస్తూ ప్రజలను గందరగోళం గురిచేసినా.. ఓటర్లు మాత్రం స్థిరచిత్తంతో టీడీపీకి ఓటేసి గెలిపించారని అన్నారు.డిప్యూటీ సీఎం రాజప్ప మాట్లాడుతూ నంద్యాల గెలుపుతో కాకినాడ విజయం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో కార్మిక మంత్రి పితాని సత్యనారాయణ, ఎమ్మెల్యేలు వరుపుల సుబ్బారావు, దాట్ల బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు

పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ తాను విద్యనభ్యసించిన స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ ఆలోచనలతో టీడీపీ విజయం సాధించడం ద్వారా వైసీపీ అధినేత జగన్ ప్రణాళికలు చిత్తయ్యాయని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాదెండ్ల బ్రహ్మం అన్నారు. సోమవారం కాకినాడ టీడీపీ జిల్లా కార్యాలయంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కాకినాడలో టీడీపీ గెలుపు నల్లేరు మీద నడకే నన్నారు. టీఎన్ఎస్ఎఫ్ జాతీయ నాయకులు ఆలూరి రాజేష్, నాయకులు రిశ్వంత్, శ్రీను, శ్రీరామ్, దివాకర్ పాల్గొన్నారు.

వీరే కాకినాడ డివిజన్ల వారీ.. ఓటర్లు

కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియలో ఒక్కో ఘట్టం పూర్తవుతోంది.నగరంలోని 50 డివిజన్‌లలో 42,48 డివిజన్‌లను మినహాయించి మిగిలిన 48 డివిజన్లలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది.

డివిజన్	ఓటర్లు	పురుషులు	మహిళలు	ఇతరులు
1	4,608	2,277	2,328	3
2	5,812	2,982	2,829	1
3	5,895	3,023	2,872	-
4	4,182	2,063	2,118	1
5	4,962	2,428	2,533	1
6	6,366	3,085	3,279	2
7	5,055	2,385	2,629	41
8	6,635	3,278	3,355	2
9	4,356	2,207	2,148	1
10	6,542	3,177	3,363	2
11	6,742	3,195,	3,544	3
12	7,454	3,592	3,860	2
13	5,956	2,987	2,969	-
14	5,338	2,645	2,693	-
15	3,426	1,686	1,740	-
16	3,358	1,655	1,703	-
17	4,148	2,090	2,057	1
18	3,946	1,948	1,998	-
19	3,571	1,740	1,823	8
20	4,623	2,268	2,355	-
21	4,663	2,254	2,409	-
22	3,717	1,825	1,891	1
23	5,410	2,637	2,773	-
24	4,717	2,288	2,429	-
25	4,599	2,213	2,386	-
26	4,936	2,474	2,462	-
27	5,279	2,584	2,714	1
28	5,087	2,477	2,605	5
29	4,310	2,146	2,164	-
30	4,855	2501	2354	-
31	3,934	1,840	2,093	1
32	5,368	2,646	2,722	-
33	4,020	1,935	2,083	2
34	3,316	1,595	1,720	1
35	4,508	2,243	2,265	-
36	2,619	1,284	1,335	-
37	5,530	2,639	2,891	-
38	3,398	1,661	1,737	-
39	4,156	1,983	2,171	2
40	3,923	1,942	1,980	1
41	4,770	2,342	2,427	1
43	4,123	2,057	2065	1
44	3,753	1,819	1,934	-
45	4,512	2,197	2,315	-
46	3,550	1,830	1,720	-
47	4,388	2,153	2,235	-
49	8,062	4,167	3,894	1
50	4,518	2,282	2,235	1

అంతా రెడీ!



ఈవీఎంలను సిద్ధం చేస్తున్న తీరును పరిశీలిస్తున్న కలెక్టర్లు



పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటున్న సిబ్బంది

కౌంటింగ్, పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కాకినాడ కార్పొరేషన్: కాకినాడ నగర పాలక సంస్థ సాధారణ ఎన్నికల పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టామని కలెక్టర్, ఎన్నికల అధికారి కార్తికేయ మిశ్రా తెలిపారు. సోమవారం రంగరాయవైద్యకళాశాలలోకౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కలెక్టర్ నగర పాలక సంస్థ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై వివరించారు. ఆయన మాట్లాడుతూ కాకినాడ నగర పాలలక సంస్థ పరిధిలోని 48 వార్డులకు 29వ తేదీన జరగనున్న పోలింగ్‌లో 2,29,373 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, ఇందుకు మొత్తం 196 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సగటున ప్రతిపోలింగ్‌స్టేషన్‌లో1170 మంది ఓటర్లుఉండగా, ఇందులో గరిష్ట సంఖ్యలో1354 మంది ఓటర్లు 11/5 పోలింగ్ స్టేషన్‌లోను, కనిష్ట సంఖ్యలో 746మంది ఓటర్లు 39/4 పోలింగ్ స్టేషన్‌లోను ఉన్నారని తెలిపారు. అలాగే 196 పోలింగ్ స్టేషన్లలో 17 ప్రభుత్వ భవనాల్లోను, 10ప్రయివేట్ సంస్థలలోను, 169 మున్సిపల్ కార్పొరేషన్ భవనాల్లోను ఏర్పాటు చేశామన్నారు.

48వ వార్డులకు 7జోన్‌లుగాను, 13 రూట్లుగాను విభజించి జోనల్,రూట్ అధికారులను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ స్టేషన్‌కు ఒకరు చొప్పున 196మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తారని, అలాగే అన్నిటిలో శిక్షణ కల్పించిన జేఎన్టీయూ విద్యార్థులు వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారన్నారు. రంగరాయ వైద్య కళాశాలలో ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్‌నిర్వహణకు 198 ఈవీఎంలు, మరో 20 రిజర్వ్‌తో వినియోగిస్తున్నామన్నారు. ఎక్కడ అవాంతరాలు ఎదురైనా 15నిముషాల్లోపు చక్కదిద్దేందుకు జోనల్ అధికారుల వద్ద మరో 3ఈవీఎంలు అందుబాటులో ఉంచామన్నారు. 52 సెన్సిటివ్, 28 హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్దప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు, కౌంటింగ్‌రోజున అన్ని మద్యం షాపులు, బారుల మూసివేతకు ఉత్తర్వులు జారీచేశామన్నారు. పోలింగ్ అధికారులు, ఓటింగ్ యంత్రాల తరలింపునకు 13రూట్లలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశామన్నారు. మరో 2 రిజర్వ్‌లో ఉంచామన్నారు. ఓట్ల లెక్కింపు నిర్వహించే భవనాలు ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు కౌంటింగ్ రోజు సెప్టెంబరు 1వతేదీ శుక్రవారం సెలవుగా ప్రకటించామన్నారు. ఓటర్లకు అన్ని డివిజన్లలో ఓటర్ల స్లిప్‌లు పంపిణీ పూర్తయిందన్నారు. 21 గుర్తింపు కార్డులో ఏదైనా ఒక దానిని పోలింగ్‌కేంద్రాల్లో చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఎస్. అలీంబాషా, సమాచార శాఖడీడీ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సూచనలు: పోలింగ్ కేంద్రాల్లో నిబంధనలు పాటించాలి

మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌ను.. క్షుణ్ణంగా పరిశీలించాలి

కలెక్టరేట్ (కాకినాడ)

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేర పోలింగ్ జరిగే విధంగా మైక్రో అబ్జర్వర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం రంగరాయ మెడికల్ కళాశాలలో మైక్రో అబ్జర్వర్ల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నగరంలో మొత్తం 196 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశాం, వీటిల్లో ఒకొక్క మైక్రో అబ్జర్వర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో.. ఓటింగ్ జరిగే సమయంలో పూర్తి క్రమశిక్షణ పాటించాలని తెలిపారు.అలాగే పోలింగ్ కేంద్రాలకు అనుమతి లేని వారిని అనుమతించకూడదని తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో సరాసరి 1170 ఓటర్లు ఉంటారని, ప్రతీ ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ ముందు నమూనా పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లకు క్రమపద్ధతిలో సీట్లు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. లోపల ఎవరికీ సెల్‌ఫోన్లు అనుమతించరని, పోలింగ్ సమయంలో ఓటర్లు పోలింగ్ కేంద్రంలోకి, బయటకువచ్చే మార్గాలు స్పష్టంగా ఉండాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ స్టేషన్లకు ముందుగా చేరుకోవాలని సూచించారు.ఈవీఎంలు, పనిచేయకపోయినా, వాటి విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నా..పై అధికారులకి వెంటనే సమాచారం అందించాలని తెలి పారు.క్యూలలో ఓటర్లకు కావల్సిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వృద్ధులు,చంటిపిల్లలతో ఉన్నవారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.ఈ శిక్షణలో కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఆలీం భాషా, రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.



ఎన్నికల ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కలెక్టరు మిశ్రా

పోలింగ్‌కు.. సిద్ధం కౌడావృటి



కాకినాడ కార్పొరేషన్‌లో.. ఇనుప పెట్టెల్లో ఈవీఎంలు..



పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉన్న ఉద్యోగులు





బూతలవారీగా ఈవీఎంలు అందజేత.. అభ్యర్థుల పేర్లు, గుర్తులు నమోదు



పోలింగ్ కేంద్రాలకు ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరిన ఎన్నికల సిబ్బంది





కేటాయించిన బూతలకు సోమవారం మధ్యాహ్నానికి చేరుకున్న ఉద్యోగులు



ఈవీఎంలను సిద్ధం చేస్తున్న సిబ్బంది



అంతా రెడీ ..ఇక ఓటేయడమే!

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B+M]$ బి) $M = \mu_0[B+H]$
సి) $B = \mu_0[H+M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) పాస్ఫర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య-------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^7 బి) 10^{-7} సి) 10^4 డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

ప్రత్తిపాడులో భారీ వర్షం

ప్రత్తిపాడు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ప్రత్తిపాడులో సోమవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. దీంతో మండలంలోని రహదారులు బురదగా మారగా, పలుచోట్ల వర్షపునీరు నిలిచిపోయింది. ఏగులమ్మగుడి, తహసీల్దార్ కార్యాలయ సెంటర్ల వద్ద రోడ్డు చిన్నపాటి చెరువులా మారాయి.





ఏలేశ్వరంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకుంటున్న జడ్పీటీసీ జ్యోతుల, ఇతర ప్రజాప్రతినిధులు



రౌతులపూడి పంచాయతీ కార్యాలయం వద్ద సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నేతలు



శంఖవరంలో వేడుకలు జరుపుకుంటున్న టీడీపీ నేతలు

టీడీపీ విజయంపై సంబరాలు

ఏలేశ్వరం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంపై ఏలేశ్వరంలో సోమవారం టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు నేతృత్వంలో ఎమ్మెల్యే వరుపుల స్వగృహం వద్ద జరిగిన కార్యక్రమంలో టీడీపీ నేతలు, ప్రజాప్రతినిధులు కేక్ కట్‌చేసి బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో బస్సా ప్రసాద్, బేరి అరవిందకుమార్, కర్రి సుబ్బారావు, వాతాడ నాగరాజు, రెడ్డి రాజేష్, కాశెపు వీరబాబు, జీలకర్ర రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో టీడీపీ నేత పైలా సుభాస్‌చంద్రబోస్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరిపారు. ఎన్టీఆర్ జంక్షన్‌లో బాణసంచా కాల్చి పార్టీ శ్రేణులు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో పతివాడ రాజేశ్వరరావు, మనుమంతు బాబ్జి, శిడగం రామకృష్ణ, పతివాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయంపై రౌతులపూడి, ములగపూడిలో సంబరాలు చేసుకున్నారు. రౌతులపూడి సర్పంచ్ పైల సాంబశివరావు కుమారుడు తెలుగు యువత నాయకుడు అశోక్ ఆధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. టీడీపీ ములగపూడి మండల అధ్యక్షుడు అంకంరెడ్డి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కర్రి అప్పలనాయుడు, చామంద్ర రాంబాబు, పెద్ద, కొత్తల చంటి, బండారు సత్తిబాబు, పైల రాజేష్, తమరాల సత్యనారాయణ, తోట శివ, అల్లు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

శంఖవరం: నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో టీడీపీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. శంఖవరం, కత్తిపూడి గ్రామాలలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త పర్వత రాజబాబు ఆధ్వర్యంలో విజయోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వెన్నా శివ, పడాల దొంగబాబు, బద్ది రామారావు, బైరా రాంబాబు, ఉపసర్పంచి గుద్దటి నాగేశ్వరరావు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో లక్ష్మీప్రసన్నను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, ట్రస్టు చైర్మన్లు

మదర్‌థెరిసా సేవలు ప్రశంసనీయం

ఏలేశ్వరం: మదర్‌థెరిసా సేవలు, కృషి మరువలేనివని టీడీపీ మున్సిపల్ కౌన్సిలర్, ఎంఎన్‌ఎస్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మూది నారాయణస్వామి అన్నారు. సోమవారం ఎంఎన్‌ఎస్ చారిటబుల్ ట్రస్టు, స్నేహ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో మదర్‌థెరిసా జయంతి సందర్భంగా మూడో రోజు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆయా ట్రస్టుల చైర్మన్లు మూది నారాయణస్వామి, దాడిశెట్టి వీరబాబు అధ్యక్షతన పట్టణంలోని షిర్డీనగర్ కాలనీలో గల శ్రీజ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ట్రస్టు ప్రతినిధులు, ప్రముఖులు హాజరై మదర్‌థెరిసా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం శ్రీజ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శేషపల్లి సత్యలక్ష్మిప్రసన్నను ట్రస్టు చైర్మన్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ నాయకులు చౌదరి రాంబాబు, కోరాడ రాజు, అడపా దుర్గారావు, ఉడతల రమణారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సూర్యభాస్కరరావు

మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

రౌతులపూడి: మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ అధికారుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ, ఆరోగ్య ఉపాధిహామీ తదితర శాఖలతో చర్చించారు. ఆయా శాఖాధికారులు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుతీరు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బోడపాటి రాజుబాబు, సర్పంచ్‌లు పైల శ్రీనివాసరాజు, జట్లా రాజా, పేరూరి లోవలక్ష్మి, ఎంపీడీవో రాధాకృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.





ప్రత్తిపాడు ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ సమీపంలో పోలీసుల బందోబస్తు. పక్క చిత్రంలో ధర్మవరంలో దుకాణాలు బంద్

భారీగా మోహరించిన పోలీసులు

ప్రత్తిపాడు: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అరెస్టు నేపథ్యంలో ప్రత్తిపాడులో సోమవారం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అల్లూరి సీతారామరాజు సెంటర్, చెక్‌పోస్టు సెంటర్, సంతోషిమాత ఆలయం, అంబేద్కర్ కళామందిరం సెంటర్‌లో పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. ప్రత్తిపాడు-కిర్లంపూడి రహదారి మధ్యలో ఉన్న సింహాద్రిపురం రోడ్డు జంక్షన్ వద్ద పోలీసులు బందోబస్తుతో పాటు విస్తృత తనిఖీలు నిర్వహించారు. కిర్లంపూడివైపు వెళ్లే వాహనదారులు, ప్రజలను గుర్తింపుకార్డులు లేనిదే అనుమతించలేదు.

ధర్మవరంలో దుకాణాలు బంద్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అరెస్టును నిరసిస్తూ ధర్మవరంలో సోమవారం బంద్ పాటించారు. గ్రామంలోని దుకాణాలు, విద్య, వాణిజ్య సంస్థలు మూసివేశారు. కాపులను బీసీల్లో చేర్చాలని ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలని నినాదాలు చేశారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన

ఏలేశ్వరం: నల్లరాతి క్వారీల్లో ప్రమాదవశాత్తు మరణించే కుటుంబాలకు దాని యాజమాన్యాలు పరిహారం అందించాలని సోమవారం ఏలేశ్వరంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, ఏఐసీసీటీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఏఐసీసీటీయూ జిల్లా కన్వీనర్ కొసిరెడ్డి గణేశ్వరరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మసకపల్లి ధనబాబు, కందుల ప్రసాద్, బూరుగు చంటి, జి.గోవిందు, పిల్లా కాంతం, కందుల వరలక్ష్మి, గుమ్మడి పాదాలమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.



అంధత్వ నివారణకు కృషి చేద్దాం

ఏలేశ్వరం: అంధత్వాన్ని నివారించడమే లక్ష్యంగా నేత్రాల సంరక్షణ కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని సాయిశంకర్ నేత్రాలయం వైద్య నిపుణులు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం సాయిశంకర్ నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో వైద్యులు అనసూరి నాగేశ్వరరావు తో పాటు రాజానగరం జీఎస్‌ఎల్ ఆసుపత్రి నేత్ర వైద్యులు డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అజయ్ కృష్ణారెడ్డి 150 మం దికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు మాజీ సూపరింటెండెంట్ దాసరి నాగేశ్వరరావు, అనసూరి రాజు, శ్రీనివాస్, విష్ణు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఆనందో బ్రహ్మ
జయశ్రీ	అర్జున్‌రెడ్డి

కత్తిపూడి:

సత్యనారాయణ	వివేకం, నేనే రాజు నేనే మంత్రి

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



భారతీయ కిసాన్ సంఘ్ సమావేశం

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించారు. మున్సబుగారి వీధి రామాలయం వద్ద నాగళ్లకు రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని పూజలు జరిపారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్లపు సూర్యనారాయణ, ఉప్పల సూర్యనారాయణ, రాసంశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

ఎడతెరిపిలేని వర్షం

జగ్గంపేట/కిర్లంపూడి/గండేపల్లి/గోకవరం: మండల గ్రామాల్లో సోమ వారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేని వర్షం కురిసింది. భారీ వర్షం కుర వడంతో డ్రైనేజీలన్నీ ఉప్పొంగాయి. రోడ్లన్నీ జలమయ మయ్యాయి. వర్షంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైతులు మాత్రం వర్షాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి, చిల్లంగి గ్రామాల మధ్యలో పొలాల్లోకి నీరు చేరి మునిగాయి.





జగ్గంపేటలో మాట్లాడుతున్న మాదిరాజు

అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తోంది

బ్రాహ్మణ సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ మాదిరాజు

జగ్గంపేట: కాకినాడ పురపాలక సంస్థ అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర బ్రాహ్మ ణ సేవా సంఘం ఆర్గనైజింగ్‌సెక్రటరీ మాదిరాజు శ్రీనివాస్ అన్నారు. సోమవారం జగ్గంపేటలో జిల్లా యువ బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు మామిళ్ళపల్లి అయ్యప్ప అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్గనైజింగ్‌సెక్రటరీ మాదిరాజు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. కాకినాడ స్మార్ట్‌సిటీగా అన్నిరకాలుగా అభివృద్ధి చెందాలంటే బ్రాహ్మణులంతా టీడీపీకి మద్దతు తెలియజేయాలని నిర్ణయించినట్లు తెలి పారు. సమావేశంలో జిల్లా కోశాధికారి కలగా ప్రభాకరం, కోఆర్డినేటర్ వి.జోగారావు, జిల్లా నాయకులు సోమ సుందరం, వంశీకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.



గోతులు తవ్విన దృశ్యం

యథేచ్ఛగా మైనింగ్ తవ్వకాలు

గండేపల్లి: అనుమతులు లేకుండా మైనింగ్ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. మండలంలో నీలాద్రిరావుపేట శివారున భారీ సంఖ్యలో అనుమతులు లేకుండా మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నా మైనింగ్, విజిలెన్స్ అధికారులు పట్టించుకోకపోవడంపై పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల విజిలెన్స్ అండ్ మైనింగ్ అధికారులు సుద్దను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు, ఒక జేసీబీను సీజ్ చేశారు. మరుసటి రోజు వాటిని వదిలిపెట్టడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఓ బడా వ్యాపారి అనుమతులు లేకుం డానే మైనింగ్ తవ్వుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. తవ్వి న మైనింగ్‌ను ఫ్యాక్టరీలకు తరలిస్తున్నట్టు సమాచారం. మైనింగ్ ఏడీ రాజ్‌కుమార్‌ను వివరణ కోరగా మైనింగ్ ప్రదేశం పరిశీలించామని, పూర్తి విచారణ చేస్తున్నామన్నారు.

త్రో బాల్‌లో శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ

జగ్గంపేట: జాతీయస్థాయి జూనియర్ త్రోబాల్ పోటీల్లో జగ్గంపేట శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని ఎస్.సునీత ప్రథమస్థానం గెలుపొందినట్టు జోనల్ స్థాయి ఏజీఎం వైఎస్ఎన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని సునీతను ఆర్ఐ ఆర్.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మంగేష్ అభినందించారు.

నంద్యాలలో టీడీపీ విజయంపై సంబరాలు





జగ్గంపేట, గండేపల్లిలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

జగ్గంపేట/కిర్లంపూడి/గండేపల్లి/గోకవరం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించడంతో సోమవారం ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. జగ్గంపేట సెంటర్‌లో వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని బాణాసంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు. కిర్లంపూడి మండలంలోని ఎస్.తిమ్మాపురం, శృంగరాయునిపాలెంలో గొడేబాల, ఓలేటి రాజేశ్వరరావు, ఎంపీటీసీ బొజ్జపు నాగేశ్వరరావు, గూడుపు ఆదినారాయణ, అల్లుమల్ల వెంకన్న, అల్లుమల్ల బాబి తదితరులు టీడీపీ జెండాలు ఎగురవేస్తూ బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. గండేపల్లి మండలంలోని మురారిలో హౌసింగ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ కందుల కొండయ్య దొర నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. గోకవరం మండలంలోని గ్రామాల్లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ఫ్యాక్షనిస్టు రాజకీయాలకు నంద్యాల ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పారని విమర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పాలూరి బోస్, టీడీపీ మండలాధ్యక్షుడు దొడ్డా విజయ్, నాయకులు పోసిన ప్రసాద్, మందరాతి రాము, అడపా భరత్, కణితి శ్రీనివాస్, పులపర్తి బుజ్జి, కోటిరెడ్డి, వల్లేపల్లి సత్యనారాయణ, పెద్దాడ వెంకన్నదొర, ఉంగరాల రాము తదితరులు పాల్గొన్నారు.



జగ్గంపేటలో వినాయకుడిని దర్శించుకుంటున్న చిత్రం

ముద్రగడను కలవనీయండి

కిర్లంపూడి సర్పంచ్ పెంటకోట నాగబాబు



ధర్నా చేస్తున్న పెంటకోట నాగబాబు

కిర్లంపూడి: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభాన్ని కలిసేందుకు జగపతినగరం సర్పంచ్ పెంటకోట నాగబాబు సోమవారం వెళ్లగా పోలీసులు ఆయన్ను అడ్డుకుని ముద్రగడను కలవడానికి అనుమతి లేదన్నారు. ఆగ్రహించిన సర్పంచ్ నాగబాబు తాను గ్రామ ప్రథమ పౌరుడినని తనకు అనుమతిలేదని చెప్పడం సరికాదని రోడ్డుపైనే బైఠాయించారు. గ్రామంలో తనకు కూడా విలువలేకుండా పోలీసులు ప్రవర్తించడంపై నిరాశ చెందారు. ఇంతలో సీఐ కాశీ విశ్వనాథం సంఘటనా స్థలానికి చేరుకుని వారికి నచ్చజెప్పడంతో సమస్య సద్దుమణిగింది. పిఠాపురం జేఏసీ నేత గుండా వెంకటరమణ, గౌతు చిన్న తదితరులు రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలపడంతో పోలీసులు వారిని ముద్రగడను కలిసేందుకు అనుమతిచ్చారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న నల్లమిల్లి సతీష్‌రెడ్డి

‘టెక్‌ఫెస్ట్ పోలీ వేద-2కె17’ విడుదల

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్‌లో పాలిటెక్నిక్ కళాశాలలు సంయుక్తంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి టెక్‌ఫెస్ట్ పోలీ వేద-2కె17 పోస్టర్‌ను ఆ విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌టివిఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎవి మాధవరావు, విడుదల చేశారు. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భాగస్వామ్యంలేనిదే వేద కార్యక్రమం లేదని, వినూత్నంగా ఈ పోస్టర్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. వచ్చేనెల 15,16 తేదీల్లో నిర్వహించే టెక్‌పెస్ట్‌లో విద్యార్థులు తమలోని సృజన, ప్రజ్ఞ పాటవాలను ప్రదర్శించి నూతన ఆవిష్కరణలతో ముందుకు రావాలని కోరారు. ఆదిత్య పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కుమార్ మాట్లాడుతూ వివిధ కేటగిరిల్లో మొదటి మూడు స్థానాలు పొందిన వారికి నగదు పురస్కారంతోపాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందిస్తామన్నారు.

రేపు, ఎల్లుండి ‘ఆదిత్య’లో క్యాప్ జెమిని క్యాంపస్ డ్రైవ్

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజ నీరింగ్ క్యాంపస్‌లో ప్రముఖ కంపెనీ క్యాప్ జెమిని బెంగళూరు వారు ఈనెల 30,31 తేదీల్లో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు ఆ విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. తమ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఈఈఈ, ఈసీఈ, సీఎస్ఈ, ఐటీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఇంటర్వ్యూ ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని, ఇంటర్వ్యూలో ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ టెస్టు, రాత పరీక్ష, సూడోకోడ్ టెస్ట్, టెక్నికల్ టెస్ట్, హెచ్ఆర్ ఇంటర్వ్యూ ప్రక్రియల ద్వారా ఎంపిక చేస్తారన్నారు. ఒక్క బ్యాగ్‌లాగ్ కూడా లేకుండా 60శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. సమావేశంలో ప్రిన్సిపాళ్లు ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ టికె రామకృష్ణారావు, ఆదిరెడ్డి రమేష్, ప్లేస్‌మెంట్ విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

పీటీవో పరీక్షలో సాహితి విద్యార్థికి స్టేట్ ర్యాంకు



జగ్గంపేట: ఇటీవల జరిగిన పోలీస్ ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్ (పీటీవో) మెకానిక్ పరీక్షలో జగ్గంపేట సాహితి స్కూల్ విద్యార్థి కందుకూరి నవీన్‌కుమార్ 181 మా ర్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు కరస్పాండెంట్ డి.కృష్ణవర్మ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నవీన్‌కుమార్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

● సినిమా గైడ్

జగ్గంపేట	
స్క్రీన్-1	జయ జానకి నాయక
స్క్రీన్-2	వివేకం
రాజవేణి	వీఐపీ 2
కృష్ణవేణి	నేనే రాజు నేనే మంత్రి
వెంకటరత్నం	మన్మథయుద్ధం
శ్రీ నాగేశ్వరా	అర్జున్‌రెడ్డి


ప్రారంభమైన నిమజ్జన వేడుకలు

జగ్గంపేట/కిర్లంపూడి/గండేపల్లి/గోకవరం: గణపతి నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం గణపతికి ప్రత్యేక పూజలు చేసి ప్రసాద వితరణ చేస్తున్నారు. గణపతి విగ్రహాల వద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో సందడి వాతావరణం కనిపిస్తోంది. సాయంత్రంపూట గృహిణులు, పెద్దలు, విద్యార్థులు, వ్యాపారులు గణపతి విగ్రహాల వద్దకు చేరుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మరోపక్క గణపతి నిమజ్జన వేడుకలు మొదలు పెట్టారు. కిర్లంపూడి మండలం ఎస్.తిమ్మాపురంలో సోమవారం గణపతిని నిమజ్జనం చేశారు.



కిర్లంపూడిలో..

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ► ....
2. DEIS ► ....
3. WLLA ► ....
4. DERI ► ....

జంతర్ మంతర్

1. బంనుఅథం ► ....
2. తరంనిరం ► ....
3. లపాపొడి ► ....
4. చపందారా ► ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association



ఔనా!

కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీమ

జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. [illegible]

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



నేడు పోలింగ్

(ఒకటవ పేజీ తరువాయి)

అభ్యర్థులను పోటీకి దింపింది. నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ అనూహ్య విజయం సాధించడంతో ఆ ప్రభావం కాకినాడ ఓటర్లపైనా ఉంటుందన్న ఆందోళన వైసీపీ నేతల్లో కన్పిస్తోంది. ఇప్పటికే టీడీపీ, బీజేపీ అభ్యర్థుల తరపున సీఎం చంద్రబాబు రెండు రోజుల పాటు కాకినాడలో చేసిన ప్రచారానికి అనూహ్య స్పందన వచ్చింది. ఇప్పుడు నంద్యాల గెలుపు ఊపు కూడా ఆ పార్టీకి సానుకూలంగా మారడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. బీజేపీ అభ్యర్థులు పోటీలో ఉన్న డివిజన్లలోనూ గెలిపించేందుకు టీడీపీ కేడర్ విస్తృత ప్రయత్నాలు చేశారు. కొన్ని డివిజన్లలో అభ్యర్థుల ఎంపికలో జరిగిన లోపాలను కూడా ఎన్నికలకు రెండు, మూడు రోజుల ముందు సర్దుబాటు చేసుకోవడంలో టీడీపీ నేతలు సక్సెస్ అయ్యారు. నాలుగు డివిజన్లలో ఇండిపెండెంట్లు కీలకంగా మారడంతో ఆయా డివిజన్లలో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు ఆందోళనలో ఉన్నారు. కాంగ్రెస్ 17 డివిజన్లలో అభ్యర్థులను పోటీకి దింపారు. అయితే మూడు డివిజన్లలో గెలుపు ఓటములను ప్రభావం చేస్తుండగా.. మరో మూడు చోట్ల చెప్పుకోదగ్గ ఓట్లు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు.

42, 48 డివిజన్లలో ఎన్నికలు లేవు..

నగరంలోని 50డివిజన్లకు ఎన్నికలు జరగాల్సి ఉండగా.. కాకినాడ రూరల్ మండలంలోని గంగనాపల్లి, ఎస్ అచ్యుతాపురం, స్వామినగర్ ప్రాంతాలలో రెండు డివిజన్లకు హైకోర్టు తాత్కాలికంగా ఎన్నికను నిలిపివేసింది. 42, 48డివిజన్లకు ఎన్నికలు నిలిపివేశారు. దీంతో 48 డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి.

ఊపిరి పీల్చుకున్న బీజేపీ

తమకు కేటాయించిన డివిజన్లలోనూ టీడీపీ రెబల్స్ పోటీలో ఉండడంతో బయటకు గంభీరంగా ప్రచారం చేసినా బీజేపీ అభ్యర్థుల్లో ఆందోళన ఉండేది. మరోవైపు ఓటరు కూడా ఎటువైపు మొగ్గుతారోనన్న టెన్షన్‌తో గడిపారు. రెబల్స్‌ని వెనక్కి తగ్గాలని, గెలిచినా పార్టీలోకి తీసుకునేది లేదని చంద్రబాబు పదే పదే హెచ్చరించడం, నంద్యాల ఫలితాలు ఏకపక్షమైపోవడంతో ఆ ప్రభావం కాకినాడ ఎన్నికలపై స్పష్టంగా ఉంటుందని బీజేపీ నేతలు అంచనా వేసుకుంటున్నారు. ఈ తరుణంలోనే పోటీ చేస్తున్న తొమ్మిది స్థానాలలోనూ ముందు ఊహించినదానికంటే మెరుగైన ఫలితాలను సాధిస్తామన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

టీడీపీకి మూడు ఎక్స్‌అఫీషియో ఓట్లు

అధికార టీడీపీకి కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పిల్లి అనంతలక్ష్మి, ఎమ్మెల్సీ కె.రవికిరణ్ వర్మ ఓట్లు ఉన్నాయి. వైసీపీతో పోలిస్తే టీడీపీకి ఈ మూడు ఓట్లు అదనపు బలం. కాకినాడ ఎంపీగా ఉన్న తోట నర్సింహం కూడా ఎక్స్‌అఫీషియో సభ్యుడుగా ఉన్నారు. ఆయన ఓటు ఎన్నికల కమిషన్ పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఇది కూడా ఓకే అయితే టీడీపీ బలం ఎక్స్‌అఫీయో పరంగా నాలుగుకు చేరుకుంటుంది.

వైసీపీ కేడర్‌లో నిరుత్సాహం

నంద్యాల ఉప ఎన్నికల ఘోర పరాభవంతో కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలోనూ వైసీపీకి అదే భయం పట్టుకుంది. నాలుగైదు రోజుల కిందట టీడీపీకి దీటైన పోటీ ఇస్తారనుకున్న వైసీపీ అభ్యర్థులు చాలాచోట్ల వెనక్కి తగ్గినట్టు కన్పిస్తోంది. కొన్ని డివిజన్లలో అంతర్గత ఒప్పందాలు కుదుర్చుకున్నారన్న ఆ పార్టీలోనే చర్చ సాగుతోంది.

నంద్యాల ఉప ఎన్నిక ఫలితంతో జిల్లా 'దేశం'లో జోష్

జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటిన టీడీపీ సంబరాలు

కాకినాడ కార్పొరేషన్ ఓటింగ్ సరళిపై ప్రభావం చూపేనా

(ఆంధ్రజ్యోతి-అమలాపురం)

నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అఖండ విజయం తెలుగుదేశం పార్టీలో నూతనోత్తేజం నింపింది. మూడేళ్లకాలంలో ఎన్నడూలేనంత ఉత్సాహంతో పార్టీ శ్రేణులు జిల్లావ్యాప్తంగా సంబరాల్లో మునిగి తేలిపోయాయి. గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు సోమవారం అనూహ్యమైన రీతిలో విజయోత్సవ వేడుకలను అంబరాన్నంటేలా చేశారు. నంద్యాల ఉప ఎన్నికల ఫలితం రానున్న రోజుల్లో రాజకీయమైన మార్పులకు నాంది పలుకుతుందన్న నేపథ్యంతోపాటు విజయంపై నెలకొన్న ఉత్కంఠమైన పరిస్థితులు జిల్లావ్యాప్తంగా నెలకొన్నాయి. టీడీపీ అభ్యర్థి విజయంపై లక్షలాది రూపాయలను అనేకమంది పందాలుగా వేశారు. చివరకు ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి టీడీపీ అభ్యర్థి విజయపరంపరలో దూసుకుపోవడంతో జిల్లాస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు కాకినాడలో ఘనవిజయోత్సవాలు జరుపుకున్నారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కళావెంకట్రావు, పత్తిపాటి పుల్లారావు, కేఎస్ జవహర్‌లతోపాటు ఎమ్మెల్యేలు కేకులు కట్ చేసి విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఇదే స్ఫూర్తితో కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయంటూ జోస్యం చెప్పారు. నంద్యాల ఉప ఎన్నిక ఫలితం కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ఓటింగ్ సరళిపై తీవ్రమైన ప్రభావం చూపనుండడంతో ప్రత్యర్థి వైసీపీకి చెందిన శ్రేణుల్లో నిరుత్సాహం ఆవహిస్తుందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

అయితే వైఎస్ జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పరుషపదజాలంతో దూషణల పర్వానికి దిగినా జిల్లావ్యాప్తంగా ఆ పార్టీకి చెందిన నాయకులెవ్వరూ స్పందించకుండా కిమ్మని కూర్చున్నారు. నంద్యాల ఉప ఎన్నిక ఫలితాల ప్రభావంతో జిల్లాస్థాయిలో ఆ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడే సంబరాల్లో మునిగి తేలిపోయిన తీరు చూస్తుంటే భవిష్యత్ ఫలితాలకు నాందిగా చెబుతున్నారు.

కేకులు కటింగ్, బాణాసంచా కాల్చడం, విజయోత్సవ ర్యాలీలు, ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాల వద్ద భారీ వేడుకలు జరుపుకోవడం, ఒకరినొకరు అభినందించుకోవడం వంటి కార్యక్రమాలతో కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని అన్ని ప్రాంతాలు హోరెత్తిపోయాయి. ఎప్పుడూ బయటకురాని పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్న తీరుతో టీడీపీలో నూతనోత్తేజం నెలకొంది.

లే అవుట్‌ల అక్రమాలు రూ.200 కోట్లు

(ఒకటవ పేజీ తరువాయి)

వివిధ గ్రామాల్లో వేసిన వందలాది లేఅవుట్లలో ఈ అక్రమాలు తేలాయి. నిబంధనల ప్రకారం ఆయా గ్రామ పంచాయతీల్లో లేఅవుట్లు వేసిన యజమానులు పది శాతం ఓపెన్ స్థలాన్ని పంచాయతీకి స్వాధీనపర్చాలి. కానీ చాలామంది ఈ స్థలాన్ని కూడా అమ్మేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీ పాలకవర్గాలు, సెక్రటరీలు, లేఅవుట్ యజమానుల మధ్య కోట్లాది రూపాయలు చేతులు మారాయి. ఈ స్థలాలను స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యం వహించిన చాలామంది సెక్రటరీలను ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ప్రస్తుతం లేఅవుట్ యజమానులపై దృష్టిపెట్టింది. నిబంధనల ప్రకారం పది శాతం ఓపెన్‌సైట్‌ను పంచాయతీకి ఇవ్వవలసిన బాధ్యత లేఅవుట్ యజమానిదే. అందువల్ల వారిని బాధ్యులను చేస్తూ వెంటనే వారి నుంచి సొమ్మును రికవరీ చేయడానికి చర్యలు మొదలుపెట్టారు. అయితే కామన్‌సైట్‌ను రకరకాలుగా ఆక్రమించుకున్నారు. సొంత భవనాలు కట్టుకున్నారు. వీటన్నింటిపై కూడా అపరాధ రుసుము వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

రూ.16 కోట్ల వసూలుకు చర్యలు

జిల్లాలో అనధికార లేఅవుట్లలో జరిగిన అక్రమాలకు సంబంధించిన సొమ్మును రికవరీ చేయడానికి చర్యలు చేపట్టినట్టు విజిలెన్స్ ఎస్పీ కె.రాంప్రసాద్ ఆంధ్రజ్యోతికి తెలిపారు. ప్రతినెలా 25 నుంచి 30వ తేదీలోపు డీఎల్‌పీవోలతో సమీక్ష నిర్వహించనున్నామన్నారు. అందులో భాగంగా సోమవారం కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, పెద్దాపురం డీఎల్‌పీవోలతో సమీక్షించి ప్రస్తుతం రూ.16 కోట్లు వసూలు చేయడంకోసం నోటీసులు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ప్రతినెలా కొంత టార్గెట్ పెట్టుకుని అధికారులతో వసూలు చేయిస్తామన్నారు. ప్రభుత్వానికి తామిచ్చిన నివేదిక ప్రకారం రికవరీ చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్టు ఆయన తెలిపారు.

హ్యాండ్‌బాల్‌లో జిల్లా సత్తా

ముగిసిన నవోదయ రీజినల్ పోటీలు



ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన జిల్లా జట్టుకు ట్రోఫీ అందిస్తున్న డీసీ యుగంధర్

శృంగవరపుకోట రూరల్: మూడు రోజులుగా కిల్తంపాలెం నవోదయలో జరిగిన రీజినల్ హ్యాండ్‌బాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. పోటీల్లో హైదరాబాద్ రీజియన్ పరిధిలో 8 క్లస్టర్లకు చెందిన 49 నవోదయ విద్యాలయాల క్రీడాకారులు పాల్గొన్నారు. తూర్పుగోదావరి జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి, ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. అండర్-19, 17, 14 విభాగాల్లో పురుషులు, మహిళలు విజేతలుగా నిలిచారు. విజేతలకు హైదరాబాద్ రీజియన్ డీసీ ఎ.యుగంధర్ రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి క్రీడాకారుడు గెలుపోటములను సమానం స్వీకరించాలని కోరారు. జాతీయ స్థాయిలో కూడా సత్తాచాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కిల్తంపాలెం నవోదయ ప్రిన్సిపాల్ దామ అంజయ్య, వైఎస్ ప్రిన్సిపాల్ సత్యవతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

● విజేతలు వీరే

అండర్-14 బాలుర విభాగంలో విజేతలుగా తూర్పుగోదావరి, రన్నర్‌గా నార్త్ కెనరా (కర్ణాటక), అండర్-14 బాలికల విభాగంలో తూర్పుగోదావరి, రన్నర్‌గా కొప్పల్, అండర్-17 విభాగంలో విజేతలుగా తూర్పుగోదావరి, రన్నర్‌గా కొప్పల్, బాలికల అండర్-17 విభాగంలో తూర్పుగోదావరి విన్నర్స్‌గా, హాసన్ జట్టు రన్నర్‌గా, అండర్-19 విభాగంలో విజేతగా తూర్పుగోదావరి, రన్నర్‌గా హాసన్, బాలికల విభాగంలో విజేతగా తూర్పుగోదావరి, రన్నర్‌గా నార్త్ కెనరా జట్టు నిలిచాయి. అలాగే బెస్ట్ ప్లేయర్, బెస్ట్ గోల్‌కీపర్‌లకు బహుమతులు అందించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంట ర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వమిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త.

మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

చల్లగా చూడవయ్యా.. గణపయ్య

గణపతి నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజైన సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన విభిన్నమైన మండపాలు పలువురిని ఆకర్శిస్తున్నాయి. కరపలో మరమరాలతో వినాయకుడిని రోజుల తరబడి కష్టపడి రూపొందించగా.. రామచంద్ర పురంలో టైటానిక్ తదితర సెట్టింగ్‌లతో నిర్వాహకులు ఆకట్టుకుంటున్నారు. మరికొన్ని చోట్ల రోజుకో అలంకారంతో స్వామివారిని కొలుస్తున్నారు.



అంబాజీపేట : ఉత్సవాల్లో భాగంగా విభూది అలంకారంలో గణపతి




కరప : స్థానిక గాజులవారి వీధి గణేష్ మండపంలో ఏర్పాటుచేసిన మరమరాల వినాయకుడు



రామచంద్రపురం : చవితి ఉత్సవాలకు ఏర్పాటుచేసిన టైటానిక్ షిప్ సెట్టింగ్

వినాయకుడికి వెండికిరీటం



కె.గంగవరం : తమ్మయ్యపాలెం లో గణపతి ఆలయంలో వినాయకుడికి సుమారు 5 కిలోల వెండికి రీటం బహూక రిస్తున్న దామిశెట్టి శ్రీనివాసు, పద్మావతి దంపతులు.



సిద్ధమైన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం

పురుషోత్తపట్నం నీరు విడుదల నేడు

రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి : పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకం నుంచి మంగళవారం నీరు విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని ప్రాజెక్టు ఈఈ శ్రీనివాసరెడ్డి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఆగస్టు15న సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టును జాతికి అంకితంచేసిన సంగతి తెలిసిందే. కానీ చిన్నచిన్న సాంకేతిక సమస్యల వల్ల నీరు విడుదల కాలేదు. ఇటీవల ట్రయల్‌రన్ నిర్వహించిన అధికారులు చిన్నచిన్న లీకేజీలు కూడా లేకుండా ఏర్పాట్లుపూర్తిచేశారు. మంగళవారం ఉదయం 8నుంచి 9గంటల మధ్య నీరు విడుదల చేయనున్నట్టు చెబుతున్నారు. ప్రస్తుతం రెండు పంపుల ద్వారా మాత్రమే నీరు విడుదల చేస్తారు. మరో మూడు పంపులు సిద్ధం చేస్తున్నారు. వాటికి మోటార్లు బిగించాల్సి ఉంది.

తెరిపివ్వని వాన

జిల్లాలో పలు చోట్ల సోమవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేని వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల వాగులు, కాలువలు ఉప్పొంగి ప్రవహించాయి. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఈ వర్షాలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తుండగా, జనజీవనానికి ఇబ్బందులు ఎదురయ్యాయి. విద్యార్థులు, ఉద్యోగులు వర్షంతో అవస్థలు పడ్డారు. అలాగే కొన్ని చోట్ల పంట పొలాల్లోకి వర్షం నీరు చేరి మునిపోయాయి.



కాకినాడలో వర్షంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు



మోతుగూడెం : ఉధృతంగా ప్రవహిస్తున్న తడికి వాగు



చలో చలో : కాకినాడలో వానలో కళాశాలకు వెళ్తున్న విద్యార్థినులు



వెళ్లక తప్పదు : ప్రయాణం పెట్టుకున్నప్పుడే వర్షం పడుతుంది.. ఏం చేస్తాం..



అలా వెళ్తాం : రోడ్డు కనపడేలా.. తడవకుండా గొడుగు పట్టుకోవాలి.. సరేనా!



రాజమహేంద్రవరం : వర్షంలో ప్రయాణిస్తున్న ద్విచక్రవాహన ప్రయాణికులు

అంకితభావంతో సమస్యలు పరిష్కరిద్దాం

- శాఖల సమీక్షా సమావేశంలో

ఎస్టీ శాసన సభా కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, సభ్యులు



గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న ఎస్టీ శాసన సభా కమిటీ చైర్మన్, సభ్యులు

రంపచోడవరం: గిరిజన సమస్యల పరిష్కారంలో అధికారులలో అంకిత భావం కావాలని మొడియం శ్రీనివాసరావు సారథ్యంలోని ఎస్టీ శాసన సభా కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం రంపచోడవరం పర్యటనలో భాగంగా నరసాపురం ఆరోగ్య కేంద్రాన్ని, గడి బాపనమ్మ ఆలయాన్ని, యువజన శిక్షణ శిబిరాన్ని, గురుకుల బాలికల విద్యాలయాన్ని పరిశీలించి గిరిజన వర్గాల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం శాసన సభా సంఘం రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించింది. రంపచోడవరం ఐటీడీఏలో జరుగుతునన కార్యక్రమాలను ప్రాజెక్టు అధికారి దినేష్ కుమార్ వివరించారు. కమిటీలో చైర్మన్‌తోసహా తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉండగా చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే రాజేశ్వరి మాత్రమే హాజరయ్యారు. ఎమ్మెల్సీ సభ్యులైన టి.రత్నాభాయి, వి.బాలసుబ్రమణ్యంలు హాజరయ్యారు. గిరిజన విద్యకు ప్రభుత్వం ఎన్ని సదుపాయాలు, సౌకర్యాలు కలిగిస్తున్నా వారిలో ముఖ్యం గా మహిళల్లో అక్షరాస్యత 37శాతం మాత్రమే ఉండటం బాధాకరమని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. 72 పాఠశాలలు రేషనలైజేషన్ కారణంగా మూతపడటం సరికాదని, మైదన ప్రాంతాల్లో రేషనలైజేషన్ కారణంగా ఎక్కడా పాఠశాలలు మూతపడలేదని, గిరిజన ప్రాంతాల్లో మూతపడటం బాధాకరమని సభ్యులు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. మన్యంలో బాలికల పాఠశాలల్లో నేటికీ సరైన మరుగుదొడ్లు లేవని, వసతులు లేవని ఎమ్మెల్యే రాజేశ్వరి అన్నారు. పోలవరం ప్రాజెక్టు కింద నిర్వాసితులకు పూర్తి స్థాయి పునరావాసం అందించాక మాత్రమే వారిని తరలించాలని, ఈ విషయంలో కమిటీ ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. కార్యక్రమాల్లో కమిటీ సహాయ కార్యదర్శి రాజ్‌కుమార్, జిల్లా అటవీ అధికారి నందినీ సలారియా, డీఎంహెచ్‌వో చంద్రయ్య, గిరిజన సంక్షేమ ఎస్‌ఈ జి.ప్రసాద్, డ్వామా పీడీ రాజ్‌కుమార్, డీఆర్వో జితేంద్ర, స్పెషల్ కలెక్టర్ భానుప్రసాద్, జడ్పీ సీఈవో కె.పద్మ, రంపచోడవరం ఆర్డీవో రామ్మోహనరావు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

ఉప్పలగుప్తం: కూనవరం కర్షక గణపతి నవరాత్రి ఉత్సవ వేదికపై ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహిం చారు. గ్రామంలో వివిధ పాఠశాలల నుంచి ఇటీవల బదిలీ అయిన బసవా శివానంద్, ఎస్ఎం షరీఫ్, ఎ.సురేష్ కుమార్, బి.ధనలక్ష్మి, పి.ధనతులసి, కె.ధర్మారావును విద్యా ర్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వందు వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ ఆకుల రామారావు, ఎంపీటీసీ సభ్యురాలు ఊటాల సుగుణామణి, సుందరనీడి ఏసు, బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు బసవా చినబాబు, ఆకుల తాతారావు, ఆకుల బుజ్జి, సుందరనీడి వరలక్ష్మి పాల్గొన్నారు.

పడవల్లో ప్రమాదభరితంగా ప్రయాణికుల తరలింపు

పట్టించుకోని అధికారులు

అల్లవరం: వైనతేయ గోదావరి చివర అల్లవరం మండలం ఓడలరేవు-కరవాక రేవులో పరిమితికి మించి ప్రయాణికులను దాటించడం ప్రమాదభరితంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా పడవలపై ప్రయాణికులను దాటిస్తున్నా మండలస్థాయి అధికారులు, పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది. సముద్రానికి చేరువలో ఉన్న ఓడలరేవు దాటింపు రేవు వద్ద అలల ఉధృతి ఎక్కువగా ఉంటోంది. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి మోటారుసైకిళ్లు, సైకిళ్లు, ప్రయాణికులను ఎక్కిస్తున్నారు. వందలాదిగా ప్రయాణికులతో పాటు ఇంజనీరింగ్ విద్యార్థులు నిత్యం ఈ రేవు దాటి వెళ్లాల్సి ఉంది. ఇంజను పడవపై ఒక్కోసారి 40 మందిని సైతం దాటిస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న దృశ్యం

గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

ఉప్పలగుప్తం: పశువైద్యాధికారి జి.విజయదుర్గ ఆధ్వర్యంలో కూనవరంలో సర్పంచ్ వందు వెంకటేశ్వరరావు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 128 పశువులకు టీకా మందు ఇచ్చారు. కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షుడు సుందరనీడి సత్యమూర్తి, పశువైద్యసిబ్బంది కేవీ రామారావు, షేక్ షకీలాబేగం పాల్గొన్నారు.భీమనపల్లి పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో విలసవిల్లిలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకా శిబిరం నిర్వహించారు. 123 పశువులకు టీకా మందు ఇచ్చినట్టు వైద్యాధికారి మేడిద వెంకటనారాయణ తెలిపారు. సర్పంచ్ గుంటు అనంతలక్ష్మీసత్యవతి, ఎంపీటీసీ సభ్యురాలు పెనుల సత్యవతి, మాజీ సర్పంచ్ గుంటు పణిప్రసాద్ పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న సిబ్బంది

చంద్రబాబుకు కృతజ్ఞతలు

అమలాపురంరూరల్: ఈదరపల్లి గ్రామానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం నిమిత్తం రూ.3.75 కోట్లు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి లోకేష్‌లకు గ్రామ టీడీపీ కమిటీ సమావేశం తెలిపింది. సుందరనీడి స్వామినాయుడు అధ్యక్షతన సోమవారం టీడీపీ అత్యవసర సమావేశం నిర్వహించారు. నంద్యాల ఎన్నికలో విజయంపై హర్షం వ్యక్తం చేశారు. హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయ వెంకటలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు కడిమి కృష్ణప్రసాద్, గోసంగి ఆనందరావు, జన్మభూమి కమిటీ సభ్యులు కురసా గోవిందరాజులు, ముద్రగడ సుబ్రహ్మణ్యం, మల్లవరపు వరప్రసాద్, అడపా సుబ్రహ్మణ్యం, బీరక శివయ్య, ఆకుల దుర్గారావు, కురసాల రమణ, అడపా ప్రకాష్, గళ్లా సూరిబాబు, అడపా చంద్రావతి పాల్గొన్నారు.

కోనసీమలో భారీ వర్షాలు

అమలాపురం(ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో సోమవారం సాయంత్రం నుంచి కోనసీమతో సహా వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. గత మూడురోజులుగా చెదురుమదురు జల్లులు పడుతూ వాతావరణం చల్లగా మారింది. అయితే సోమవారం సాయంత్రం నుంచి వర్షాల తీవ్రత పెరిగింది. ముఖ్యంగా వినాయక చవితి ఉత్సవ మండపాలపై వర్షాలు తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. తెలంగాణాలో పడుతున్న భారీవర్షాలు మాదిరిగా కుండపోత వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలతో అటు ఆక్వా రైతులు, ఇటు వరి రైతులు ఆందోళన చెందుతున్నారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 వివేకం
స్క్రీన్-2 వీఐపీ-2
గణపతి ప్రేమించే పనిలో ఉన్నా..
రమా నేనే రాజు నేనే మంత్రి
శేఖర్ స్క్రీన్-1 అర్జున్‌రెడ్డి
స్క్రీన్-2 దర్శకుడు
శ్రీలలిత లై
వెంకటరామా జయ జానకి నాయక
వెంకటరమణ ఫిదా

నంద్యాల గెలుపుతో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

గ్రామగ్రామాన వేడుకలు

అమలాపురం(ఆంధ్రజ్యోతి): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించడంతో తెలుగు యువత ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు చేశారు. మాజీ మంత్రి డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు స్వగృహం వద్ద వేడుకలు జరిగాయి. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి వీవైఎస్ రామచంద్రరావు(సాయిరామ్) ఆధ్వర్యంలో వందలాది మంది యువకులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నల్ల వంతెన వద్ద నుంచి సాయిరామ్ ఆధ్వర్యంలో మోటార్‌సైకిల్ ర్యాలీ ముమ్మిడివరం గేట్ సెంటర్ మీదుగా గడియారస్తంభం సెంటర్‌కు చేరుకుంది. టీడీపీ అభిమానులు, తెలుగుయువత ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. గడియారస్తంభం సెంటర్‌లో టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి టీడీపీ నాయకులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్లు ఆశెట్టి ఆదిబాబు, దున్నాల దుర్గ, యాళ్ల నాగసతీష్, అబ్బిరెడ్డి చంటి, మట్టపర్తి శ్రీరామమూర్తిలతో పాటు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయిరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కర్రి దత్తుడు, గోకరకొండ హరిబాబు, బొర్రా వెంకటేశ్వరరావు, బోనం సత్తిబాబు తదితరులు కట్ చేసి అందరికీ పంచారు. సమీపంలోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి లోకేష్ క్షేమాన్ని ఆకాంక్షిస్తూ సాయిరామ్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. నాయకులు నల్లా చిట్టిబాబు, రేకపల్లి వరప్రసాద్, నల్లా మల్లిబాబు, వలవల శివరావు, శిరంగు కృష్ణకుమార్, రాజులపూడి వెంకటేశ్వరరావు(భీముడు), పిండి సాయిబాబా, పిండి రాజా, గంధం పల్లంరాజు, గోకరకొండ సూరిబాబు, మాధవ్‌గౌడ్, రాయుడు బాబ్జి, దంతులూరి శ్రీనివాసరాజు, గంపల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



బాణసంచా కాల్చుతున్న టీడీపీ నాయకులు



ఉప్పలగుప్తం: సంబరాలు చేసుకుంటున్న తెలుగుతమ్ముళ్లు

ఉప్పలగుప్తంలో

నంద్యాల ఉప ఎన్నికలో అభివృద్ధికే ప్రజలు ఓటేశారని జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ అన్నారు. ఉప ఎన్నిక ఫలితం వెలువడిన వెంటనే మండలంలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. భీమనపల్లి, ఉప్పలగుప్తం, విలసవిల్లిలో జడ్పీటీసీ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. బాణసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఎంపీటీసీ సభ్యుడు పోలిశెట్టి భాస్కరరావు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు అరిగెల నానాజీ, ఆకేటి బాబులు, ఏవీ కృష్ణారావు, ఆకేటి పెద్దా, గుర్రింక చిన్న, చీకట్ల సత్తిబాబు, గుర్రింక వెంకటేశ్వరరావు, చీకట్ల నాని, అక్కల బాబీ, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, మంచెం బుజ్జి, కడలి శ్రీనివాసరావు, పిల్లా బుజ్జి, అరిగెల నరేష్, దర్శిపాటి వెంకటేశ్వరరావు, జంపన వెంకట్రాజు, ఆకేటి పల్లంరాజు, జంపన సుమన్‌వర్మ, పోలిశెట్టి తిరుమలరావు, మధుర ప్రతాప్, వంగలపూడి నరసింహమూర్తి, గుంటు పణిప్రసాద్, నల్లా ఏసు, అయితాబత్తుల రాజశేఖర్, నాగులపల్లి వెంకన్నబాబు పాల్గొన్నారు.

అల్లవరంలో

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘనవిజయం సాధించడం పట్ల మండలంలో టీడీపీ నాయకులు బాణసంచా కాల్చి హర్షాతిరేకాలతో సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబు సారథ్యంలో టీడీపీ అభ్యర్థి గెలుపు జగన్‌కు గుణపాఠమని వ్యాఖ్యానించారు. ఎంపీపీ చింతా రూప్‌సిల్లక్ష్మీగౌరి, జడ్పీటీసీ సభ్యురాలు వేగిరాజు వెంకటసత్యప్రవీణ, ఏఎంసీ చైర్మన్ గునిశెట్టి చినబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు దాట్ల గోపీరాజు, నాయకులు అల్లూరి సత్యనారాయణ రాజు, యాళ్ల కాసుబాబు, దెందుకూరి సత్తిబాబురాజు, సాధనాల వెంకట్రావు, బండిగుప్పావు సత్తిబాబు, ఆకుల లక్ష్మణరావు, చింతా శ్రీను, మొయిల గణపతి, ముత్యాల బాబీ, కంకిపాటి వీరబాబు తదితరులు హర్షం వ్యక్తం చేసినవారిలో ఉన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

అమలాపురంరూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఆత్మ చైర్మన్ లింగోలు వెంకన్న(పెదకాపు) పిలుపునిచ్చారు. సర్పంచ్ చుట్టుగుళ్ల జ్యోతి, ఎంపీటీసీ సభ్యుడు ఈతకోట సత్యవతి ఆధ్వర్యంలో జనుపల్లిలోని బాలయోగి స్టేడియంలో రోడ్లకు ఇరువైపులా సోమవారం మొక్కలు నాటారు. ఉపసర్పంచ్ వేమన బాబూరావు, మాజీ సర్పంచ్ వేమన వీరవెంకట సత్యనారాయణ, గెద్దం త్రిమూర్తులు, దేవస్థానం చైర్మన్ మారిశెట్టి తారకభూషణం, ఈతకోట నాగేశ్వరరావు, చుట్టుగుళ్ల సత్తిబాబు, పంచాయతీ కార్యదర్శి రెడ్డి శిరీష పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

గణనాథునికి ప్రత్యేక పూజలు

అల్లవరం: గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గణేష్ పందిళ్ల వద్ద నిత్య అన్నసమారాధనలతో పాటు లంబోదరునికి నిత్యపూజలు జరుగుతున్నాయి. మొగళ్లమూరి గణపతి ఆలయం వద్ద 13 రోజుల పాటు నిత్య అన్నసమారాధనలు, పూజలు నిర్వహిస్తుండగా, సోమవారం క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది. పలు గ్రామాల్లో గణపతి పందిళ్ల వద్ద నిత్య అన్నసమారాధనలు నిర్వహిస్తున్నారు. కొమరగిరిపట్నం, బెండమూర్లంక, గోడితిప్ప, అల్లవరం, బోడసకుర్రు, ఓడలరేవు, గోడి, సామంతకుర్రు తదితర గ్రామాల్లో భారీ గణనాథులకు నిత్యపూజలు జరిపారు. గణపతి ఆలయాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. దాతలు సమకూర్చిన గణపతి లడ్డూలు గణపతి విగ్రహాల వద్ద ఏర్పాటుచేశారు.



మొగళ్లమూరిలో వినాయకుడు



భారీ వాహనాల రాకపోకలతో రహదారులు అధ్వానం





గోతులు పడి అధ్వానంగా మారిన ఓడలరేవు రహదారులు

అల్లవరం: చమురు, సహజ వాయువు ఉత్పత్తుల ద్వారా ఓఎన్జీసీ, గ్యాస్ ఆథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(గెయిల్) సంస్థలకు నెలనెలా కోట్లాది రూపా యల ఆదాయం వస్తున్నా ఓడలరేవు గ్రామాభివృద్ధి మాత్రం కుంటుపడుతోంది. ఓడలరేవులో ఓఎన్జీసీ ఆన్‌షోర్ టెర్మినల్ ప్లాంటు నిర్మాణ పనుల్లో భాగంగా భారీ వాహనాల రాకపోకలు కారణంగా బెండమూర్లంక నుంచి ఓడలరేవు వెళ్లే రహదారి పెద్ద గోతులు పడి అధ్వానంగా మారింది. ఓడలరేవు ఓఎన్జీసీ రోడ్డు, ప్రధాన రహదారి పెద్ద గోతులతో చెరువుల్లా దర్శనమిస్తూ ఓఎన్జీసీ నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలిచాయి. సీఎస్ఆర్ నిధులు ఏం చేస్తున్నారని ఓడలరేవు వంటి గ్రామాభివృద్ధిని ఓఎన్జీసీ, గెయిల్ సంస్థలు పట్టించుకోవడంలేదన్న విమర్శలు న్నాయి. ఓడలరేవు గ్రామంలో రోడ్డు అడుగడుగునా గోతులతో అధ్వానంగా తయారైనా ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు ఓఎన్జీసీ సంస్థలపై ఒత్తిడి తీ సుకురాలేదన్న ఆరోపణలున్నాయి. ఓడలరేవు బీచ్ రహదారి, పంచాయతీ రహ దారి కూడా పూర్తిగా పాడైంది. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దివాకర్



మిలియన్ మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జ్ఞానాంబ

అమలాపురం రూరల్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న ప్రధాన డిమాండ్‌తో చేప ట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వాసా ఎస్ దివాకర్ పిలుపునిచ్చారు. సెప్టెంబరు 1న చేపట్టిన చలో అమరావతి మిలియన్ మార్చ్ పోస్టర్‌ను అమలాపురం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ ఆవిష్క రించారు. సీపీఎస్ విధానం వల్ల లక్షలాది మంది ఉద్యోగులు పదవీవిరమణ అనంతరం తీవ్రంగా నష్టపోతున్నారని దివాకర్ చెప్పారు. మిలియన్ మార్చ్‌తో ప్రభుత్వంలో కదలిక తీసుకురావాలని సీపీఎస్‌లో ఉన్న ఉద్యోగులకు పిలుపుని చ్చారు. కార్యక్రమంలో సీపీఎస్ ఉపాధ్యక్షుడు డీవీ సుబ్రహ్మణ్యం, గ్రామరె వెన్యూ అధికారుల సంఘం జిల్లాశాఖ అధ్యక్షుడు కల్వకొలను వెంకటరమణ(బాబు), కొప్పిశెట్టి గణేష్, శ్రీధర్, నవుండ్రు జయరాజు, వెంకటరమణ, జి.ముక్తే శ్వరరావు పాల్గొన్నారు. తొలుత రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ల్యాండ్ రెవెన్యూ వసూళ్లతోపాటు గృహని ర్మాణాల ప్రగతిపై గ్రామాలవారీగా తహసీల్దార్ జ్ఞానాంబ సమీక్షించారు.

జీఎస్టీపై అవగాహన సదస్సు

అంబాజీపేట: ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గూడ్స్ అండ్ సర్వీస్(జీఎస్టీ) చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 31న అంబాజీపేట ఎస్ఎస్ఎం(సన్ రైజ్) జూనియర్ కళాశాలలో సదస్సును ఏర్పాటు చేసినట్లు కోనసీమ వినియోగదారుల సంఘం సమాఖ్య కన్వీ నర్ అరిగెల బలరామమూర్తి తెలిపారు. ఆర్డీవో జి.గణేష్‌కుమార్, డీఎస్పీ ప్రసన్నకు మార్, సీటీవో జి.గౌరికుమారిలతో పాటు కోనసీమ వినియోగదారుల సంఘంలోని కన్వీనర్లు పాల్గొంటారని తెలిపారు.

బెంచ్ ప్రెస్ పోటీల్లో కిరణ్‌కుమార్‌కు కాంస్య పతకం

అమలాపురంటౌన్: రాజమహేంద్రవరంలోని శ్రీ గౌతమి వ్యాయామ కళా శాలలో ఉభయగోదావరి జిల్లాల స్థాయిలో నిర్వహించిన బెంచ్ ప్రెస్ చాంపియ న్‌షిప్-2017 పోటీల్లో అమలాపురం పట్టణానికి చెందిన చీకురుమిల్లి కిరణ్‌కు మార్ తృతీయస్థానం సాధించాడు. కాంస్య పతకం దక్కించుకున్నాడు. అమలా పురంలోని కుడుపూడి గోపాలకృష్ణగోఖలే వ్యాయామ కళాశాలకు చెందిన కిరణ్ కుమార్ 80 కేజీల విభాగంలో 90 కేజీల బెంచ్ ప్రెస్ చేసి తృతీయస్థానం దక్కించుకున్నాడు. వ్యాయామ కళాశాల అధినేత, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ కుడుపూడి సూర్యనారాయణరావు, యనమదల కరుణాకర్, సీహెచ్ శ్రీనివాస్, పట్నాల వెంకటరమణ, మల్లిఖార్జునరావు, రుద్రరాజు రవికుమార్ త దితరులు అభినందించారు.



కిరణ్‌కుమార్‌ను అభినందిస్తున్న సూర్యనారాయణరావు

గుడ్ల సరఫరాలో జాగ్రత్తలు తప్పనిసరి

- కాంట్రాక్టర్లు నాణ్యమైన గుడ్లను మాత్రమే అందించాలి
- మార్గదర్శకాలు జారీ

అమలాపురంరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థు లకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం అందించాలన్నది ప్రభు త్వ సంకల్పం. అందుకు అనుగుణంగా ప్రత్యేక మెనూను సైతం ప్రకటించింది. దీనిలో భాగంగా వారానికి మూడురోజు లపాటు విద్యార్థులకు కోడిగుడ్డు ఉడ కబెట్టి అందిస్తున్నారు.అయితే గుడ్లు సరఫరా చేసేవారు విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకునే విధంగా పరిస్థితి మారిపోయింది. చిన్న చిన్న కోడిగుడ్లు, కుళ్లిన కోడిగుడ్లను సైతం సరఫరా చేస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో అందిన ఫిర్యాదుల మేరకు పాఠశాల విద్యాకమిషనర్ జారీచేసిన ప్రత్యేక ఉత్తర్వులను సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖ కార్యాలయాలకు అందించారు. కోడిగుడ్ల సరఫరాలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిబంధనలు ఇలా..



గతంలో సరఫరా చేసిన చిన్నగుడ్లు

- వారంలో ప్రతి సోమ, బుధ, శుక్రవారం రోజుల్లో విద్యా ర్థులకు కోడిగుడ్డు అందించాలి. ఒకవేళ ఏదైనా సెలవు వస్తే మరు సటి రోజు ఆ గుడ్డును విద్యార్థు లకు అందించాలి.
- నిబంధనలమేరకు వారా నికి ఒక రోజు మాత్రమే కోడిగుడ్లు సరఫరా చేయాలి. రెండు లేదా మూడువారాలకు సరిపడా వి ధంగా గుడ్లు తీసుకోరాదు. అంతేకాకుండా గుడ్డు బరువు 45 గ్రాములు తగ్గినా తీసుకోరాదు.
- సరఫరా దారుడు పాడైన లేదా నిల్వ గుడ్లు ఇచ్చినచో ప్రధానోపాధ్యాయుడు వాటిని తీసుకోరాదు. అంతేకాకుండా ముందు సరఫరా చేసిన గుడ్లలో ఏమైనా పాడైనా, ఉడకబెట్టిన తర్వాత పాడైనట్టు గుర్తించినా అటువంటి గుడ్లను విద్యార్థులకు ఆహారంగా పెట్టరాదు.
- పాడైన గుడ్లు బదులుగా సరఫరా దారుడు నుంచి నాణ్య మైన గుడ్లు తీసుకోవాలి. సరఫరా దారుడు నిరాకరించినట్లయితే వెంటనే ఎంఈవో ద్వారా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సమా చారం అందించాలి.
- గుడ్లు దాచినప్పుడు గాలి తగిలేటట్లుగా ఉంచాలి. మూసి ఉంచిన అల్మారాలు, బాక్సుల్లో వాటిని నిల్వ చేయరాదు. గుడ్లు ఉడికించే ముందు వాటిని బకెట్ నీటిలో పరీక్షించి మునిగిన గుడ్లను మాత్రమే ఉపయోగించాలి. పైకి తేలిన గుడ్లను ఉడి కించరాదు.
- తీసుకున్న గుడ్లకు ప్రధానోపాధ్యాయులు రశీదుపై సంత కం చేయాలి. అప్పుడే గుడ్ల సరఫరాకు సంబంధించిన బిల్లులపై మండల విద్యాశాఖ అధికారులు సంతకాలు చేస్తారు.

చిన్న గుడ్లు సరఫరా చేస్తున్నారు: కేకేవీ నాయుడు, ప్రధానోపాధ్యాయుడు, తొండవపల్లి



సరఫరా దారుడు గుడ్లను నేరుగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులకు అందించడం లేదు. ఏదో ఒకచోట రెండుమూడువారా లకు, నెలకు సరిపడా గుడ్లను దిగుమతి చేసి వెళ్లిపోతున్నారు. కనీసం సరఫరా చేసిన గుడ్లకు ఎవిడెన్స్ కూడా తీసుకోవడంలేదు. సరఫరా చే సిన గుడ్లలో 30నుంచి 35 గ్రాముల బరువున్న అతిచిన్న గుడ్లు అందిస్తున్నారు. కుళ్లిన గుడ్లతోపాటు పాడైన గుడ్లు వచ్చేస్తు న్నాయి. మధ్యాహ్నభోజన పథకం నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

లక్ష్మీగణపతి ఆలయంలో విద్యాగణపతి వ్రతం

బిక్కవోలు: వినాయకచవితి ఉత్సవాలలో భాగంగా సోమ వారం లక్ష్మీగణపతి ఆలయంలో విద్యాగణపతి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకుడు గొల్లపల్లి వెంకటరమణశర్మ మాట్లాడుతూ విద్యార్థులు ఈ వ్రతం ఆచరించడం శ్రేయస్కరం అన్నారు. అలాగే యామన ఉమామహేశ్వరరావు, శాంతకుమారి, విజయకుమార్, నాగ లక్ష్మి దంపతులు ఆలయంలో నిర్వహించిన గణపతి హోమంలో పాల్గొన్నారు. పది మంది వేద పండితులు కార్యక్ర మాలను నిర్వహించారు.

తరలివచ్చిన భక్తులు

స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పురోహితులు స్వామివారి క్షేత్ర విశిష్టతను భక్తులకు వివరించారు.

భారీ వాహనాల రాకపోకలతో రహదారులు అధ్వానం




గోతులు పడి అధ్వానంగా మారిన ఓడలరేవు రహదారులు

అల్లవరం: చమురు, సహజ వాయువు ఉత్పత్తుల ద్వారా ఓఎన్జీసీ, గ్యాస్ ఆథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(గెయిల్) సంస్థలకు నెలనెలా కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా ఓడలరేవు గ్రామాభివృద్ధి మాత్రం కుంటుపడుతోంది. ఓడలరేవులో ఓఎన్జీసీ ఆన్‌షోర్ టెర్మినల్ ప్లాంటు నిర్మాణ పనుల్లో భాగంగా భారీ వాహనాల రాకపోకలు కారణంగా బెండమూర్లంక నుంచి ఓడలరేవు వెళ్లే రహదారి పెద్ద గోతులు పడి అధ్వానంగా మారింది. ఓడలరేవు ఓఎన్జీసీ రోడ్డు, ప్రధాన రహదారి పెద్ద గోతులతో చెరువుల్లా దర్శనమిస్తూ ఓఎన్జీసీ నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలిచాయి. సీఎస్ఆర్ నిధులు ఏం చేస్తున్నారని ఓడలరేవు వంటి గ్రామాభివృద్ధిని ఓఎన్జీసీ, గెయిల్ సంస్థలు పట్టించుకోవడంలేదన్న విమర్శలున్నాయి. ఓడలరేవు గ్రామంలో రోడ్లు అడుగడుగునా గోతులతో అధ్వానంగా తయారైనా ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు ఓఎన్జీసీ సంస్థలపై ఒత్తిడి తీసుకురాలేదన్న ఆరోపణలున్నాయి. ఓడలరేవు బీచ్ రహదారి, పంచాయతీ రహదారి కూడా పూర్తిగా పాడైంది. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దివాకర్



మిలియన్ మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జ్ఞానాంబ

అమలాపురం రూరల్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న ప్రధాన డిమాండ్‌తో చేపట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వాసా ఎస్ దివాకర్ పిలుపునిచ్చారు. సెప్టెంబరు 1న చేపట్టిన చలో అమరావతి మిలియన్ మార్చ్ పోస్టర్‌ను అమలాపురం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ ఆవిష్కరించారు. సీపీఎస్ విధానం వల్ల లక్షలాది మంది ఉద్యోగులు పదవీవిరమణ అనంతరం తీవ్రంగా నష్టపోతున్నారని దివాకర్ చెప్పారు. మిలియన్ మార్చ్‌తో ప్రభుత్వంలో కదలిక తీసుకురావాలని సీపీఎస్‌లో ఉన్న ఉద్యోగులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎస్ ఉపాధ్యక్షుడు డీవీ సుబ్రహ్మణ్యం, గ్రామరెవెన్యూ అధికారుల సంఘం జిల్లాశాఖ అధ్యక్షుడు కల్వకొలను వెంకటరమణ(బాబు), కొప్పిశెట్టి గణేష్, శ్రీధర్, నవుడ్రు జయరాజు, వెంకటరమణ, జి.ముక్తేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ల్యాండ్ రెవెన్యూ వసూళ్లతోపాటు గృహనిర్మాణాల ప్రగతిపై గ్రామాలవారీగా తహసీల్దార్ జ్ఞానాంబ సమీక్షించారు.

జీఎస్టీపై అవగాహన సదస్సు

అంబాజీపేట: ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గూడ్స్ అండ్ సర్వీస్(జీఎస్టీ) చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 31న అంబాజీపేట ఎస్ఎన్ఎం(సన్‌రైజ్) జూనియర్ కళాశాలలో సదస్సును ఏర్పాటు చేసినట్లు కోనసీమ వినియోగదారుల సంఘం సమాఖ్య కన్వీనర్ అరిగెల బలరామమూర్తి తెలిపారు. ఆర్డీవో జి.గణేష్‌కుమార్, డీఎస్పీ ప్రసన్నకుమార్ , సీటీవో జి.గ్లోరికుమారిలతో పాటు కోనసీమ వినియోగదారుల సంఘంలోని కన్వీనర్లు పాల్గొంటారని తెలిపారు.

బెంచ్ ప్రెస్ పోటీల్లో కిరణ్‌కుమార్‌కు కాంస్య పతకం



కిరణ్‌కుమార్‌ను అభినందిస్తున్న సూర్యనారాయణరావు

అమలాపురంటౌన్: రాజమహేంద్రవరంలోని శ్రీ గౌతమి వ్యాయామ కళాశాలలో ఉభయగోదావరి జిల్లాల స్థాయిలో నిర్వహించిన బెంచ్ ప్రెస్ చాంపియన్‌షిప్-2017 పోటీల్లో అమలాపురం పట్టణానికి చెందిన చీకురుమిల్లి కిరణ్‌కుమార్ తృతీయస్థానం సాధించాడు. కాంస్య పతకం దక్కించుకున్నాడు. అమలాపురంలోని కుడుపూడి గోపాలకృష్ణగోఖలే వ్యాయామ కళాశాలకు చెందిన కిరణ్‌కుమార్ 80 కేజీల విభాగంలో 90 కేజీల బెంచ్ ప్రెస్ చేసి తృతీయస్థానం దక్కించుకున్నాడు. వ్యాయామ కళాశాల అధినేత, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ కుడుపూడి సూర్యనారాయణరావు, యనమదల కరుణాకర్, సీహెచ్ శ్రీనివాస్, పట్నాల వెంకటరమణ, మల్లిఖార్జునరావు, రుద్రరాజు రవికుమార్ తదితరులు అభినందించారు.

గుడ్ల సరఫరాలో జాగ్రత్తలు తప్పనిసరి

- కాంట్రాక్టర్లు నాణ్యమైన గుడ్లను మాత్రమే అందించాలి
- మార్గదర్శకాలు జారీ



గతంలో సరఫరా చేసిన చిన్నగుడ్లు

అమలాపురంరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం అందించాలన్నది ప్రభుత్వ సంకల్పం. అందుకు అనుగుణంగా ప్రత్యేక మెనూను సైతం ప్రకటించింది. దీనిలో భాగంగా వారానికి మూడురోజులపాటు విద్యార్థులకు కోడిగుడ్డు ఉడకబెట్టి అందిస్తున్నారు.అయితే గుడ్లు సరఫరా చేసేవారు విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకునే విధంగా పరిస్థితి మారిపోయింది. చిన్న చిన్న కోడిగుడ్లు, కుళ్లిన కోడిగుడ్లను సైతం సరఫరా చేస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో అందిన ఫిర్యాదుల మేరకు పాఠశాల విద్యాకమిషనర్ జారీచేసిన ప్రత్యేక ఉత్తర్వులను సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖ కార్యాలయాలకు అందించారు. కోడిగుడ్ల సరఫరాలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిబంధనలు ఇలా..

- వారంలో ప్రతి సోమ, బుధ, శుక్రవారం రోజుల్లో విద్యార్థులకు కోడిగుడ్డు అందించాలి. ఒకవేళ ఏదైనా సెలవు వస్తే మరునటి రోజు ఆ గుడ్డును విద్యార్థులకు అందించాలి.
- నిబంధనలమేరకు వారానికి ఒక రోజు మాత్రమే కోడిగుడ్లు సరఫరా చేయాలి. రెండు లేదా మూడువారాలకు సరిపడా విధంగా గుడ్లు తీసుకోరాదు. అంతేకాకుండా గుడ్డు బరువు 45 గ్రాములు తగ్గినా తీసుకోరాదు.
- సరఫరా దారుడు పాడైన లేదా నిల్వ గుడ్లు ఇచ్చినచో ప్రధానోపాధ్యాయుడు వాటిని తీసుకోరాదు. అంతేకాకుండా ముందు సరఫరా చేసిన గుడ్లలో ఏమైనా పాడైనా, ఉడకబెట్టిన తర్వాత పాడైనట్టు గుర్తించినా అటువంటి గుడ్లను విద్యార్థులకు ఆహారంగా పెట్టరాదు.
- పాడైన గుడ్ల బదులుగా సరఫరా దారుడు నుంచి నాణ్యమైన గుడ్లు తీసుకోవాలి. సరఫరా దారుడు నిరాకరించినట్లయితే వెంటనే ఎంఈవో ద్వారా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సమాచారం అందించాలి.
- గుడ్లు దాచినప్పుడు గాలి తగిలేటట్లుగా ఉంచాలి. మూసి ఉంచిన అల్మరాలు, బాక్సుల్లో వాటిని నిల్వ చేయరాదు. గుడ్లు ఉడికించే ముందు వాటిని బకెట్ నీటిలో పరీక్షించి మునిగిన గుడ్లను మాత్రమే ఉపయోగించాలి. పైకి తేలిన గుడ్లను ఉడికించరాదు.
- తీసుకున్న గుడ్లకు ప్రధానోపాధ్యాయులు రశీదుపై సంతకం చేయాలి. అప్పుడే గుడ్ల సరఫరాకు సంబంధించిన బిల్లులపై మండల విద్యాశాఖ అధికారులు సంతకాలు చేస్తారు.

చిన్న గుడ్లు సరఫరా చేస్తున్నారు: కేకేవీ నాయుడు, ప్రధానోపాధ్యాయుడు, తాండవపల్లి



సరఫరా దారుడు గుడ్లను నేరుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించడం లేదు. ఏదో ఒకచోట రెండుమూడువారాలకు, నెలకు సరిపడా గుడ్లను దిగుమతి చేసి వెళ్లిపోతున్నారు. కనీసం సరఫరా చేసిన గుడ్లకు ఎక్విడెన్స్ కూడా తీసుకోవడంలేదు. సరఫరా చేసిన గుడ్లలో 30నుంచి 35 గ్రాముల బరువున్న అతిచిన్న గుడ్లు అందిస్తున్నారు. కుళ్లిన గుడ్లతోపాటు పాడైన గుడ్లు వచ్చేస్తున్నాయి. మధ్యాహ్నభోజన పథకం నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

లక్ష్మీగణపతి ఆలయంలో విద్యాగణపతి వ్రతం

బిక్కవోలు: వినాయకచవితి ఉత్సవాలలో భాగంగా సోమవారం లక్ష్మీగణపతి ఆలయంలో విద్యాగణపతి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకుడు గొల్లపల్లి వెంకటరమణశర్మ మాట్లాడుతూ విద్యార్థులు ఈ వ్రతం ఆచరించడం శ్రేయస్కరం అన్నారు. అలాగే యామన ఉమామహేశ్వరరావు, శాంతకుమారి, విజయకుమార్, నాగలక్ష్మి దంపతులు ఆలయంలో నిర్వహించిన గణపతి హోమంలో పాల్గొన్నారు. పది మంది వేద పండితులు కార్యక్రమాలను నిర్వహించారు.

తరలివచ్చిన భక్తులు

స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పురోహితులు స్వామివారి క్షేత్ర విశిష్టతను భక్తులకు వివరించారు.

100 మందికి భోజన సదుపాయం

రంగంపేట: శ్రీ పత్రిరాయప్ప పంతులు ధర్మసత్రం, శ్రీ బచ్చురామేశం ధర్మసత్రాలకు సంబంధించిన నిధులతో రంగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రారంభించారు. ప్రతి రోజు 100 మందికి భోజన సదుపాయాన్ని కల్పిస్తామని సత్రం సిబ్బంది తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.

నంద్యాలలో నీతి, నిజాయితీదే గెలుపు

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అనపర్తిలో టీడీపీ నాయకుల సంబరాలు



రంగంపేటలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

అనపర్తి: తెలుగుదేశం పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని విపక్షాలు చేస్తున్న విమర్శలకు వ్యతిరేకంగా నంద్యాల ప్రజలు తీర్పు ఇచ్చారని నీతి నిజాయితీలకు నంద్యాల ప్రజలు పట్టం కట్టారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మరని నంద్యాల ప్రజలు ఓటుతో తెలియజేశారని అన్నారు. కేవలం నంద్యాలలోనే కాకుండా రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందిందని ఇప్పటికైనా సత్యాన్ని తెలుసుకుని మాట్లాడాలని ఆయన వైసీపీ శ్రేణులకు హితవు పలికారు. నంద్యాల విజయం పట్ల అనపర్తిలో తెలుగు తమ్ముళ్ల సంబారాలు అంబరాన్నంటాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నాయకులు కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయోత్సవ కేక్‌ను సీహెచ్‌సీ ఛైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి కట్ చేశారు. అదే విధంగా స్థానిక దేవి చౌక్ సెంటర్ వద్ద భారీగా బాణసంచా కాల్చి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తేతలి నారాయణరెడ్డి, బెండమూరి రాజశేఖర్, షేక్ దరియాసాహేబ్, కర్రి జగన్నాథరెడ్డి, బ్రూస్‌లీ, నల్లమిల్లి వెంకటరెడ్డి, కర్రి వెంకటరెడ్డి, తాడి భీమేష్‌రెడ్డి, రాయి జాన్, సముదానపాలెపు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపు రామకృష్ణారెడ్డికి కానుక

రంగంపేట: నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుతో రంగంపేట మండలంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. జడ్పీ వైస్ ఛైర్మన్ నళినీకాంత్ ఆధ్వర్యంలో రంగంపేటలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. నంద్యాల గెలుపును ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి పుట్టినరోజు కానుకగా అందిస్తున్నామని జడ్పీ వైస్ ఛైర్మన్ నళినీకాంత్ తెలిపారు. నంద్యాల గెలుపు, ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో బాణసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ పి.నళినీకాంత్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎన్.త్రిమూర్తులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వి.సత్తిబాబు, ఉపాధ్యక్షుడు వి.గిరిబాబు, ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు విజయకుమారి, మండల యువత అధ్యక్షుడు వై.రాంబాబు, తెలుగుదేశం నాయకులు సానిపిని వెంకట్రావు, బొల్లి దొరరాజు, వడిశలేరు ఉప సర్పంచ్ చావా శ్రీనివాస్, హెచ్‌డీసీ సభ్యుడు రమణం గోవింద, స్థానిక టీడీపీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు. నంద్యాలలో ఎన్నికలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, నళినీకాంత్‌కు మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు ముళ్ళపూడి బ్రహ్మాజీ అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే సతీమణి మహాలక్ష్మి

అనపర్తి: ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన జన్మదిన వేడుకలను సోమవారం నిరాడంబరంగా జరుపుకున్నారు. పుట్టిన రోజున వేకువ జామునే ఆయన విజయవాడకు వెళ్ళి అక్కడ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో గడపడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలోనే సోమవారం తన పుట్టిన రోజును కుటుంబ సభ్యుల మధ్య జరుపుకుని విజయవాడకు వెళ్ళారు. వేకువ జామునే తల్లిదండ్రులు నల్లమిల్లి మూలారెడ్డి సత్యవతి, భార్య, మహాలక్ష్మి, కుమారుడు మనోజ్‌రెడ్డి నడుమ ఆయన పుట్టిన రోజును నిరాడంబరంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేయగా ఆయన సతీమణి మహాలక్ష్మి కేక్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి పులువురు ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జడ్పీటీసీ సభ్యుడు కర్రి ధర్మారెడ్డి, ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ మల్లిడి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కర్రి వెంకటరామారెడ్డి, డీసీ ఛైర్మన్ తాడి వెంకటరామారెడ్డి, వోగిరెడ్డి రాధాకృష్ణారెడ్డి, సముదానపాలెపు వీరన్న, షేక్ దరియా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలులో

బిక్కవోలు కరణం గారి మేడ వద్ద సోమవారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగు యువత అధ్యక్షుడు కొప్పిశెట్టి నాగప్రసాద్ కేక్ కట్‌చేసి కార్యకర్తలకు తినిపించారు. అంతకు ముందు నంద్యాలలో పార్టీ విజయం పట్ల రాజీవ్ గాంధీ సెంటర్‌లో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల ఓటర్లు భూమా గెలుపును ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి పుట్టినరోజు కానుకగా అందజేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గొర్రెల త్రిమూర్తులు, కొప్పిశెట్టి పద్మావతి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు సింగారపు రామారావు, కోడూరి శ్రీను, వైదాడి వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి శ్రీనివాస్, మేడిపూడి వీరబాబు, తోట శ్రీను, మండపాక రాఘవ, నూతంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు. కొంకుదురులో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఛైర్మన్ పడాల గంటారెడ్డి కేక్ కట్ చేసి నేతలకు అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ కొవ్వూరి వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.



బిక్కవోలు: కొంకుదురులో వేడుకలు

రంగంపేటలో

రంగంపేట: అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను వడిశలేరులో ఆళ్ళ గోవిందు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నంద్యాల ఉప ఎన్నిక విజయంలో ఎమ్మెల్యే కృషిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎంఎస్ వైస్ ఛైర్మన్ పి.వెంకట్రావు, సర్పంచ్ పి.దొరయ్య, ఎంపీటీసీ సభ్యుడు కె.సత్యనారాయణ, జగ్గంపేట మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ఎ.వెంకట్రావు, దేవస్థానం ఛైర్మన్ శ్రీధర్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మాచిన వెంకన్నదొర, ఉపాధ్యక్షుడు కె.భవన్నారాయణ, టీడీపీ నాయకులు నడిపిల్లి రాంబాబు, ఆళ్ళబాబి, పసల వజ్రరావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి ఆలయంలో ఘనంగా విద్యాగణపతి వ్రతం

- వైభవంగా గణపతి హోమం
- అన్నదానాన్ని ప్రారంభించిన ఎస్ఐ సురేష్



గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు

బిక్కవోలు: వినాయకచవితి ఉత్సవాలలో భాగంగా సోమవారం లక్ష్మీగణపతి ఆలయంలో విద్యాగణపతి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకుడు గొల్లపల్లి వెంకటరమణశర్మ మాట్లాడుతూ విద్యార్థులు ఈ వ్రతం ఆచరించడం శ్రేయస్కరం అన్నారు. అలాగే యామన ఉమామహేశ్వరరావు, శాంతకుమారి, విజయకుమార్, నాగలక్ష్మి దంపతులు ఆలయంలో నిర్వహించిన గణపతి హోమంలో పాల్గొన్నారు. పది మంది వేద పండితులు కార్యక్రమాలను నిర్వహించారు.

ఘనంగా అన్నదానం

అన్ని దానాలలో అన్నదానం మిన్న అని బిక్కవోలు ఎస్ఐ వి.సురేష్‌బాబు అన్నారు. లక్ష్మీగణపతి ఆలయం నిర్వహిస్తున్న చవితి ఉత్సవాలలో భాగంగా సోమవారం వాకచర్ల సత్యవెంకటనాగకృష్ణ, నూకరత్నం వారి సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన సతీమణితో కలసి ప్రారంభించారు. చవితి ఉత్సవాలలో ప్రతి రోజూ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీని అభినందించారు. ఈ సందర్భంగా ఐదువేల మందికి అన్నదానం చేశారు. పలువురు స్వామి వారి నైవేద్యాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాగంటి సాయిబాబారెడ్డి, ఆలయ ఈవో కె.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	లై
సత్యగౌరి	వివేకం

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఏడుగురికి జరిమానా

అనపర్తి: అనపర్తిలో ఆదివారం రాత్రి నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు అనపర్తి అడిషనల్ ఎస్ఐ రామకృష్ణ సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సోమవారం రాత్రి తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఏడుగురిపై కేసులు నమోదు చేశామన్నారు. వారిని సోమవారం అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రవేశపెట్టగా ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి బి.నిర్మల తీర్పు చెప్పినట్లు ఆయన తెలిపారు.

అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు

అమలాపురం(ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో సోమవారం సాయంత్రం నుంచి కోనసీమతో సహా వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. గత మూడురోజులుగా చెదురుమదురు జల్లులు పడుతూ వాతావరణం చల్లగా మారింది. అయితే సోమవారం సాయంత్రం నుంచి వర్షాల తీవ్రత పెరిగింది. ముఖ్యంగా వినాయక చవితి ఉత్సవ మండపాలపై వర్షాలు తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. తెలంగాణాలో పడుతున్న భారీవర్షాలు మాదిరిగా కుండపోత వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలతో అటు ఆక్వా రైతులు, ఇటు వరి రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆకట్టుకున్న 'మనసున్న మనిషి'



నాటకంలోని ఓ సన్నివేశం

బిక్కవోలు: కొంకుదురు మార్కెట్‌సెంటర్‌లో నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాలలో భాగంగా శ్రీ శారదా నవయుగ నాట్య మండలి పొలమూరు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ప్రదర్శించిన మనసున్న మనిషి నాటకం ఆద్యంతం ఆకట్టుకుంది. ప్రాణంగా బావ ప్రేమిస్తే ఆ ప్రేమను తిరస్కరించి తండ్రిని ఎదురించి ప్రియునితో వెళ్లిపోయిన యువతి ఆ తర్వాత ప్రియుని చేతిలో వంచనకు గురవ్వగా మళ్లీ ఆమెకు పునర్జన్మను ప్రసాదించి విలువల గొప్పతనాన్ని ఆమెకు తెలిసేలా చేసిన వ్యక్తి కథే మనసున్న మనిషి. ఈనాటకానికి పడాల హరినాథరెడ్డి దర్శకత్వం వహించగా, తాడి సుబ్బారెడ్డి, కర్రి రామారెడ్డి, సినీనటి ద్రాక్షారామం సరోజ, అల్లక సత్యనారాయణ, చావలి శ్రీనివాస్ తదితరులు నటించారు.

ఆంధ్రజ్యోతి

6

గోదావరి సిటీ

ఆంధ్రజ్యోతి సిటీ ప్లస్

మంగళవారం 29/8/2017



ఇక్కడ ఇంతేనా?

ఛిద్రమైన రోడ్డు.. జారి రోడ్డుపైకి వస్తున్న రివిట్‌మెంట్ రాళ్లు

ప్రమాదాలు పొంచివున్నా పట్టించుకోని వైనం



జారిన రివిట్‌మెంట్

దేవీచౌక్(రాజమహేంద్రవరం): రైల్వే స్టేషన్, ధవళేశ్వరం వైపు వెళ్లే ప్రధాన రహదారిలో ఫైర్ స్టేషన్ సమీపంలో ఉన్న రైలు వంతెన కింద రోడ్డు ఎప్పటికీ గోతులమయమేనా అనే చందంగా పరిణమించింది. ప్రతిరోజూ ఈ మార్గం గుండా వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. అయినా ఇక్కడ దుస్థితి మాత్రం అలానే ఉంటుంది. పరిష్కారం మాత్రం కావడం లేదు. వాహనదారులకు ఇక్కట్లు తప్పడం అనేది కనుచూపు మేరలో కానరావడం లేదు. కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేస్తున్నా ఇక్కడ మాత్రం ఎందుకు మార్పు తీసుకురాలేకపోతున్నారనేది వాహనదారులకు అర్థం కాని ప్రశ్నగా మారింది. రివిట్‌మెంట్ నుంచి నిరంతరం నీరు ఊరుతుంటుంది. ఎందుకు అలా జరుగుతుందనే విషయం ఇప్పటివరకూ సమాధానం దొరకని ప్రశ్నగానే ఉండిపోయింది. ఎప్పుడూ నీరు నిలిచిపోయి ఉండడంతో అప్రోచ్ రోడ్ కూడా ఛిద్రమైంది. దీనికితోడు పక్కన రివిట్‌మెంట్ ధ్వంసమై పెద్ద బండ రాళ్లు జారిపోయి రోడ్డుపైకి వస్తున్నాయి. వీటిని తప్పించబోయి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అసలే ఇక్కడ నిత్యం చిత్తడిగా ఉంటుంది. వర్షాలు పడడంతో మరింత నీరు నిలిచిపోయింది. ఆ నీటి కింద ఉన్న రాళ్లు గుర్తించడానికి సాధ్యం కావడం లేదు. రాత్రివేళల్లో మరింత కష్టంగా ఉంటుంది. ఫుట్‌పాత్‌పై కూడా ఈ రాళ్లు ఉండడంతో ద్విచక్ర వాహనదారులు వాటి మధ్యలోంచి ప్రమాదభరితంగా వెళ్తున్నారు. రివిట్‌మెంట్ మరింతగా ధ్వంసానికి గురై మరిన్ని రాళ్లు రోడ్డుపైకి వచ్చే అవకాశం లేకపోలేదు. ఇంతటి ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ యంత్రాంగానికి కానరాకపోవడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



రివిట్‌మెంట్ రాళ్ల మధ్య నుంచి ప్రమాదభరితంగా వస్తున్న బైక్

3న జాంపేట బ్యాంక్ మహాజన సభ

గోదావరి సిటీ: ది జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 108వ సాధారణ మహాసభ సెప్టెంబర్ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఎస్‌కేవీటీ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో జరుగుతుందని చైర్మన్ బొమ్మనరాజ్‌కుమార్ తెలిపారు. ఈ సభకు ఏ తరగతి సభ్యులు గుర్తింపు కార్డులతో హాజరుకావాలన్నారు. బ్యాంక్ పరిపాలనా నివేదిక లాభనష్టాలపై చర్చ జరుగుతుందన్నారు. వైస్‌చైర్మన్ జామిశెట్టి గాంధీ ఇన్‌చార్జి సెక్రటరీ భరణి కుమార్ సమక్షంలో మహాజన సభ విజయవంతం చేయాలని కోరారు.

మద్యం షాపు వద్దంటూ వినతి

రాజమహేంద్రవరం అర్బన్: స్థానిక గోరక్షణపేటలో అల్లూరి సీతారామరాజు విగ్రహం సమీపంలో మద్యంషాపు వద్దని కోరుతూ అఖిలభారత ప్రజాతంత్రమహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ విజయ రామరాజుకు వినతిపత్రం అందజేశారు. ఐద్వా రాష్ట్రనాయకులు టి సావిత్రి, డివిజన్ నాయకులు అన్నపూర్ణ, అనంతలక్ష్మి, జ్యోతి, లీలా, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ప్రమాదమా? ఆత్మహత్యా?

యువకుడి మృతిపై సందేహం

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ప్రధాన రైల్వేస్టేషన్ రైల్వే కల్యాణ మండపం సమీపంలో ఐదో ట్రాక్‌పై ఆదివారం ఉదయం లభ్యమైన యువకుడి మృతదేహం విషయంలో ప్రమాదమా? లేక ఆత్మహత్యా? అనే సందేహం నెలకొంది. కొన్ని ఏళ్లుగా పోటీ పరీక్షలు రాస్తున్నప్పటికీ విజయం సాధించక నిరుత్సాహంతో ప్రాణాలు తీసుకున్నాడా.. ప్రమాదవశాత్తూ రైలు ప్రమాదానికి గురయ్యాడా.. అనేది సందిగ్ధంగా మారింది. సోమవారం ప్రభుత్వాసుపత్రిలో శవ పరీక్ష నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని సంబంధీకులకు అప్పగించారు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి ఆసరాగా ఉంటాడనుకున్న కొడుకు మృతి చెందడంపై తండ్రి విలపించిన తీరు అక్కడి వారిని కలచివేసింది.

జీఆర్‌పీ పోలీసుల కథనం ప్రకారం.. రైల్వే సిబ్బంది సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అతడివద్ద శనివారం రాత్రి 12.10 గంటలకు ప్రధాన ద్వారం వద్ద ఉన్న టికెట్ కౌంటర్‌లో తీసుకున్న ప్లాట్‌ఫాం టికెట్ ఉందన్నారు. కోచింగ్ తీసుకుంటున్న ఇనిస్టిట్యూట్‌కు సంబంధించిన టీ-షర్ట్ ధరించి ఉన్నాడని, ఆ దిశగా వివరాలు సేకరించగా.. మృతుడు శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం రేగులపాడు గ్రామానికి చెందిన అంబటి యుగంధర్(27) ప్రభుత్వ ఉద్యోగానికి పోటీ పరీక్షలకు ఆర్.కె.స్టడీ సెంటర్‌లో ఆరేళ్లుగా కోచింగ్ తీసుకుంటూ ఆ ఇనిస్టిట్యూట్‌లోనే చిన్న ఉద్యోగం చేస్తూ దగ్గరలోనే నివాసం ఉంటున్నట్లు తెలిసిందన్నారు. ఇన్నాళ్లుగా ఉద్యోగం రాలేదన్న నిరాశతో ఆత్మహత్య చేసుకున్నాడా.. లేక ప్రమాదవశాత్తూ రైలు కింద పడి మృతిచెందాడా అనే విషయం తేలాల్సి ఉందంటున్నారు పోలీసులు.

● రెండు కోణాల్లో దర్యాప్తు చేస్తాం.. టి.శ్రీనివాసరెడ్డి, జీఆర్‌పీ సీఐ, రాజమహేంద్రవరం

సంఘటనా స్థలంలో మృతదేహం ఉన్న తీరును చూస్తే ఆత్మహత్యగా ఉన్నప్పటికీ, అదే నిజమైతే ప్లాట్‌ఫాం టికెట్ తీసుకోవాల్సిన అవసరం ఏముంటుంది. స్నేహితులను స్టేషన్‌కు దింపడానికి వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో ఆగి ఉన్న గూడ్స్ రైలును ఇటు నుంచి అటు దాటే సమయంలో అది కదిలి ప్రమాదం జరిగిందా అనే సందేహం కూడా లేకపోలేదు. అందువల్ల రెండు కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నాం. శవ పరీక్ష నివేదిక రావాల్సి ఉంది.

● ఎప్పుడూ సరదాగా ఉంటాడు: పి.వీరాస్వామి, రూంమేట్

కొంతకాలంగా యుగంధర్ తెలుసు. అందరితో నవ్వుతూ సరదాగా ఉంటాడు. రాత్రి 11.30 గంటలకు స్నేహితుడిని కలవాలని రైల్వేస్టేషన్‌కు వెళ్తున్నానని చెప్పాడు. త్వరలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ పరీక్షలు ఉన్నాయి. ఐటీఐ చదివిన తాను ఎలాగైనా రైల్వే ఉద్యోగం సాధించాలనేవాడు. కొద్దిగా వినికిడి సమస్య ఉన్నట్టు అనుమానం. ఇంటివద్ద భారం కాకూడదని ఇక్కడే చిన్న ఉద్యోగం చేసుకుంటూ ఉంటున్నాడు. ఎప్పుడూ ఒత్తిడిగా ఉన్నట్లు కనబడలేదు. హఠాత్తుగా మృతి చెందడం కలిచివేస్తుంది.

● ఉద్యోగం సాధించి పోషిస్తాడనుకుంటే..: ఎ.అసిరి నాయుడు, తండ్రి

తొమ్మిదేళ్ల క్రితమే నా భార్య వరలక్ష్మీ చనిపోయింది. ఊర్లో ఉన్న అతి కొద్ది భూమిని సాగు చేసుకుంటూ బ్రతుకుతున్నాం. ప్రభుత్వ ఉద్యోగం కోసం కోచింగ్‌కు ఇక్కడకు వచ్చాడు. మంచి ఉద్యోగం సంపాదించి అక్క పెళ్ళి చేస్తాడనుకున్నా. ఇంతలో ఇలా జరిగింది.







వాన.. వాన..!

నగరంలో జోరున వర్షం.. ప్రజల ఇక్కట్లు









మోరంపూడి గణేష్‌నగర్ ఆనంద సాయిసదన్ అపార్టుమెంట్‌లో వినాయక చవితి వేడుకలకు హాజరైన భక్తులు

కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు


1
పేరాబత్తుల లోవబాబు (టీడీపీ) వాసిరెడ్డి సూరిబాబు (వైసీపీ)


2
కాళా సత్తిబాబు (టీడీపీ) సంగిశెట్టి జాహ్నవి (వైసీపీ)


3
గుత్తుల అచ్చియమ్మ (టీడీపీ) గుర్రాల స్టీఫెన్ (వైసీపీ)


4
తోట నాగలక్ష్మి (బీజేపీ) పలకా సూర్యకుమారి (వైసీపీ)


5
నల్లబిల్లి సుజాత (బీజేపీ) కె.సరోజ (వైసీపీ)


6
బండి సత్యనారాయణ (టీడీపీ) అమలదాసు చిరంజీవి (వైసీపీ)


7
అంబటి క్రాంతి (టీడీపీ) ఎన్.భ్రమరాంబ (వైసీపీ)


8
అడ్డూరి వరలక్ష్మి (టీడీపీ) చిట్నీడి సత్యవతి (వైసీపీ)


9
యెనిమిరెడ్డి మాలకొండయ్య (బీజేపీ) కంపర రమేష్ (వైసీపీ)


10
మోసా దానమ్మ (టీడీపీ) దాసరి సూర్యనారాయణమ్మ (వైసీపీ)


11
గద్దేపల్లి దానమ్మ (టీడీపీ) మెర్ల వరలక్ష్మి (వైసీపీ)


12
తుమ్మల సునీత (టీడీపీ) బొందిరెడ్డి పుష్ప (వైసీపీ)


13
వొమ్మి బాలాజీ (టీడీపీ) ఎండీ అస్గర్ (వైసీపీ)


14
వనమాడి ఉమాశంకర్ (టీడీపీ) అంకాడి సత్తిబాబు (వైసీపీ)


15
అరదాడి శివ (టీడీపీ) పినపోతు సూరిబాబు (వైసీపీ)


16
మల్లాడి గంగాధర్ (టీడీపీ) పేర్ల జోగారావు (వైసీపీ)



సర్పవరం కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి.
సంబరాల్లో భాగంగా డప్పు కొడుతున్న తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తిబాబు

అభివృద్ధి పనులతోనే నంద్యాలలో విజయం

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ ఘన విజయం సాధించడంతో కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. సర్పవరం జంక్షన్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే అనంతలక్ష్మి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచారు. అనంతరం తీన్‌మార్ డప్పుల ప్రదర్శనను వారు తిలకించారు. 3వ డివిజన్‌లో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ చేసిన అభివృద్ధి పనులే నంద్యాలలో విజయానికి కారణమయ్యాయని తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీపీ పుల్ల సుధాచందు, జడ్పీటీసీ సభ్యురాలు సత్యవతీచలపతి, టీడీపీ నాయకులు దాయన రాంప్రసాద్, బొల్ల వెంకటకృష్ణమోహన్, తాతపూడి రామకృష్ణ, అజయ్‌కుమార్, గుత్తుల అచ్చియమ్మ, కర్రి వెంకటాజు, రాయుడు అనిల్, పిల్లి రాధాకృష్ణ, తాతబాబు, గణపతి తదితరులు పాల్గొన్నారు.


3వ డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి


ఆదిత్యలో 'లుమినాన్స్' గోడపత్రిక ఆవిష్కరణ

ప్రతాప్‌నగర్ (కాకినాడ): స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో లుమినాన్స్ -2017 గోడపత్రికను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. బీబీఏ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇది దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల సమన్వయకర్త బీఈవీఎల్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల కోడ్ ఉల్లంఘన

ఓటర్లకు స్లిప్పుల పంపిణీ ముసుగులో విస్తృత ప్రచారం


31వ డివిజన్‌లో ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేస్తున్న దృశ్యం

డెయిరీఫారం సెంటర్ (కరప): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు. వాస్తవానికి ఆదివారం సాయంత్రమే ప్రచార ఘట్టం ముగిసినా అభ్యర్థులు మాత్రం ప్రచారాన్ని కొనసాగించారు. సోమవారం ఓటర్లకు స్లిప్పులు పంపిణీచేసే నెపంతో తమ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. పనిలో పనిగా ఓటర్లకు మద్యం, డబ్బులు పంపిణీని యథేచ్ఛగా కొనసాగించారు. కాగా తమ ఓట్లు గల్లంతయ్యాయంటూ పలు డివిజన్లలో ఓటర్లు ఆందోళనవ్యక్తం చేశారు. తమ ఓట్లు ఏ డివిజన్‌లో ఉన్నాయో తెలియక తికమకపడ్డారు. వారికి కనీస సమాచారం ఇచ్చేవారు లేకపోవడంతో గందరగోళం నెలకొంది.

పోలింగ్ విధుల్లో మునిసిపల్ ఇంజనీర్లు

కాకినాడ అర్బన్ (సామర్లకోట): కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు ఉపాధ్యాయులతో పాటు మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను సైతం నియమించారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహించడం మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులకు పూర్తిగా కొత్త అయినప్పటికీ అందుకు సంబంధించి శిక్షణ ఇవ్వడంతో ఎటువంటి సమస్యలు తలెత్తవని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మండల మేజిస్ట్రేట్లుగా వ్యవహరిస్తున్న తహసీల్దార్లు, ఎంపీడీవోలు సైతం సేవలు నగరపాలక సంస్థ ఎన్నికలకు వినియోగించడంతో అసలు ఏ చిన్నపాటి లోపం తలెత్తదనే ధీమాను ఎన్నికల నిర్వహణ పర్యవేక్షిస్తున్న అధికారులు పేర్కొంటున్నారు.

కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు

17


చోడిపల్లి సత్య ప్రసాద్ (టీడీపీ)


ఏవీవీ సత్య విజయ్ (వైసీపీ)

18


చవ్వాకుల రాంబాబు (టీడీపీ)


కోనాడ సత్యనారాయణ (వైసీపీ)

19


పలివెల రవి అనంతకుమార్ (టీడీపీ)


సిద్దాంతపు రాజు (వైసీపీ)

20


కొప్పనాతి నాగ సత్యనారాయణ (టీడీపీ)


పెసంగి మోహన్ (వైసీపీ)

21


సుల్తానా బేగం (టీడీపీ)


బుర్రా విజయకుమారి (వైసీపీ)

22


వనమాడి శివప్రసాద్ (టీడీపీ)


మల్లా కిషోర్ (వైసీపీ)

23


గుత్తుల జగదాంబ (టీడీపీ)


మీసాల శ్రీదేవి (వైసీపీ)

24


దోకుబుర్ర భద్రం (టీడీపీ)


మీసాల ఉదయకుమార్ (వైసీపీ)

25


కామాడి సీత (టీడీపీ)


బత్తిన చినతల్లి (వైసీపీ)

26


సంగాని నందం (టీడీపీ)


మచ్చా లోకేష్ వర్మ (వైసీపీ)

27


రాజాన మంగారత్నం (టీడీపీ)


వాడపల్లి వెంకటరమణమ్మ (వైసీపీ)

28


సుంకర పావని (టీడీపీ)


వాసిరెడ్డి వరలక్ష్మి (వైసీపీ)

29


చిట్నీడి శ్రీనివాస్ (బీజేపీ)


సిరియాల చంద్రరావు (వైసీపీ)

30


బాదం బాలకృష్ణ (టీడీపీ)


రాగిరెడ్డి దీపిక (వైసీపీ)

31


బంగారు సూర్యావతి (టీడీపీ)


బంగారు ఆదిలక్ష్మి (వైసీపీ)

32


రిక్కా లక్ష్మి (టీడీపీ)


రోకళ్ల సత్యనారాయణ (వైసీపీ)


ఉంగుటూరు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు కేక్ తినిపిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి

నంద్యాల ఉప ఎన్నికలో విజయంతో

టీడీపీ నేతల సంబరాలు

కాకినాడ సిటీ:
నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించడంతో కాకినాడలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు ఆధ్వర్యంలో స్వీట్లు పంచారు. అంతకు ముందు టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్, లోక్‌సభ దివంగత స్పీకర్ జీఎంసీ బాలయోగి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నంద్యాల విజయంతో మంగళవారం జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా విజయం తమదేనన్న ధీమాతో టీడీపీ శ్రేణులు ఉన్నారు. ప్రసార మాధ్యమాల ద్వారా మీడియా గదిలో టీడీపీ మోనటరింగ్ కమిటీ సభ్యులు, రాజమహేంద్రవరం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ నంద్యాల వార్తలను తిలకించారు. మరో పక్క కార్పొరేషన్ ఎన్నికలకు సెమీ కంట్రోల్ రూమ్‌గా వినియోగిస్తున్న కార్యాలయ గదిలో నేతలు పెందుర్తి వెంకటేష్, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా, పార్టీ కార్యాలయ కార్యదర్శి మందాల గంగ సూర్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి పర్వత సురేష్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కటకంశెట్టి బాబీ విక్టరీ గుర్తు చూపిస్తూ ఆనందం పంచుకున్నారు. అనంతరం కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. కాకినాడ రూరల్ మండలం తూరంగి పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో మందుగుండు సామగ్రి పేల్చి స్వీట్లు పంచారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంబరాలు జరుపుకున్నారు. 34వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జిలు అయిన ఉంగుటూరు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీఎంఎస్ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి కూడా కేక్ కట్ చేసి విజయోత్సవాలు జరుపుకున్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించడం పట్ల కాకినాడ ఎంపీ తోట నరసింహం హర్షం వ్యక్తం చేశారు. కాకినాడలో కూడా గెలుస్తామన్నారు.

రూరల్ పరిధిలో పోలింగ్ కేంద్రాలివే

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలో గల కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించిన 1,2,3,47,49,50 డివిజన్ల పోలింగ్ కేంద్రాల వివరాలు. 1వ డివిజన్‌కు రమణయ్యపేట నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో మొత్తం 4,608 మంది ఓటు వేయనున్నారు. 2వ డివిజన్‌లో ఐదు పోలింగ్ కేంద్రాలకు గాను రెండింటిని ఆర్టీవో ఆఫీస్ రోడ్డులో గల సుజల భవన్‌లో, మూడింటిని జేఎన్టీయూకే ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. మొత్తం 5,812 మంది ఓటు వేయనున్నారు. 3వ డివిజన్‌లో ఐదు పోలింగ్ కేంద్రాలకు గాను మూడింటిని గొడారిగుంటలోని మదర్‌థెరిస్సా నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో, రెండింటిని శంతనపురికాలనీలో గల ముళ్ళపూడి వెంకటరావు మెమోరియల్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో 5,895 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 47వ డివిజన్‌కు సంబంధించి ఐదు కేంద్రాలను ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో ఏర్పాటు చేయగా 4,388 మంది ఓటు వేయనున్నారు. 49వ డివిజన్‌లో 8,062 మంది ఓటు వేసేందుకు విద్యుత్‌నగర్‌లోని ఐడియల్ కళాశాలలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 50వ డివిజన్‌లోని గైగోలుపాడు ఎస్ఆర్‌పీకేఎం నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 4,518 మంది ఓటు వేయనున్నారు.

● సినిమా గైడ్

ఆనంద్	అర్జున్‌రెడ్డి
అంజని	ఆనందో బ్రహ్మ
గీత్	జంటిల్‌మెన్ (హిందీ)
సంగీత్	లై
దేవీస్క్రీన్ 1	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్ 2	ఫిదా
దేవీస్క్రీన్ 3	వివేకం
శ్రీప్రియ	వీఐపీ-2
పద్మప్రియ	వివేకం
సీ1	జయ జానకి నాయక
సీ2	జయ జానకి నాయక
మయూరి	వీఐపీ-2
సత్యగౌరి	గౌతమ్‌నంద
తిరుమల	అర్జున్‌రెడ్డి
వీర్‌కమల్	జయ జానకి నాయక
లక్ష్మి	వివేకం



కొంగోడులో విద్యార్థుల సరస్వతీ పూజ

కరప: కొంగోడు రామాలయంలో సోమవారం విద్యార్థులు సరస్వతీ పూజ నిర్వహించారు. రామాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడి ప్రతిమ ముందు ఆశీనులైన విద్యార్థులు వేదమంత్రాల నడుమ సరస్వతీ పూజ చేశారు. విద్యార్థులందరికీ మంచి విద్యాబుద్ధులు ఇవ్వాలని, జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని వేదపండితులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ వింత అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు ఆట్ల గోవిందరాజు పాల్గొన్నారు.





కొవ్వాడ నుంచి రేపూరు వెళ్లే ప్రధాన రహదారిలో కల్వర్టు నిర్మాణానికి రోడ్డును తవ్వి వదిలేసిన దృశ్యం

కల్వర్టు కోసం రోడ్డు తవ్వేశారు

కొవ్వాడ (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ నుంచి రేపూరు వెళ్లే ప్రధాన రహదారిలో ఎస్సీపేట సమీపంలో రోడ్డును కల్వర్టు నిర్మాణం కోసం అడ్డంగా తవ్వేసి వదిలేశారు. గత 25 రోజులుగా పనులు చేపట్టకుండా వదిలివేయడంతో ఈ నిర్మాణాన్ని కాంట్రాక్టరు ఎప్పుడు పూర్తి చేస్తారో తెలియట్లేదని కొవ్వాడ, రేపూరు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా వున్నాయి... రూ.10 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో డ్రైన్, కల్వర్టు నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కల్వర్టు పనులు ప్రారంభించలేదని కాంట్రాక్టరును అడిగితే రేపు, ఎల్లుండి అంటూ కాలయాపన చేస్తున్నాడని స్థానికులు వాపోయారు. నిర్మాణం ప్రారంభించకపోవడంతో రేపూరు, కొవ్వాడ గ్రామాల ప్రజలతో పాటు రేపూరులోని 116 అడుగుల విరాట్‌సాయిని దర్శించుకోవడానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే అనేక మంది భక్తులు ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా రోడ్డును తవ్వినచోట ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేసిన అనంతరం కల్వర్టు పనులు చేపడితే బాగుంటుందని, ప్రణాళిక లేకుండా చేపట్టడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఈ కాంట్రాక్టరుకి పనులు ప్రారంభించడం ఇష్టం లేకపోతే వేరొక కాంట్రాక్టరుకి అప్పగించాలని స్థానికులు కోరుతున్నారు.

కరపలో టీడీపీ నేతల సంబరాలు



టీడీపీ సంబరాల్లో పాల్గొన్న బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనందసూర్య

కరప: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికలో టీడీపీ భారీ మెజారిటీతో విజయకేతనం ఎగురవేయడంతో కరపలో ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య తన బృందంతో కరప విచ్చేసి సంబరాల్లో పాల్గొన్నారు. వాహనదారులు, బస్సు ప్రయాణికులకు ఆయన స్వయంగా మిఠాయిలు పంచారు. భారీగా బాణసంచా కాల్చి విజయోత్సవం చేసుకున్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ కాకినాడ రూరల్ కో-ఆర్డినేటర్ డీహెచ్‌వీ సాంబశివరావు, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, నాయకులు మద్దూరి స్వామి, పేపకాయల సత్తిబాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ పీఆర్వో ఈమని సూర్యనారాయణ, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు సోమసుందరం తదితరులు పాల్గొన్నారు.

మరమరాల వినాయకుడు

కరప: గాజులవారి వీధి గణేష్ మండపంలో ఏర్పాటుచేసిన మరమరాల వినాయకుడు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాడు. కమిటీ పెద్దలు 15 రోజులు కష్టపడి మరమరాలతో వినాయక ప్రతిమను తయారు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

తునిరూరల్: తేటగుంటలో శివారు చెరువుగట్టు సమీపంలో లిక్కర్‌షాపు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. అధికారులు అటువైపుగా వస్తున్నారన్న సమాచారంతో నిర్వాహకులు పరారయ్యారు. దీంతో చుట్టుపక్కల క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టిన అధికారులు మద్యం విక్రయాలు జరిగితే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	వివేకం
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	రారండోయ్ వేడుక చూద్దాం

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రతాప్‌నగర్ (రమణయ్యపేట): మంగళవారం జరిగే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని గొడారిగుంట ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి సీతాపతి తెలిపారు. కార్పొరేషన్‌కు చెందిన 1, 2, 3, 47, 50 డివిజన్ల ఎన్నికల సిబ్బంది సోమవారం సాయంత్రం ఐదు గంటలకే ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. గొడారిగుంట ఓటర్లకు రమణయ్యపేట, సుజల భవన్, జేఎన్టీయూలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు.



గొడారిగుంటలోని 3వ డివిజన్ పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల పహారా

యానాం సమాచారం





మూషిక వాహనంపై ఊరేగుతున్న పిల్లయ్యార్ స్వామి

పిల్లయ్యార్ స్వామికి ప్రత్యేక పూజలు



యానాం: గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పిల్లయ్యార్ స్వామి (లక్ష్మీగణపతి) ఆలయంలో సోమవారం ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. సాయంత్రం కోలవెన్ను సత్యరుషి ఉత్సవదారులుగా ఉన్న మూషిక వాహనంపై స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్, కోశాధికారి కాదా వెంకటేశ్వరరావు, ఆకుల నాగేశ్వరరావు, సత్యరుషి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ఐ జాతీయ పోటీలకు
యానాం నుంచి 34 మంది ఎంపిక

యానాం:

పుదుచ్చేరిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) పోటీలకు నిర్వహించిన ఎంపికల్లో యానాంకు చెందిన 34 మంది క్రీడాకారులు విశేష ప్రతిభ కనబర్చినట్టు యానాం జోన్ కార్యదర్శి ఐవీకే మోహన్ తెలిపారు. అథ్లెటిక్స్‌కు బాలబాలికలు ఏడుగురు, బాస్కెట్‌బాల్‌కు నలుగురు, బాల్‌బ్యాడ్మింటన్‌కు ముగ్గురు, ఫుట్‌బాల్‌కు ఇద్దరు, కబడ్డీకి నలుగురు, ఖోఖో ఇద్దరు, స్విమ్మింగ్ ముగ్గురు, వాలీబాల్ నలుగురు, క్యారెమ్స్‌కు ఇద్దరితో పాటు బ్యాడ్మింటన్, క్రికెట్, హాకీలకు ఒక్కొక్కరు చొప్పున ఎంపి కయ్యారు. త్వరలో జరగనున్న ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో వీరు ప్రాతినిధ్యం వహిస్తారు. ఎంపికైన విద్యార్థులను, ఆయా పాఠశాలల వ్యాయామోపాధ్యాయులను పుదుచ్చేరి ఆరోగ్య, క్రీడల శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అభినందించారు.

పుదుచ్చేరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
కేంద్రానికి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ సిఫారసు

యానాం:

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ కేంద్రానికి సిఫారసు చేశారు. దీనిపై క్షేత్ర స్థాయి పరిశీలన చేయడానికి కేంద్రం విశ్రాంత ఐఏఎస్ అధికారి మీనాక్షీసుందరాన్ని పంపింది. గ్రామాల్లో విస్తృతం గా పర్యటించిన ఆయన గ్రామ పంచాయతీ పెద్దల అభిప్రాయాలు తీసుకున్నారు. ఎన్నికలను అత్యవసరంగా నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని బేడీకి నివేదిక ఇచ్చారు. పంచాయతీల్లో పాలన లేక పారిశుధ్యం క్షీణించిందని, సమస్యలను తెలియజేయడానికి కూడా తగిన వ్యవస్థ లేకుండా పోయిందని పేర్కొన్నారు. రాజ్‌నివాస్‌లో బేడీ అధికారులతో సమావేశం నిర్వహించి చర్చించారు. దీంతో త్వరలో కేంద్రం నుంచి స్పష్టమైన ఆదేశాలు రానున్నట్టు సమాచారం.

30, 31 తేదీల్లో ఇంజనీరింగ్ తుది విడత కౌన్సెలింగ్

యానాం: పుదుచ్చేరిలోని సెంట్రలైజ్డ్ అడ్మిషన్ కమిటీ (సెంటాక్) ద్వారా ప్రభుత్వ కోటాలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 30, 31 తేదీల్లో తుది విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు సెంటాక్ కో-ఆర్డినేటర్ పీటీ రుద్రగౌడ తెలిపారు. 30న 2072 మందికి, 31న 2287 మంది విద్యారులకు కౌన్సెలింగ్ జరుగుతుందని చెప్పారు.

నవోదయకు ఆలమూరు విద్యార్థి ఎంపిక



ఆలమూరు: ప్రవేశపరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నవోదయకు తమ విద్యార్థి ఎంపికయినట్టు స్థానిక శ్రీసద్గురు స్కూల్ డైరెక్టర్ ఎం.రాఘవేంద్ర సోమవారం తెలిపారు. పినపళ్లకు చెందిన సలాది వీరదుర్గా గంగాచరణ్ నవోదయ ప్రవేశపరీక్షలో మండలం నుంచి ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎంఈవో ఐ.రాజేశ్వరరావు, స్కూల్ డైరెక్టర్లు ఎం.రాఘవేంద్ర, ఎస్.రఘురామ్‌గణేష్ అభినందిచారు.



ఆలమూరులో ఆనందోత్సవాలు



ఆత్రేయపురంలో టీడీపీ నేతల సంబరాలు



కొత్తపేటలో ఎన్టీఆర్‌కు నివాళులు



రావులపాలెం టీడీపీ కార్యాలయంలో సంబరాలు

టీడీపీ విజయంపై సంబరాలు

ఆలమూరు: నంద్యాలలో టీడీపీ విజయం పట్ల ఆలమూరులో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి విజయంతో మండలంలో పలు చోట్ల టీడీపీ నాయకులు బాణాసంచాకాల్చి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలమూరు మెయిన్‌రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ మండల అధ్యక్షుడు సిద్దిరెడ్డి వెంకన్న, నాయకులు వంటిపల్లి సతీష్, ఈదల రాంబాబు, రామానుజుల శేషగిరి రావు, కడియాల శ్రీను, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పూల మాలలు వేశారు. అలాగే మడికిలో ఎంపీపీ కొత్తపల్లి ధన లక్ష్మి, చెముడులంకలో నాగిరెడ్డి వెంకటరత్నం అధ్వర్యంలో టీడీపీ విజయోత్సవం జరిగింది.

ఆత్రేయపురంలో..

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అఖండ విజయం సాధించడంపై టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. సోమవారం ఆత్రేయపురంలో ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, మండలశాఖ అధ్యక్షుడు ముళ్లపూడి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న చంద్రరాజు తదితరుల ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు సమావేశం నిర్వహించి వేడుకలు నిర్వహించుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ కుదప కృష్ణమూర్తి, మండలపరిషత్ ఉపాధ్యక్షుడు మద్దూరి సుబ్బారావు, కనుమూరి ఆనందరాజు, దొడ్డపనేని త్రినాథ్, కోట రజిని, పాళింగి రవిచంద్ర, మద్ది సూరిబాబు తదితరులు సంబరాల్లో పాల్గొన్నారు.

కొత్తపేటలో..

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించడంపై టీడీపీ నేతలు విజయోత్సవం జరుపుకున్నారు. ఈసందర్భంగా పాతబస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ టీడీపీ అధ్యక్షుడు గుబ్బల మూర్తి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ధర్నాల రామకృష్ణ, సమన్వయకమిటీ సభ్యులు మిద్దే ఆదినారాయణ, ముత్యాల బాబ్జీ, బీర ఇస్సాక్, యల్లమిల్లి జగన్మోహన్, చోడపనీడి బాబు, కోట్ల ప్రభాకర విశ్వేశ్వరరావు, రాయుడు శేఖర్, సలాది వెంకటేశ్వరరావు, బొంతు గౌరీశంకర్, అన్యం మునీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు చెంపపెట్టు అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు పేర్కొన్నారు.

రావులపాలెం రూరల్‌లో..

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘనవిజయం సాధించినందుకు టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల నాయకులు కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, మండలపరిషత్ ప్రతిపక్షనేత కుడుపూడి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కొవ్వూరి జగన్నాథరెడ్డి, ఆత్మాకమిటీ చైర్మన్ జక్కంపూడి వెంకటస్వామి, టీడీపీ నాయకులు సయ్యపురాజు జనార్దనరాజు, కాసురెడ్డి, సిద్ధిరెడ్డి శ్రీను, శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి, పున్నపు భూరయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



బాధితులకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

ఆలమూరు: మండలంలోని చెముడులంకలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులకు కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆర్థిక సాయం అందించారు. సోమవారం బాధితులను పరామర్శించి అగ్నిబాధితులు నాగిరెడ్డి మల్లయ్య, పీతా రామయ్యలకు ఆయన రూ.25వేలు, చల్లా ప్రభాకరరావు రూ.పది వేలు అందించారు. ఈ కార్యక్రమంలో తమ్మన శ్రీనివాస్, చల్లా నానాజీ, వెంకట్రామయ్య తదితర్లు పాల్గొన్నారు.

గృహనిర్బంధంలో ముద్రగడ అనుచరుడు



ఆలమూరులో ప్రభాకరరావును నిర్బంధించిన పోలీసులు

ఆలమూరు: మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావును సోమవారం తన స్వగృహంలో పోలీసులు నిర్బంధించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు కాపు నాయకులు ఆయనను కలసి మద్దతు తెలిపారు.

కొత్తపేటలో.. ముద్రగడ పద్మనాభం ఆదివారం పాదయాత్రను ప్రారంభించి అలజడి సృష్టించిన నేపథ్యంలో సోమవారం ఆయా కాపునేతలను హౌస్ అరెస్టు చేశారు. వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. కాపు నాయకులు బండారు సత్తిరాజు, ముత్యాల వీరభద్రరావు, సలాది చిన్ని, చీకట్ల ప్రసాద్, పాయసం సతీష్, సలాది బ్రహ్మాజీరావు, పెదపూడి బాపిరాజు తదితరులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	**అర్జున్ రెడ్డి**
అక్షర-2	**వివేకం**
పద్మశ్రీ	**జయ జానకి నాయక**
వెంకటేశ్వర	**నేనే రాజు నేనే మంత్రి**

మహిళలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి



సభలో మాట్లాడుతున్న డాక్టర్ సుమలత

కొత్త పేట: మహిళలు వ్యక్తిగత ఆరోగ్యానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ మెంటే సుమలత సూచించారు. విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సమానత్వ దినోత్సవం సోమవారం జరిగింది. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ ఎం.పద్మజ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సుమలత మాట్లాడుతూ ప్రపంచంలో ఇన్ని కోట్ల జనాభాను కనిపెంచిన ఘనత స్త్రీమూర్తికే దక్కుతుందన్నారు. స్త్రీలు అన్ని విషయాల్లోను పురుషులతో సమానమేనన్నారు. అయితే వారి ఆరోగ్యంపట్ల కూడా శ్రద్ధ వహించాలన్నారు. ఇందుకోసం బాల్యవివాహాలు, మేనరికపు వివాహాలకు దూరంగా ఉండాలని, లోపభూయిష్టమైన రుతుక్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు. అనంతరం కొన్నిరకాల స్త్రీల వ్యాధులు, సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.అరుణకుమార్, సీహెచ్ విజయలక్ష్మి, కె.శ్రీలక్ష్మి, పి.సుబ్బలక్ష్మి, కేవీ రావు, ఎన్.నాగేశ్వరరావు, ఎ.శామ్యూల్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్యశిబిరం

ఆత్రేయపురం: సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండాపశువులకు వైద్యసదుపాయం కల్పిస్తున్నట్టు పశువైద్యాధికారి యు.ముఖేష్ పేర్కొన్నారు. సోమవారం పేరవరం లంకలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. వర్షాకాల సీజన్‌లో పశువులకు వ్యాధులు ప్రబలకుండా, పాలదిగుబడులు పెంపొందించేందుకు శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సుమారు 300పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందజేసినట్టు ఆయన తెలిపారు. అనంతరం వెలిచేరు పశువైద్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకులు కనకరాజు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సుమన్ జన్మదిన వేడుకలు



అంధుల పాఠశాలలో హీరో సుమన్ పుట్టినరోజు వేడుకలు

రావులపాలెం రూరల్: శుభోదయ అంధుల పాఠశాలలో హీరో సుమన్ పుట్టిన రోజు వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘసభ్యులు కేక్‌ను కట్‌చేశారు. పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు దాసరి సత్తిబాబు, మట్టా వీరబాబు, ఇళ్ల సతీష్, పరమట భీమేష్, దాసరి సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి పలు అర్జీలు

ఆత్రేయపురం: మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు పలువురు అర్జీలు పెట్టుకున్నారు. అర్హతలు ఉన్నప్పటికీ పెన్షన్లు అందించడం లేదంటూ వృద్ధులు, అలాగే రేషన్‌కార్డులు అందించాలని, అర్హులైన లబ్ధిదారులు అధికారులను వేడుకున్నారు. వివిధ సమస్యలపై అధికారులకు అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వరదా సుబ్బారావు, ఎంపీడీవో ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరిచెక్కల ద్వారా రూ.37.40లక్షలు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి సమర్పిస్తున్న కొబ్బరిచెక్కలు వేలంపాటలో అధిక ఆదాయం లభించినట్టు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు పేర్కొన్నారు. సోమవారం ఆలయంలో నిర్వహించిన వేలంపాటల్లో జిల్లా నలుమూలలనుంచి అధికసంఖ్యలో టెండర్లు వచ్చాయి. ఈ యేడాది నిర్వహించిన వేలంపాటల్లో తిమ్మాపురంనకు చెందిన రెడ్డి సూరిబాబు రూ.37.40లక్షలకు వేలంలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలమండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణనాథులకు ఘనంగా పూజలు

ఆలమూరు: మండలంలోని చెముడులంకలో ఏర్పాటు చేసిన వినాయకుడిని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సోమవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే ఆలమూరు వినాయక ఆలయం వద్ద మహిళలు భజనలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో.. వినాయకచవితి సందర్భంగా గ్రామాల్లోని వినాయకుని పందిళ్లలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆత్రేయపురం, వాడపల్లి, వసంతవాడ, బొబ్బర్లంక తదితర శివాలయాల్లో భక్తులు శివుడికి అభిషేకాలు నిర్వహించారు.

రావులపాలెం రూరల్‌లో.. గణపతి నవరాత్రుల మహోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారి ఆలయాలు, మండపాల వద్ద ఘనంగా పూజలు జరుగుతున్నాయి.

స్వస్థ విద్యావాహిని

ఆత్రేయపురం: మండలంలోని అంకంపాలెంలో సోమవారం స్వస్థ విద్యావాహిని కార్యక్రమం నిర్వహించారు. ర్యాలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యసిబ్బందితోపాటు అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి చెందిన వైద్యవిద్యార్థులు తరుణ్, వినయ్ శ్రీనివాస్ పాల్గొని వ్యాధులపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. ఇంటింటికి వెళ్లి సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది డీసీహెచ్ వెంకన్న, వి.సుజాత తదితరులు పాల్గొన్నారు.



మండపేటలో వాన కురుస్తున్న వేళ విద్యార్థులు భోజనాలకు గొడుగులు వేసుకుని ఇంటికి వెళ్తున్న దృశ్యం

- మండపేట

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయంపై హర్షం





మండపేట, రాయవరంలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

రాయవరం/మండపేట/కపిలేశ్వరపురం: నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వి.సాయికుమార్‌బాబు, మండపేట మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మందుగుండు సామగ్రిని కాల్చి, మిఠాయిలు పంచి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ తీర్పుతోనైనా వైసీపీ నాయకులు కళ్లుతెరిచి నడుచుకోవాలని వారు సూచించారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికలో టీడీపీ విజయం సాధించడం , అదేస్ఫూర్తితో కాకినాడను కూడా టీడీపీ తన ఖాతాలో వేసుకుంటుందని చైర్మన్ అన్నారు. వైసీపీ అసత్య ప్రచారాన్ని నమ్మకుండా నంద్యాల ప్రజలు ఇచ్చిన తీర్పుతో వైఎస్. జగన్‌కు కనువిప్పు కావాలని వారన్నారు. కార్యక్రమంలో నాయకులు చుండ్రు రాంబాబు, బండి గోవిందు, మందపల్లి దొరబాబు, అత్తిలి సత్యనారాయణ, చుండ్రు సుబ్బారావు చౌదరి, కో ఆప్షన్‌సభ్యుడు జొన్నపల్లి సూర్యారావు, ఎండీ అల్తాఫ్, కోళ్లశ్రీను, నగరిబాపయ్య, బెల్లంకొండ దొరబాబు, కాళ్లకూరి శ్రీను, పాలచర్ల శిరీష, చాపల వీరబాబు, తెల్లాకుల వీరబాబు, షేక్‌వల్లి జానీ, మమ్మిడివరపు ఆదినారాయణ, యారమాటి గంగరాజు, శిరంగి ఈశ్వరరావు, చింతలశ్రీను, మేకాశ్రీను సల్మాన్ తదితరులు పాల్గొన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘనవిజయం సాధించడం పట్ల ఆ పార్టీ మండలాధ్యక్షుడు కొవ్వూరి రాజగోపాలరెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.ఆర్యేపరమహంస హర్షం వ్యక్తంచేశారు. మూడేళ్ల పాలనలో టీడీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారన్నారు. టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమౌతుందని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. మండలంలోని లొల్లల్లో టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఉపసర్పంచ్ బోగిళ్లసతీష్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిమాసి ప్రజలుపట్టం కడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్.గంగరాజు గ్రామస్థులు పాల్గొన్నారు. కపిలేశ్వరపురంలో గ్రామటీడీపీ అధ్యక్షులు నామాల బొజ్జియ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. కేదార్లంకలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు రంకిరెడ్డి వెంకటేశ్వర్రావు అధ్యక్షతన విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కాద వెంకట రాంబాబు, మాజీ ఏఎంసీ చైర్మెన్ పువ్వల చిట్టిబాబు, గ్రామసర్పంచ్ ఎంఎన్‌వీ మునిప్రసాద్, మాచర నీటి సంఘం అధ్యక్షుడు ఒంటిపల్లి అబ్బు, మాజీ సర్పంచ్ ఎంఎస్‌వీ ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాకా శ్రీనివాస్, జన్మభూమి కమిటీ సభ్యులు బలవరెడ్డి సత్తిబాబు, చింతా పెదకాపులతో పాటు కొప్పిశెట్టి వాసు, సోమయ్య, పలివెల వీరన్న, మేడిశెట్టి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



కపిలేశ్వరపురంలో..



సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

స్వచ్ఛభారత్‌పై విద్యార్థులకు అవగాహన

రాయవరం: మండలంలోని సోమేశ్వరంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సోమవారం విద్యార్థులు సందర్శించారు. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులనుద్దేశించి సర్పంచ్ వై.రాజ్యలక్ష్మి, జిల్లా రీసోర్సుపర్సన్ మేడపాటి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పొడిచెత్త, తడిచెత్త వేరుచేసేవిధానం, పేపర్, ప్లాస్టిక్ లెస్ విధులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిశుభ్ర వాతవరణం వల్ల దోమలు, వ్యాధులు ఏ విధంగా వ్యాప్తి చెందుతాయో విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడపాటి సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వై.ఆర్యేపరమహంస పాల్గొన్నారు.



వినాయకుడికి ఆభరణాలు అలంకరించిన చిత్రం

గణపతికి వెండి మొలతాడు, పట్టు వస్త్రాల బహూకరణ

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర ఆదిగణపతి ఆలయంలో స్వామికి సోమవారం గ్రామానికి చెందిన యర్రా వీరన్నబాబు వెండి మొలతాడు, పట్టు వస్త్రాలు బహూకరించారు. ఆలయ నిర్వాహకులు వీటిని స్వామివారికి అలంకరించారు. ఎస్. వీరబాబు దంపతులు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మహిళలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



గోవిందుడి కల్యాణం

మండపేట పట్టణంలోని వేగుళ్ల వారి దొడ్డిలో ఆదివారం రాత్రి శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహించారు. లోకకల్యాణార్థం నిర్వహించిన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. తొలుత వేదపండితులు మంత్రాలతో పట్టణంలో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ఖండవల్లి గోపాలకృష్ణామాచార్యులు, ఖండవల్లి భార్గవ, ఖండవల్లి పవన్‌కుమార్‌తోపాటు పలువురు వేదపండితుల మంత్రోశ్చరణతో స్వామివారి కల్యాణం జరిగింది. కల్యాణ వేడుకలను పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రముఖులు తిలకించారు. అనంతరం స్వామిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

- మండపేట

ప్రజావాణికి రెండు దరఖాస్తులు

రాయవరం: రాయవరం తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి రెండు దరఖాస్తులు అందినట్టు సోమవారం డిప్యూటీ తహసీల్దారు టి.దుర్గాప్రసాద్ తెలిపారు. వృద్ధాప్య పింఛన్ కోసం ఒకటి, వితంతు పింఛన్‌కోసం ఒకటి దరఖాస్తులు అందినట్లు చెప్పారు. డిప్యూటీ తహసీల్దారు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.వీవీఎస్ఎన్‌మూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో రెండు దరఖాస్తులు

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి రెండు దరఖాస్తులు అందినట్టు డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్ తెలిపారు. రెవెన్యూకు సంబంధించి ఒకటి, పింఛన్ కోసం ఒక దరఖాస్తులు అందాయన్నారు. సమావేశంలో మండలపరిషత్ సూపరింటెండెంట్ ప్రతాప్, వివిధ గ్రామాల వీఆర్వోలు, అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

విద్యావికాస్ విద్యార్థుల ప్రతిభ

మండపేట: ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ పరీక్షల్లో మండపేట విద్యావికాస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కాలేజి ప్రిన్సిపాల్ కె.వి.సత్యనారాయణ తెలిపారు. డిగ్రీ,సెకండ్‌ఇయర్, సెమిస్టర్ పరీక్షల్లో విద్యావికాస్‌విద్యార్థులు పట్టణంలో ప్రథమస్థానం సంపాదించారన్నారు. సెకండ్ సెమిస్టర్‌లో బీఎస్సీలో ఎం. సాయిశిరీష, సీహెచ్. మణిమాల 9.44 పాయింట్లు సాధించారన్నారు. వీరిందరు పట్టణ ఫస్ట్‌గా నిలిచారన్నారు. బీఎస్సీలో పడమటి వరలక్ష్మీదేవి, 9.12 సాధించి పట్టణంలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. వారిని అధ్యాపకులు అభినందించారు.

సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు పాటుపడాలి

కపిలేశ్వరపురం: సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు తల్లిదండ్రులు పాటు పడాలని ధర్మప్రచారమండలి జిల్లా సభ్యులు జి. నాగరాజు అన్నారు. హిందుధర్మవాహిని సేవాసమితి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని అంగరలో సేవాసమితి ప్రోత్సాహకులు ఎస్ఎల్ఎన్‌బీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో ఆయన మాట్లాడారు. పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడుతున్న నేటి తరుణంలో తల్లిదండ్రులు పిల్లలకు చిన్ననాటి నుంచి మన సంస్కృతి సాంప్రదాయాల గొప్పదనాన్ని తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణా మిషన్ అమలాపురం సభ్యులు ఎస్. శ్రీరామచంద్రమూర్తి, సర్పంచ్ బట్టా షణ్ముఖ శ్రీనివాస్, చేనేత సొసైటి అధ్యక్షుడు కుడకా వెంకటేశ్వర్రావు, కాజులూరు స్నేహ హస్తం సంస్థ అధ్యక్షుడు ఆకుల జగన్, వాసా రాజు, గ్రామపెద్దలు, బాలగణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ ధర్మవాహిని సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగరాజు

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా
కపిలేశ్వరపురం	
అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటుచేయాలి
సీపీఎం డిమాండ్

తాళ్లరేవు: గ్రామాల్లో పేదప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నా ప్రభుత్వ వైద్యధికారులు పట్టించుకోవడంలేదని సీపీఎం నాయకుడు టేకుమూడి ఈశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 17 గ్రామాల్లో ప్రజలు వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారని అన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో శిబిరాలను ఏర్పాటుచేసి ప్రజలకు వైద్యసౌకర్యాన్ని అందివ్వాలన్నారు. పంచాయతీ అధికారులు పారిశుధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

గేదెల్లంక మాజీ సర్పంచ్ మృతి


మృతుడు వెంకట్రావు

ముమ్మిడివరం: గేదెల్లంక మాజీ సర్పంచ్ గుద్దటి వెంకట్రావు(87) సోమవారం మృతిచెందారు. వెంకట్రావు కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్నారు. ముమ్మిడివరం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. వెంకట్రావుకు భార్య, కుమార్తె, నలుగురు కుమారులున్నారు. వెంకట్రావు గేదెల్లంక సర్పంచ్‌గా 20 ఏళ్లు పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా, ముమ్మిడివరం బ్లాక్‌వన్ అధ్యక్షుడిగా, మండలాధ్యక్షుడిగా పనిచేశారు. వెంకట్రావు మృతికి నియోజకవర్గ కాపు జేఏసీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది.


వేమన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వక్తలు

వేమన జయంతి వేడుకలు

ఐ.పోలవరం: తెలుగుపద్య సాహిత్య రంగంలో భాషా తత్వాన్ని చాటుకున్న వ్యక్తి మహాకవి వేమన అని పలువురు వక్తలు కొనియాడారు. దేశభాషలందు తెలుగు లెస్స భాగంలో సోమవారం ఐ.పోలవరంలో వేమన జయంతి వేడుకలు నిర్వహించారు. పీటీఎం సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేమన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వేమన, సుమతి పద్యాలు కావ్య జగత్తులో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో పీటీఎం వ్యవస్థాపకుడు పుల్లెపు వెంకటేశ్వరరావు, ఆణివిళ్ల సూర్యనారాయణమూర్తి, లైబ్రేరియన్ శీలం నాగరాజు, ఆకొండి శ్రీనివాస్, దంగుడుబియ్యం నారాయణరావు, వరసాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

'ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవడం దారుణం'



ముమ్మిడివరంలో పోలీసుల తనిఖీలు, గోదశి నాగేశ్వర రావును గృహ నిర్బంధం చేస్తున్న చిత్రం

ముమ్మిడివరం: రాష్ట్రంలో కాపులను అణగదొక్కేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ముమ్మిడివరం జేఏసీ నాయకులు ఆరోపించారు. ముమ్మిడివరంలో గోదశి నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం కాపు జేఏసీ సమావేశం జరిగింది. కాపు నాయకులు మాట్లాడుతూ ముద్రగడ పాదయాత్రను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో రౌడీమూకలు కత్తులతో స్వైరవిహారం చేసి నా, కాల్పులు జరిపినా చర్యలు తీసుకోని ప్రభుత్వం, ఇచ్చిన హామీని నెరవేర్చమని శాంతియుత మార్గంలో పాదయాత్రకు వెళుతున్న ముద్రగడపై కేసులు పెట్టడం దారుణమన్నారు. ఆదివారం ముద్రగడ పాదయాత్రనకు సంబంధించి డీఎస్పీని బాధ్యుడిడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. సమావేశంలో నాయకులు గుద్దటి జమ్మి, రంబాల బోసు, గొలకోటి సాయిబాబు, యేడిద నాని, త్సవటపల్లి నాగభూషణం, సలాది శేషారావు, కడియం తమ్మయ్య, ధూళిపూడి బాబి, రాయపురెడ్డి జానకిరామయ్య, గణేశుల బ్రహ్మానందం, యేడిద దొరబాబు, కాయల సూరిబాబు, బోనం సూర్యం, గోదశి పుండరీష్ పాల్గొన్నారు.

ముద్రగడ అనుచరుల గృహ నిర్బంధం

మండలంలో నలుగురు ముద్రగడ అనుచరులను హౌస్‌అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ బి.ప్రభాకరరావు తెలిపారు. ముద్రగడ పద్మనాభం అనుమతి లేకుండా పాదయాత్రకు దిగడం, అరెస్ట్‌చేసిన నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా లంకాఫ్ ఠాణేలంకకు చెంది న గోదశి నాగశ్వరరావు, గేదెల్లంకకు చెందిన గుద్దటి జమ్మి, ముమ్మిడివరానికి చెందిన గణేశుల బ్రహ్మానందం, క్రాపచింతలపూడిలకు చెందిన ఏడిద దొరబాబులను గృహ నిర్బంధించి బందోబస్తు ఏర్పాటుచేసినట్టు తెలిపారు.

ఎదుర్లంక వంతెన వద్ద పోలీస్ చెక్‌పోస్ట్

ఐ.పోలవరం: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఎదుర్లంక వంతెన వద్ద పోలీస్ చెక్‌పోస్టును ఏర్పాటుచేశారు. ముద్రగడ స్వగ్రామం కిర్లంపూడికి అనుచరులు, మద్దతుదారులు తరలివెళ్లకుండా పాతయింజరం, మురమళ్ల ప్రాంతాల్లో పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందుజాగ్రత్తచర్యగా ఐ.పోలవరం ఎస్ఐ టి.క్రాంతికుమార్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. నెల్లూరుకు చెందిన ఎఫ్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఈ చెక్‌పోస్టులో విధులు నిర్వర్తిస్తున్నారు.




క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న ఏఎస్పీ దామోదర్

ఏఎస్పీ చొరవతో ప్రాణాలు దక్కాయి

ముమ్మిడివరం: రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు యువకులను అడిషినల్ ఎస్పీ ఏఆర్ దామోదర్ సకాలంలో ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ముమ్మిడివరం మండలం కొత్తలంకకు చెంది న పొత్తూరి సుబ్బరాజు, పొత్తూరి శివవర్మ మురమళ్లనుంచి మోటార్‌సైకిల్‌పై ఇంటికి వస్తుండగా ముమ్మిడివరం నుంచి వస్తున్న యానాంకు చెందిన కొక్కిరగడ్డ వీరబాబు అన్నంపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో ఒకరికొకరు ఢీకొన్నారు ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో అమలాపురం నుంచి కాకినాడ వెళుతున్న ఏఎస్పీ అంబులెన్స్‌ను రప్పించి అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. దీంతో వారు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. ప్రస్తుతం వారు అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

'టెక్‌ఫెస్ట్ పోలీ వేద-2కె17' విడుదల



జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్‌లో పాలిటెక్నిక్ కళాశాలలు సంయుక్తంగా నిర్వహించే రాష్ట్రస్థాయి టెక్‌ఫెస్ట్ పోలీ వేద-2కె17 పోస్టర్‌ను ఆ విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌టివివిఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎవి మాధవరావు, విడుదల చేశారు. సతీష్‌రెడ్డి మాట్లాడు తూ విద్యార్థుల భాగస్వామ్యంలేనిదే వేద కార్యక్రమం లేద ని, వినూత్నంగా ఈ పోస్టర్ విడుదల చేయడం ఆనం దంగా ఉందన్నారు. వచ్చేనెల 15,16 తేదీల్లో నిర్వహించే టెక్‌పెస్ట్‌లో విద్యార్థులు తమలోని సృజన, ప్రజ్ఞాపాఠవాల ను ప్రదర్శించి నూతన ఆవిష్క రణలతో ముందుకు రావాలని కోరారు. ఆదిత్య పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కుమార్ మాట్లాడుతూ వివిధ కేటగిరిల్లో మొదటి మూడు స్థానాలు పొందిన వారికి నగదు పురస్కారంతోపాటు జ్ఞాపిక, ప్రశం సాపత్రం అందిస్తామన్నారు.

నంద్యాల ఉప ఎన్నిక
విజయంపై టీడీపీ హర్షం




ముమ్మిడివరం, కాట్రేనికోన, తాళ్లరేవులో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు

ముమ్మిడివరం/ కాట్రేనికోన/ తాళ్లరేవు/ఐ. పోలవరం: నంద్యాల ఉపఎన్నికలో టీ డీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల పలువురు టీడీపీ నాయకులు హ ర్షం వ్యక్తంచేశారు. ముమ్మిడివరం పార్టీ కార్యాలయంలో మి ఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనాతవరం సెంటర్‌లో కురసాల శివ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి విజయోత్సవం జరుపుకున్నారు. ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు, ఎంపీపీ పితాని సత్యనారాయణ మాట్లాడారు. ధర్మానికి, అధర్మానికి జరిగిన ఎన్నికలో ధర్మమే విజయం సాధించిందన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీకి పట్టం కట్టారన్నారు. జగన్ నిరంకుశత్వానికి, రౌడీయిజానికి రాష్ట్రంలో తావులేదని ఓటర్లు నిరూపించారన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీ ఘనవిజయం సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అ ర్థాని శ్రీనివాసరావు, చెల్లి అశోక్, దొమ్మేటి రమణకుమార్, చి క్కాల అంజిబాబు, తాడి నరసింహారావు, పొత్తూరి విజయభాస్కరవర్మ, నిమ్మితి చిరంజీవి, సానబోయిన మల్లికార్జునరావు, దంగేటి శ్రీను, గుద్దటి వీరాస్వామినాయుడు, పులపర్తి బాలకృష్ణ, సుంకర ఏసుబాబు, పళ్ల రాజబాబు, శీలం వెంకటేశ్వరరావు, మునుకోటి ఏసుబాబునాయుడు, గుబ్బల తాతబ్బాయి, వాసంశెట్టి పట్టాభిరామయ్య, దంగేటి వరలక్ష్మి పాల్గొన్నారు. కాట్రేనికోన మండలం చెయ్యేరు అగ్రహారంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దివంగత నేత ఎన్టీఆర్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం వీధుల్లో ఊరేగారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో చెయ్యేరు పీఏసీఎస్ అధ్యక్షుడు సూదా నాగభూషణం(బాబూరావు), ఎంపీటీసీ చెల్లి కృష్ణకుమారి, ఏఎంసీ డైరెక్టర్ నంద్యాల వెంకన్నబాబు, గ్రామకమిటీ అధ్యక్షుడు గిడ్డి చంటిబాబు, నాయకులు మం తెన శ్రీనురాజు, చెల్లి సురే ష్, నామా సూర్యనారాయణమూ ర్తి, త్సవటపల్లి నాగేంద్ర, నంద్యాల రాంబాబు, నక్కా నాగరా జు, వడ్డి శ్రీను, ఊటుకూరి నాగభూషణం, పెయ్యల ము త్యాలరావు, నంద్యాల బాబి, ముమ్మిడివరపు శ్రీను పాల్గొన్నారు. తాళ్లరేవు సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంతపేట సెంటరులో కార్యకర్తలు, బాణాసంచా పేల్చి ప్రజలకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ పెన్మెత్స లక్ష్మీనారాయణరాజు, నీటిసంఘం అధ్యక్షుడు అల్లూరి రామకృష్ణంరాజు, దేవస్థానం కమిటీ చైర్మన్ కెవివి. సత్యనారాయణ మూర్తి, పొన్నాడ భైరవమూర్తి, కాట్రు విశ్వేశ్వరరావు, పాలెపు జయలక్ష్మి, వాకపల్లి చిరంజీవి పాల్గొన్నారు. టీడీపీ విజయం పట్ల ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, జడ్పీటీసీ పేరాబత్తుల రాజశేఖర్, ఎంపీపీ ఇందుకూరి పద్మ, మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, ఇందుకూరి కేశవరామరాజు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, కాశి పరివాజ్‌కుమార్, బొంతు శ్రీరాములు, కాకర్లపూడి రాజేష్, చోడిశెట్టి బ్రహ్మానందం, గాదిరాజు బుచ్చికృష్ణంరాజు, దాట్ల పృధ్వీ, గంజా సుధాకర్, చెయ్యేటి శ్రీనుబాబు, ఏలూరి మూర్తి హర్షం వ్యక్తం చేసినవారిలో ఉన్నారు.

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	లై

రక్తదానంపై అవగాహన సదస్సు

పెద్దాపురం: స్థానిక లూథరన్ హైస్కూల్‌లో రక్తదానంపై అవగాహనా సదస్సు జరిగింది. రక్తగ్రూపులు, రక్తదాన ఆవశ్యకత, రక్తం ఎలా తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. పట్టణానికి చెందిన సోషల్ మీడియా ఫర్ సొసైటీ, మన పెద్దాపురం ఫేస్ బుక్, ఫ్రెండ్స్ టు సపోర్ట్, నియోజకవర్గ ప్రెస్ క్లబ్, సంయుక్త అధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కామరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బ్లడ్ గ్రూప్ తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు బ్లడ్‌గ్రూప్ నిర్ధారణా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నళిని, ల్యాబ్ టెక్నీషియన్లు రామకృష్ణ, రాంబాబు, ప్రేమ్, ప్రసన్న, సురేష్ పాల్గొన్నారు.

ఊకలారీతో స్తంభించిన ట్రాఫిక్



పట్టణంలోని స్టేషన్‌సెంటర్‌లో ట్రాఫిక్‌లో ఇరుక్కున్న ఊకలారీ

సామర్లకోట: సామర్లకోట పట్టణంస్టేషన్ సెంటర్ పరిధిలో ఊకలారీ నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వచ్చి స్టేషన్‌సెంటర్‌లో వచ్చి ఇరుక్కుంది. అదే సమయంలో ఆర్టీసీ బస్సు, పలు వాహనాలు, ఇరువైపులా చేరడంతో ఊకలారీ కారణంగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ సంఘటనకు అతి సమీపంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ సకాలంలో ట్రాఫిక్‌ను నియంత్రించలేకపోయారన్న ఆరోపణలు వినిపించాయి. ట్రాఫిక్ పోలీసులు నిత్యం ముడుపుల మాయాజాలంతో స్టేషన్‌సెంటర్‌లో ఓవర్‌లోడ్‌తో ఉన్న లారీలను అనుమతించడం వల్ల తరుచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని పలువురు అంటున్నారు.

రహదారిలో మొక్కలు తొలగించండి



కట్టమూరు-కాండ్రకోట రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలు

పెద్దాపురం రూరల్: కట్టమూరు-కాండ్రకోట అంతర్గత రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలిగించాలని పలువురు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. రహదారిలో ప్రయాణించాలంటేనే భయంగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే రహదారి అస్తవ్యస్తంగా ఉండడంలో రహదారిపై ప్రయాణం నరక ప్రాయంగా ఉంటోందని ప్రయాణికులు అంటున్నారు. రాత్రి సమయాల్లో రోడ్డు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పైగా పక్కనే పంటకాలువ ఉండడంతో పరిస్థితి మరీ ఆందోళన కలిగిస్తోంది. తక్షణమే రహదారి పక్కనే ఉన్న తుప్పలను తొలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఆనందో బ్రహ్మ
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	అర్జున్‌రెడ్డి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	వివేకం
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

నంద్యాల విజయంపై టీడీపీ విజయోత్సవాలు

● 2019 ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం ● బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి వేడుకలు జరుపుకున్న నాయకులు, కార్యకర్తలు



సామర్లకోటలో స్వీట్లు పంచుతున్న టీడీపీ కార్యకర్తలు



సామర్లకోటలో పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద వేడుకలు



పెద్దాపురంలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు

సామర్లకోట: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం పట్ల సామర్లకోట పట్టణంలో పార్టీ నాయకులు సోమవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అడబాల కుమార్, బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మఠం సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నినాదాలు చేశారు. కౌన్సెలర్ మన్యం చంద్రరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీషన్‌మోహన్, తదితర నాయకులు పాల్గొని పలువురికి స్వీట్లు పంచారు. బాణాసంచా కాల్చారు. హుస్సేన్‌పురంలో టీడీపీ గ్రామాధ్యక్షుడు చల్లా సత్యనారాయణ(బుజ్జి) ఆధ్వర్యంలో విజయోత్సవం నిర్వహించారు. కార్యకర్తలు బాణాసంచా కాల్చి పలువురికి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ తలారి పోతురాజు తదితరులు పాల్గొన్నారు. పవర గ్రామంలో వైస్ ఎంపీపీ ఆకునూరి సత్తిబాబు ఆధ్వర్యంలో టీడీపీ విజయోత్సవ వేడుకలు నిర్వ హించారు. పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. వీకేరాయపురం గ్రామంలో సర్పంచ్ కుర్రా నారాయణస్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ అడబాల చిట్టిబాబు ఆధ్వర్యంలో వేరువేరుగా నంద్యాల విజయ వేడుకలు నిర్వహించారు. పలువురికి మిఠాలు పంచారు. గొంచాలలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంలో నంద్యాల విజయోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ గ్రామాధ్యక్షుడు ముమ్మిడి శ్రీనివాసరావు తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నంద్యాల విజయానికి సూచికంగా కార్యకర్తలు బాణసంచా కాల్చారు. పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు.

పెద్దాపురం రూరల్: నంద్యాల ఉపఎన్నికల విజయంపై టీడీపీ మండల నేతలు సంబరాలు చేసుకున్నారు. కాండ్రకోట గ్రామంలో గుడా డైరెక్టర్ ఎలిశెట్టి నాని, టీడీపీ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గవరసాన రాజశేఖర్ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాటాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో కూడా టీడీపీ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారని, టీడీపీ ప్రభుత్వంపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. ప్రజలు వైసీపీ తగిన గుణపాఠం చెప్పారని, కాకినాడ నగరపాలక ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలు ఉత్పన్నమవుతాయన్నారు. కార్యక్రమంలో, ఎలిశెట్టి చక్రప్రకాష్, బొజ్జా రాజా, ఉదగిరి రుద్రయ్య, అర్జున్, ఊటా నాగబాబు, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

సీపీఎం పట్టణ కార్యదర్శి సూరిబాబు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సూరిబాబు

పెద్దాపురం: విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ పోరాటాలు చేసి అమరులైన వీరుల త్యాగాలను మరువకుండా ప్రతీ కార్యకర్త వారి బాటలో నడవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎన్.సూరిబాబు అన్నారు. స్థానిక వరహాలయ్యపేటలో సోమవారం జరిగిన విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. గతంలో చంద్రబాబు విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై మోయలేనంత స్థాయిలో విద్యుత్ చార్జీలను పెంచడంతో జరిగిన ఉద్యమంలో సీపీఎం నాయకులు విష్ణువర్దన రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ అసువులు బాసారన్నారు. దీనిని అణచివేయడానికి పోలీసులు జరిపిన వివిధ దాడులను లెక్కచేయకుండా జరిగిన పోరాటం ఎవరూ మరువలేరని ఆయన అన్నారు. అనంతరం పలువురు అమరవీరులకు నివాళులర్పించారు. దారపురెడ్డి కృష్ణ అధ్యక్షత వహించిన ఈ సభలో జి.పెంటయ్య, ఎన్.లక్ష్మి, వై.అనంతలక్ష్మి, ఎన్.బాబ్జీ, ఎం.నాగు, జి.బాబూరావు, ఎం .హనుమంతు, సిహెచ్ విశ్వనాధం, ఎస్.శ్రీనివాస్, ఎం.రాంబాబు పలువురు పాల్గొన్నారు.

దేశంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తోంది

సీపీఎం ప్రచార ఆందోళన కార్యక్రమాలు ప్రారంభం



ప్రచార ఆందోళన నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

పెద్దాపురం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలందరూ తిప్పి కొట్టాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం దేశవ్యాప్త పిలుపులో భాగంగా చేస్తున్న ప్రచార ఆందోళన కార్యక్రమాలను సోమవారం స్థానిక పార్టీ మండల కమిటీ ప్రారంభించింది. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రచార కార్యక్రమం మొదలైంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు, బడా వ్యాపారుల లాభాల కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాకా దేశంలో మతోన్మాదం పెచ్చుమీరిందన్నారు. ప్రైవేటీకరణలో భాగంగా బ్యాంకులను కుదించడం శోచనీయమన్నారు. చంద్రబాబు రాష్ట్రంలోని వ్యవసాయ భూములను బడా పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు, కోటీశ్వరులకు దారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. వీటిని ప్రతిఘటించడానికి సమైక్యంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెస్‌లో ఆర్‌బీ పట్నం విద్యార్థి ప్రతిభ



సాయిని అభినందిస్తున్న సప్తగిరి యాజమాన్యం

పెద్దాపురం రూరల్: ఆర్‌బీ పట్నం ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి ఐ.ఆదిత్య సాయిరామ్ జిల్లాస్థాయి చదరంగ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించినట్లు హెచ్‌ఎం చంద్రశేఖరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దాపురం పట్టణంలో ఇటీవల సప్తగిరి విల్లాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి ఈ విజయం సాధించినట్లు ఆయన తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో చక్కగా రాణిస్తున్నారని చెప్పారు. విజయం సాధించిన విద్యార్థిని ఏఎంసీ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు, ఎంపీటీసీ కల్తూరి శ్రీనివాస్, సర్పంచ్ వల్లపు బంగారమ్మ, మన్యం చిన్నా తదితరులు అభినందించారు.

కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి

సీఎంకు ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వినతి



సీఎంకు వినతిప్రతం అందజేత

సామర్లకోట: జిల్లాలో వివిధ సబ్‌స్టేషన్లలో పని చేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజనల్ కమిటీ నాయకులు వీసం వీరనాథ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం అందజేశారు. తెలంగాణా తరహాలో సబ్‌స్టేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరి క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మీటర్ల రీడర్లు, బిల్ కలెక్టర్లకు పీస్ రేట్ రద్దు చేయాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల నష్టపరిహారం చెల్లించాలని సీఎంకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.



కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు

33


గుజ్జు దుర్గ (టీడీపీ)


బోర అరుణ (వైసీపీ)

34


తహీరా ఖతూన్ (టీడీపీ)


పసుపులేటి వెంకటలక్ష్మి (వైసీపీ)

35


కొండాబత్తుల ప్రసాదరావు (బీజేపీ)


బెండా విష్ణుమూర్తి (వైసీపీ)

36


సాలగ్రామ లక్ష్మీప్రసన్న (బీజేపీ)


బెజవాడ దుర్గాదేవి (వైసీపీ)

37


లంకే హేమలత (టీడీపీ)


కర్రి దేవిక (వైసీపీ)

38


మాకినీడి శేషుకుమారి (టీడీపీ)


యార్లగడ్డ పద్మజ (వైసీపీ)

39


బీర కృష్ణప్రియ (బీజేపీ)


బాదం మంగారత్నం (వైసీపీ)

40


సుంకర శివప్రసన్న (టీడీపీ)


బసవా సత్యకుమారి (వైసీపీ)

41


గోడి సత్యవతి (బీజేపీ)


పెద్దిరెడ్డి రామలక్ష్మి (వైసీపీ)

43


జల్లిగంపల దినేష్ (టీడీపీ)


కోకా వెంకటగిరి (వైసీపీ)

44


ఇమిడిశెట్టి వెంకటరమణమ్మ(టీడీపీ)


ఇంటి మంగారత్నం (వైసీపీ)

45


కర్రి శైలజ (టీడీపీ)


తిరుమలశెట్టి మౌని (వైసీపీ)

46


కోరుమిల్లి బాలప్రసాద్ (టీడీపీ)


ర్యాలి రాంబాబు (వైసీపీ)

47


జి.పద్మ (బీజేపీ)


రాజారపు వెంకటలక్ష్మి (వైసీపీ)

49


పాలిక ఉషారాణి (టీడీపీ)


రమణాతి మురళి (వైసీపీ)

50


పలివెల త్రిమూర్తులు (టీడీపీ)


ఇజ్జపురెడ్డి శ్రీనివాస్ (వైసీపీ)

ఇక గెలుపు మాదే..!

నంద్యాల ఉప ఎన్నిక విజయంతో టీడీపీ ధీమా

ఫలితాలు చూడాలి...అంటున్న వైసీపీ

ఆంధ్రజ్యోతి, కాకినాడ, జగన్నాథపురం (పోర్ట్‌సిటీ)


నంద్యాల విజయోత్సవాన్ని విలేకరుల సమావేశంలో చెబుతున్న మంత్రి జవహర్, పక్కన ఎమ్మెల్సీ చిక్కాల, నామన రాంబాబు

కాకినాడ నగరపాలక సంస్థకు మంగళవారం జరుగుతున్న ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు సాధించుకోవడమే కాకుండా, తొలిసారి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని టీడీపీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. నంద్యాల ఉప ఎన్నిక ఫలితంతో వైసీపీ అడ్రాస్ కాకినాడలో గల్లంతవుతోందని భరోసాతో నేతలు ఉన్నారు. కార్పొరేషన్ ఫలితాలు వన్ సైడే ఉండబోతున్నాయని, తమ పార్టీ జెండా నగరపాలక సంస్థపై ఎగురవేస్తామంటున్నారు. ఓటర్లను మభ్యపెట్టి మేయర్ కుర్చీని కైవసం చేసుకునేందుకు వైసీపీ ఎన్ని పన్నాగాలు పన్నినా సాగవని వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, కష్టపడే తత్వం చూసి ఓటర్లు టీడీపీ అభ్యర్థులను గెలిపిస్తారని వీరంటున్నారు.

మరి వారేమంటున్నారంటే.. అధికార పార్టీ పాలన ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని, నంద్యాలలో ఓటర్లను కొని విజయం సాధించిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని, నంద్యాల గెలుపుతో ఇక్కడ గెలుస్తామనుకుంటే పొరపాటేనని ఆ పార్టీ నాయకులు టీడీపీ నాయకులపై ధ్వజమెత్తుతున్నారు. స్థానిక పాలనపై అసంతృప్తిగా ఉన్న ఓటర్లు తమవైపే మొగ్గు చూపుతున్నారని గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు


ఇలా...కాకినాడలో గెలుపు కోసం ఇరుపార్టీలు.. అస్త్రశస్త్రాలన్నీ సంధించాయి. మెజార్టీ సీట్లు దక్కించుకోవడానికి అన్ని పావులు కదిపాయి. కొంతమంది పార్టీని నమ్ముకుని సీనియర్ కార్యకర్తలుగా ఉన్న వారు పైకి పార్టీ విజయం కోసం కృషి చేస్తామని సిటీ ఎమ్మెల్యే ఎదుట హామీ ఇచ్చినా నామినేషన్లను ఉపసంహరించుకోలేదు. ఈ విషయంలో నగరంలో ఐదారు డివిజన్ల నుంచి రెబల్స్‌గా బరిలో ఉన్న వారు అధికార, ప్రతిపక్ష, బీజేపీ అభ్యర్థులకు గట్టి పోటీ ఇవ్వనున్నారు. వీరిలో కొందరు ఇప్పటికే స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలోకి దిగి ప్రచారం ప్రారంభించారు. అయితే సీన్ సోమవారం మారిపోయింది. టీడీపీ రెబల్స్‌గా పోటీలో ఉన్న వారు ఒక్కసారి ప్రచారం మానేశారు.బీజేపీలో కొందరు అభ్యర్థులు పోటీలో ఉన్న టీడీపీ రెబల్స్‌కు మద్దతుగా నిలిచారు. దీంతో ఎలా చూసినా టీడీపీ,బీజేపీ, టీడీపీ రెబెల్స్.. ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికే దక్కేలా చివరిరోజు వ్యూహ రచన చేశారు. ఎట్టిపరిస్థితుల్లో వైసీపీకి మాత్రం దక్కకూడదనేలా టీడీపీ పెద్ద నేతలు వ్యవహారాన్ని నడిపారు. అంతవరకు ఒక ఎత్తుగడతో వెళ్లిన వైసీపీకి చివరిరోజు కావడంతో అవకాశం దొరకలేదు.దానికితోడు నంద్యాల ఫలితం శరాఘాతంలా తగిలింది. ఈ కారణంగానే సీట్ల కేటాయింపుల విభేదాలతో అటూఇటైన వారందరూ మళ్లీ టీడీపీలో కలిసి ఒక్కటయ్యారని అనుకుంటున్నారు.


మద్యం షాపులు..కోలాహలం

కరప మండలానికి క్యూ కట్టిన కాకినాడ మందుబాబులు

డెయిరీఫారం సెంటర్ (కరప): కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాకినాడలో మద్యం షాపులను మూసివేయడం మందుబాబులకు శరాఘాతమైంది. ఎన్నికల నిబంధనల మేరకు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు అధికారులు మద్యం షాపులకు సీళ్ళు వేశారు. ఎన్నిక పూర్తయిన తర్వాత తిరిగి 29వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు వీటిని తెరవనున్నారు. మళ్లీ కౌంటింగ్ జరిగే సెప్టెంబరు 1వ తేదీ సాయంత్రం వరకు మద్యం షాపులను మూసివేయనున్నారు. ఈ పరిస్థితుల్లో కార్పొరేషన్ పరిధిలోని మందుబాబులు మద్యం కోసం ప్రత్యామ్నాయదారులను వెతుక్కునే పనిలోపడ్డారు. ఈ క్రమంలో కొంతమంది మద్యంషాపులకు సీల్ వేయడానికి ముందే సరిపడా స్టాకును కొనుగోలుచేసుకుని ఇంట్లో దాచారు. మరికొంతమంది కరప, కాజులూరు, తాళ్లరేవు, పిఠాపురం, సామర్లకోట, కొత్తపల్లి, యానాం, పెదపూడి మండలాలకు క్యూ కడుతున్నారు. కాకినాడకు దగ్గరగా ఉన్న కరప మండలానికి అయితే రద్దీ మరీ ఎక్కువగా ఉంది. మండలంలో ఏ మద్యం షాపు చూసినా ఎడతెగని కోలాహలం కనిపిస్తుంది. వీరికి మందు సరఫరా చేయడానికి నిర్వాహకులు నానా హైరానా పడుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఎన్నికలు జరుగుతున్న 48 డివిజన్‌లకు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు విజయావకాశాలు ఉన్న రెబల్స్, ఇండిపెండెంట్ అభ్యర్థులు భారీగా మద్యాన్ని సరఫరాచేశారు. ఒక్కో అభ్యర్థి కనీసం 100 కేసుల మద్యాన్ని తమ డివిజన్‌లోని ఓటర్లకు అందించినట్టు సమాచారం.

లంబోదర లకుమికరా...




నగరంలోని లక్ష్మీటాకీస్ దగ్గర 'ఓం యువజన సంఘం ఆధ్వర్యంలో' మూడో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా గణపతి భజన ఏర్పాటు చేసిన దృశ్యం..

నగరపంచాయతీ కమిషనర్‌గా రామ్మోహన్



గొల్లప్రోలు: నగరపంచాయతీ కమిషనర్‌గా ఎమ్.రామ్మోహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పిఠాపురం మునిసిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆయనను గొల్లప్రోలుకు ఇన్‌చార్జిగా నియమించిన సంగతి తెలిసిందే. బాధ్యతలు స్వీకరించిన ఆయనను వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు. సీజనల్‌వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రామ్మోహన్ సూచించారు.

నంద్యాల గెలుపుపై టీడీపీ సంబరాలు



పిఠాపురంలో టీడీపీ నేతల విజయోత్సాహం



గొల్లప్రోలు పట్టణంలో..

పిఠాపురం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడంపై పట్టణంలో ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా ర్యాలీలో పాలుపంచుకున్నారు. నంద్యాల గెలుపు చంద్రబాబుకు కానుక అంటూ నినాదాలు చేశారు. అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని వాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి కోట గుమ్మం సెంటర్ మీదుగా ఉప్పాడ సెంటర్ వరకూ బాణ సంచా కాలుస్తూ ర్యాలీ సాగించారు. నంద్యాల ఎన్నికల్లో పార్టీ పరిశీలకుడిగా పనిచేసిన ఎమ్మెల్యే వర్మను నాయకులు, కార్యకర్తలు అభినందనలతో ముంచెత్తారు. ఉప్పాడ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వర్షం కురుస్తున్నా తడుస్తూనే ర్యాలీలో ముందుకు సాగారు. ఎమ్మెల్యే వర్మ డప్పు కొడుతూ స్టెప్పులు వేసి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ర్యాలీలో మునిసిపల్ చైర్మన్ కరణం చిన్నారావు, పాదగయ చైర్మన్ కొండేపూడి ప్రకాష్, గుడా డైరెక్టర్ పిల్లి రవికుమార్, వైస్‌చైర్మన్ పిల్లి చిన్నా, టీడీపీ పట్టణ, గొల్లప్రోలు మండలశాఖల అధ్యక్షులు రెడ్డెం భాస్కరరావు, బవిరిశెట్టి రాంబాబు, నామా దొరబాబు, గుత్తుల్తి విజయేంద్ర, జవ్వాది జోగేశ్వరరావు, వాసిరెడ్డి వాసు, మాదేపల్లి శ్రీను, మడికి ప్రసాద్, బత్తుల చైతన్య రాజేష్, రావుల మాధవరావు, చిక్కిరెడ్డి రమణ, నల్లా శ్రీను, ఖండవిల్లి సుబ్బారావు, ఊటా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపు జగన్‌కు చెంపపెట్టు: ఎమ్మెల్యే వర్మ

నంద్యాల ఉప ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు వైసీపీ అధినేత జగన్‌కు చెంపపెట్టులాంటిదని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ వాఖ్యానించారు. పిఠాపురంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించి విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. జగన్ 15రోజులకుపైగా ప్రచారం నిర్వహించినా ఫలితం లేకపోయిందని చెప్పారు. టీడీపీ ప్రభంజనంలో ఫ్యాను రెక్కలు విరిగి గిలగిలలాడుతున్నదని తెలిపారు. ఐరన్‌లెగ్ రోజా నంద్యాల వీధివీధిలో జబర్దస్త్ షోలు చేసినా అక్కడి ప్రజలు పట్టించుకోలేదన్నారు. జగన్, ఐరన్‌లెగ్ రోజా అక్కడ ఉన్నంత కాలం టీడీపీదే గెలుపన్నారు. నంద్యాలలో మాదిరిగానే కాకినాడలో 48వార్డులను గెలుచుకుని క్లీన్‌స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నంద్యాల గెలుపు అక్కడి ప్రజలు, టీడీపీ కార్యకర్తలు చంద్రబాబు పడుతున్న కష్టానికి ఇచ్చిన కానుకగా అభివర్ణించారు. కాకినాడ కార్పొరేషన్‌ను అదే మాదిరిగా కానుకగా ఇస్తామని తెలిపారు.

గొల్లప్రోలులో..

గొల్లప్రోలు: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. గొల్లప్రోలు పట్టణంలోని మెయిన్‌రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణం ప్రదర్శన నిర్వహించారు. బాణసంచా కాల్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఇచ్చిన మద్దతుగా నంద్యాల ఉప ఎన్నికల ఫలితమే నిదర్శనమని నాయకులు అన్నారు. కార్యక్రమంలో గొల్లప్రోలు నగర పంచాయతీ చైర్మన్ శీరం మాణిక్యం, వైస్‌చైర్మన్ పడాల రాంబాబు, నీటి సంఘం అధ్యక్షుడు కడారి బాబ్జి, టీడీపీ పట్టణశాఖ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, కేదారశెట్టి నానాజీ గండే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొండెవరం(కొత్తపల్లి)లో..

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించడం పట్ల కొండెవరంలో కార్యకర్తలు, నాయలు సోమవారం విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. కొండెవరం-2 ఎంపీటీసీ సభ్యులు గాది రాజబాబు, సర్పంచ్ పెంకే ప్రభాకర రావు ఆధ్వర్యంలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు గ్రామస్థులు స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం ఆనందంతో కోయడాన్సులు, డీజే నృత్యాలతో కేరింతలు కొట్టారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అఖండ మెజార్టీ సాధించేందుకు కృషిచేసిన పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎంపీటీసీ సభ్యులు రాజబాబు, సర్పంచ్ ప్రభాకరరావు కృతజ్ఞతలు తెలియచేశారు. ఉపసర్పంచ్ కందా అన్నవరం, ఎంపీటీసీ-1 కూరాకుల సింహాచలం, పలువురు దేశం నాయకులు ఈ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.



కొత్తపల్లిలో కొండెవరంలో సంబరాలు జరుపుకొంటున్న కార్యకర్తలు,నాయకులు

ఇలాగయితే రోగాలు అదుపు సాధ్యమేనా?

పారిశుధ్య నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం ● ఇబ్బందుల్లో ప్రజలు



పట్టణంలోని శెట్టిబలిజపేట వద్ద రోడ్డుపై, కుళాయి చుట్టూ చేరిన మురుగునీరు

గొల్లప్రోలు: విరేచనాలు, వాంతులు, జ్వరాలతో బాధపడుతూ ప్రజలు ఆసుపత్రుల్లో చేరుతున్నారు.. అధ్వానంగా మారిన పారిశుధ్యమే అందుకు కారణంగా అందరూ చెబుతున్నా నగరపంచాయతీ అధికారుల్లో మాత్రం కదలిక కానరావడం లేదు.. పారిశుధ్య నిర్వహణపై ఎడతెగని నిర్లక్ష్యంతో సీజనల్ వ్యాధులను అదుపు చేయడం ఎలా సాధ్యమవుతుందని గొల్లప్రోలు పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

గొల్లప్రోలు పట్టణంలో మూడురోజులుగా డయేరియాతో పాటు జ్వరాలు ప్రబలడంతో పదుల సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురయి చికిత్స నిమిత్తం పీహెచ్‌సీతో పాటు ప్రవేటు ఆసుపత్రుల్లో చేరారు. అక్కడే చికిత్స పొందుతున్నారు. పరిస్థితిని సమీక్షించిన డీఎమ్‌హెచ్‌వో డాక్టర్ చంద్రయ్య పారిశుధ్య నిర్వాహణ, తాగునీటి సరఫరా మెరుగుపరచాలని సూచించారు. అందుకు అనుగుణంగా నగరపంచాయతీ అధికారులు కార్యాచరణ ప్రారంభించారు. తాగునీటి సరఫరా మెరుగుపడినా పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని పట్టణ ప్రజలు చెబుతున్నారు. డ్రెయిన్లలో పూడిక తొలగించకపోవడంతో వర్షాలు కురిసిన సమయంలో ఎక్కడికక్కడ పొంగిపొర్లుతున్నాయి. పట్టణంలోని తాటిపర్తి రోడ్డులో శెట్టిబలిజపేటకు వెళ్లే మార్గంలో మురుగునీరు రోడ్డుపైకి చేరింది. కుళాయి చుట్టూ, ఇళ్ల ముందు నిలిచిపోయి కనిపిస్తున్నది. దీనివల్ల రోగాలు తగ్గక పోగా పెరుగుతాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరపంచాయతీ పాలకులు, అధికారులు తక్షణం స్పందించి పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

పాదగయలో అనకాపల్లి ఎంపీ పూజలు



పిఠాపురం పాదగయ క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాసరావు

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రాన్ని అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాసరావు సోమవారం సాయంత్రం సందర్శించారు. పాదగయలోని కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికఅమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. వేదపండితులు క్షేత్రప్రాశస్త్యం గురించి వివరించి ఆశీర్వచనాలు పలికారు. పాదగయ ఈవో చందక దారబాబు, సూపరింటెండెంట్ వడ్డి శ్రీనివాసరావులు ఎంపీ అవంతి శ్రీనివాసరావును సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

పిఠాపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తామని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. విద్యుత్‌చార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ 2000లో చేసిన పోరాటం సందర్భంగా బషీర్‌బాగ్‌లో జరిగిన పోలీసుకాల్పుల్లో అమరులయిన విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, బాలస్వామిల వర్ధంతి సందర్భంగా సోమవారం పిఠాపురం పట్టణం నందూరి ప్రసాదరావు భవనంలో జరిగిన కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కూరాకుల సింహాచలం, కుంచే చిన్నా, కరణం విశ్వనాథం, దంట్ల గోపాలకృష్ణ, పెండ్యాల సూర్యచక్రం, కొజ్జవరపు నాగేశ్వరరావు, మోరుకుర్తి సత్తిబాబు, గొల్ల నేరియ్య, మేళం బాబి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

పుష్కరిణిలో నీటి తొలగింపు ప్రారంభం



పిఠాపురం పాదగయ పుష్కరిణిలో నీటిని తొలగిస్తున్న దృశ్యం

పిఠాపురం: పట్టణంలోని పాదగయ పుష్కరిణిలో నీటి తొలగింపును ప్రారంభించారు. కుక్కుటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న పుష్కరిణిలో నీటిని కొంత కాలంగా మార్చలేదు. దీనితో నీరు రంగుమారింది. ఈ నేపథ్యంలో పుష్కరిణిలో నీటిని తొలగించాలని నిర్ణయించి మోటార్ల సహాయంతో తోడుతున్నారు. నీరు పూర్తిగా తొలగించి మరలా కొత్త నీరు పెడతామని ఈవో చందక దారబాబు తెలిపారు. నీరు తొలగింపు కారణంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. కొత్త నీరు పెట్టేందుకు పదిరోజులు సమయం పడుతుందని, అప్పటి వరకూ భక్తులు సహకరించాలని ఈవో కోరారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ



మదర్‌థెరిసా వేషధారణలో భాష్యం పాఠశాల విద్యార్థులు

పిఠాపురం: భారతరత్న మదర్‌థెరిసా వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. థెరిసా జయంతోత్సవాల్లో భాగంగా పిఠాపురం పట్టణంలోని భాష్యం స్కూలు విద్యార్థులు మదర్‌థెరిసా వేషధారణలో అందరినీ అలరించారు. అనంతరం స్థానిక ఎమ్మార్సీలోని భవిత కేంద్రాన్ని సందర్శించి ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వేణు, లిటిల్‌చాంప్స్ ప్రిన్సిపాల్ బి.సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణపతి హోమం

కె.గంగవరం: కె.గంగవరం శివాలయంలో సోమవారం గణపతి హోమం నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటిపల్లి డీసీ మాజీ అధ్యక్షుడు నల్లూరి వెంకట తిరుపతి రాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ హోమంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





రామచంద్రపురంలో హర్షం వ్యక్తం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు



కె.గంగవరం మండలం పామర్రులో టీడీపీ నాయకుల సంబరాలు

టీడీపీ విజయంపై సంబరాల హోరు

రామచంద్రపురం: నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ విజయం సాధించడం పట్ల పలువురు నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తంచేశారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చారు. ఈ ఎన్నికలలో ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు, రామచంద్రపురం నాయకులు నంద్యాల పరిధిలోని పోలూరు ప్రాంతంలో విస్తృత ప్రచారం చేశారు. ఎమ్మెల్యే తోట ఇన్‌ఛార్జిగా తీసుకున్న వార్డులలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి అఖండ మెజారిటీ వచ్చిందని పట్టణ అధ్యక్షుడు నందుల రాజు తెలిపారు. ఈ విజయోత్సవాలలో పట్టణ ఉపాధ్యక్షుడు చందమామ వాసు, తెలుగు యువత అధ్యక్షుడు పెంటపాటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కంచుమర్తి బాబూరావు, నాయకులు పిట్టా నాని, పదం మూర్తి, కలిదిండి సూరిబాబు, ర్యాలి సత్తిబాబు, ఎన్‌ఎస్ ప్రకాశరావు, పత్తిగుళ్ళ ప్రసాద్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గంపల మల్లిఖార్జునరావు, గడి గోవిందు, అల్లం శ్రీనివాస్, దిగుమర్తి వీరబాబు, పసుపులేటి సత్తిబాబు, మహ్మద్ ఖాజా మొహిద్దీన్ తదితరులు ఉన్నారు.

కె.గంగవరం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం విజయం సాధించడంపై మండలంలో టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కె.గంగవరంలో పార్టీ మండల అధ్యక్షుడు అల్లూరి దొరబాబు, జెడ్‌పీటీసీ సభ్యుడు మేడిశెట్టి రవికుమార్ ఎన్‌టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. కాకినాడ ఎన్నికల్లోను పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గాలి జగదీష్, ఈరెళ్ళ రాజు, వైట్ల అచ్చుతరామయ్య, రావిపాటి వెంకట దుర్గా ప్రసాద్, రవ్వా భూషణం, సలాది రమేష్, మేడిశెట్టి పుణ్యమూర్తి పాల్గొన్నారు. పామర్రులో జరిగిన సంబరాల్లో మరివాడ సూరిబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, మోగమాటి చిట్టిరాజు, మాటూరి నాని, నున్న సాయి, వానపల్లి రాంబాబు, సూర్యచంద్ర, ఏడిద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై వంటా వార్పుతో నిరసన తెలుపుతున్న దృశ్యం

ముద్రగడను అడ్డుకోవడంపై మద్దతుదారుల నిరసన

కాజులూరు: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ కాజులూరులో ఆయన మద్దతుదారులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రోడ్డుపై వంటా వార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేసారు. ఎంపీపీ యాళ్ళ కృష్ణారావు, జెడ్‌పీటీసీ యాళ్ళ సూర్యప్రకాష్, టీడీపీ నాయకులు వంగా రంగతో పాటు పలువురు నాయకులు, మహిళలు నిరసన తెలిపారు. పలువురు విద్యార్థులు కంచాలు మోగిస్తూ ముద్రగడకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాళ్ళ ధనరాజు, యాళ్ళ కాసులు, నల్ల విష్ణుమూర్తి, వెలుగుబంట్ల శ్రీరామచంద్రమూర్తి, మాజీ సర్పంచ్ యాళ్ళ గంగాలక్ష్మి, యాళ్ళ ప్రభావతి, యాళ్ళ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



కె.గంగవరం మండలం బ్రహ్మపురిలో ఆకట్టుకుంటున్న వినాయకుడు



సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో శాస్త్రి

వ్యక్తిగత మరుగుదొడ్లు వెంటనే నిర్మించాలి

కె.గంగవరం: మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్లు అవసరమైన చోట వెంటనే నిర్మించాలని ఎంపీడీవో డివిఎల్ఎన్ శాస్త్రి అన్నారు. సోమవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్‌ఆర్‌జిఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల వారీగా సమీక్ష చేశారు. కార్యక్రమంలో మండలంలోని గ్రామ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ డి.పద్మజ, సూపరింటెండెంట్ వి.డి రత్నకుమార్ తదిరుతరులు పాల్గొన్నారు.

నరసింహస్వామి ఎంపికపై హర్షం

రామచంద్రపురం: బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన అప్పికొండ వివి నరసింహస్వామిని నియమించారు. సోమవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ గుంటూరులో 27న జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావుల చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు ఆయన చెప్పారు. బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేసి తనకు ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానన్నారు. ఈ సందర్భంగా టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అక్కల రిష్వంత్‌రాయ్, అల్లం దివాకర్, మేడిశెట్టి సూర్యతేజలు ఆయనను అభినందించారు.



ఆర్.కృష్ణయ్య నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న నరసింహస్వామి

కొనసాగుతున్న

గణపతి నవరాత్రులు

రామచంద్రపురం: పట్టణంలోని మహేంద్ర మేదర్ల సంఘం వినాయక చవితి ఉత్సవాలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా అందరినీ ఆకర్షించే విధంగా వివిధ ఆకృత్తులలో వినాయక చవితి పందిరిని వేయడమే కాకుండా రకరకాల ఆకృతులలో చేసిన వాహనాలలో గణపతిని ఊరేగించి నిమజ్జనం చేయడం విశేషం. ఈ సంవత్సరం కూడా రైలు ఆకారంలో పందిరిని వేసి వినాయకుడిని ఏర్పాటు చేశారు. గత సంవత్సరం ఓడ ఆకారంలో ఉన్న వినాయక పందిరిని వేసి అందరినీ ఆకట్టుకోగా అంతకు ముందు సంవత్సరం శివ లింగాకారంలో పందిరిని వేశారు. గత సంవత్సరం పక్షిగూడు ఆకారంలో ఉన్న వాహనంపై ఊరేగించగా, 2015లో మంచు పర్వతాల ఆకారంలో ఏర్పాటు చేసిన వాహనంపై ఊరేగించారు. 2014లో ఎలుక వాహనంపై ఊరేగించారు. మేదర్ల సంఘం ఎనిమిది సంవత్సరాలుగా పలు ఆకారాలతో గణనాదుని ఉత్సవాలను నిర్వహిస్తోంది. అక్కడున్న యువత కూడా ఎంతో ఉత్సాహంతో ఈ ఉత్సవంలో పాలు పంచుకుంటున్నారు.

వినాయక ఆలయానికి విరాళం

రామచంద్రపురం: చింతపల్లి సూరన్ననగర్‌లో ఉన్న శ్రీవరసిద్ధి వినాయక ఆలయానికి రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు పంపన సత్యనారాయణ దంపతులు రూ.20,116 విరాళంగా అందజేశారు. సోమవారం ఆలయ కమిటీకి ఆ మొత్తాన్ని అందజేసి స్వామికి వెండి ఆభరణాలు సమకూర్చాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కడలి సత్యనారాయణ, కార్యదర్శి కురుపూడి శేషగిరరావు, కోశాధికారి కాళా త్రినాద్, పెంకె సత్యనారాయణ, గుబ్బల సత్యనారాయణ, కాదా శ్రీరాములు, విత్తనాల రామకృష్ణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం:

అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	---
సూర్య స్ర్కీన్-1	నేనే రాజు నేనే మంత్రి
సూర్య స్ర్కీన్-2	ఫిదా

ద్రాక్షారామ:

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సూర్య	లై



విరాళం అందజేస్తున్న సత్యనారాయణ



మంచు పర్వతాల ఆకారంలో ఉన్న వాహనంలో ఊరేగిస్తున్న దృశ్యం

నంద్యాల విజయంపై తెలుగుదేశం శ్రేణుల సంబరాలు

సీతానగరం: నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా రావడమే కాకుండా భారీ మెజార్టీ సాధించడంతో మండలంలోని పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సీతానగరం బస్టాండ్ సెంటర్‌లో తెలుగుదేశం నాయకులు పెందుర్తి దేవదాసు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకుని బాణసంచా పేల్చారు. రఘుదేవపురంలో తెలుగుదేశం నాయకులు ఉపసర్పంచ్ కాండ్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

ప్రపంచాభివృద్ధిలో స్థిర సామాజికాభివృద్ధి ముఖ్యం

అక్కు మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యుడు ఎస్.టేకి



సదస్సులో ప్రసంగిస్తున్న నన్నయ ఆచార్యుడు టేకి

దివాన్‌చెరువు: ప్రపంచాభివృద్ధిలో స్థిర సామాజిక ఆర్థికాభివృద్ధి ముఖ్యమైన అంశమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యుడు ఎస్.టేకి అన్నారు. ఇండోనేషియాలోని బాలీలో ఈనెల 23నుంచి 25వరకు జరిగిన అంతర్జాతీయ సదస్సులో టేకి పాల్గొని తిరిగి వచ్చారు. ఈసందర్భంగా సోమవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 200మంది పరిశోధకులు పాల్గొన్న ఈ సదస్సులో స్థిర సామాజిక ఆర్థికాభివృద్ధిలో ప్రకృతి సిద్ధ పర్యాటకరంగం ప్రాధాన్యత అనే అంశంపై తాను ప్రసంగించానన్నారు. ప్రకృతి సిద్ధ పర్యాటకరంగం అభివృద్ధి ద్వారా అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసీల జీవన ప్రమాణాలను మెరుగుపర్చవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని మారేడుమిల్లి ప్రకృతి సిద్ధ పర్యాటక ప్రాజెక్టు(వనవిహారి) ఆదివాసీలు, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్న విషయం సదస్సులో వివరించానన్నారు. ఈ ఆదాయంతోపాటు అడవుల్లో లభ్యమయ్యే చింతపండు, కరక్కాయ, కుంకుడు, తేనె తదితర అటవీ ఉత్పత్తులను సేకరించి వారి ఆదాయ వనరులను పెంపొందించుకుంటున్నారని చెప్పారు. తద్వారా వారి సామాజిక ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చేందుకు వీలు కల్గుతుందన్నారు. లఘు పరిశ్రమలు అభివృద్ధి పర్చుకోవడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. ఇటువంటి ప్రాజెక్టులను ప్రపంచవ్యాప్తంగా ప్రవేశపెట్టి అమలుచేయడం ద్వారా ఆయా దేశాలు త్వరితగతిన ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. అంతర్జాతీయ సదస్సులో పాల్గొని తిరిగి వచ్చిన ఆచార్య టేకిని నన్నయ వీసీ ముత్యాలు నాయుడు అభినందించారు.

వరసిద్ధి వినాయకునికి పంచామృతాభిషేకం

దివాన్‌చెరువు: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలోని వరసిద్ధి వినాయకునికి సోమవారం పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కడలి రాఘవులు మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక మందిరంలో నవరాత్రి ఉత్సవాల్లో నాల్గవ రోజున స్వామివారికి పాలు, పెరుగు, తేనె, వంటి విశేష ద్రవ్యాలతో అర్చకులు కొప్పులూరి నరసింహమూర్తి బ్రహ్మత్వంలో అభిషేకాలు జరిగాయి. భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఆస్తి వివాదంలో తండ్రీ కొడుకుల మధ్య ఘర్షణ

సీతానగరం: ఆస్తి వివాదంలో కన్న కొడుకుకు లీగల్ నోటీసు ఇవ్వడంతో తండ్రీ కొడుకుల మధ్య ఘర్షణకు దారితీసింది ఈఘర్షణలో తండ్రి గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. సీతానగరం గ్రామానికి చెందిన వలవల గోపాలం, తన కుమారుడు వలవల నారదపాపారావుకు ఆస్తి విషయంలో లీగల్ నోటీసు ఇవ్వడంతో ఇరువురికి ఘర్షణ జరిగింది ఈ ఘర్షణలో తండ్రి గోపాలం కిందపడడంతో గాయపడ్డారు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొట్లాట కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.



మురుగునీటిలో నడిచివెళ్తున్న మహిళలు



నీటిలో ప్రయాణిస్తున్న వాహనాలు

సమస్యకేదీ పరిష్కారం!

అధ్వానంగా ఆర్‌అండ్‌బీ రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ

చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న రహదారి

పంచాయతీ అధికారులకు పెను సవాల్‌గా మారిన రాజానగరం-కోరుకొండ రహదారి

రాజానగరం: నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో ఆర్‌అండ్‌బీ రహదారి డ్రైనేజీ వ్యవస్థ ఇటు పంచాయతీ అధికారులు, అటు పారిశుధ్య కార్మికులకు పెను సవాల్‌గా పరిణమించింది. స్టేట్‌బ్యాంకు వద్ద ఆర్‌అండ్‌బీ రహదారికి ఉన్న తూరల్లో పూడికను దాదాపు దశాబ్దన్నర కాలంగా తొలగించకపోవడంతో దిగువ ప్రాంతానికి మురుగునీరు ప్రవహించే మార్గం లేక చిన్నపాటి వర్షం వస్తే చాలు మురుగు నీటికి వర్షం నీరు తోడై రహదారి మురుగునీటి మయంగా మారుతోంది. రాజానగరం-కోరుకొండ రోడ్డు పలు వ్యాపార, వాణిజ్య సంస్థల వ్యాపార కార్యకలాపాలకు నిలయంగా మారడంతో గ్రామంలో ఎక్కడా లేనిరీతిలో ఈ రహదారి నిత్యం జన సంచారంతో దర్శనమిస్తుంది.

పూడుకుపోయిన ఆర్‌అండ్‌బీ తూరలు

ఈ రహదారిపై దాదాపు 15ఏళ్ల కిందట వేసిన చిన్నపాటి తూరలు ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడుకుపోయాయి. దీంతో గ్రామంలోని ఎగువ ప్రాంతాలు నుంచి వస్తున్న మురుగు నీరు దిగువ భాగంలోకి ప్రవహించే మార్గం లేక చిన్నపాటి వర్షం పడితేచాలు మురుగునీరు ఆర్‌అండ్‌బీ రహదారిపై నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతూ రహదారిపై రాకపోకలు నిలిచిపోతున్నాయి. పంచాయతీ పారిశుధ్య కార్మికులు తూరల్లో చిక్కుకున్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు తూరలు చిన్నవి కావడంతో ఇబ్బంది కరంగా మారింది. తమ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులంతా రోజంతా శ్రమించిన పూర్తిస్థాయిలో పూడికను తొలగించలేకపోతున్నారు.

కల్వర్టు నిర్మించాలి

గ్రామంలో ప్రధాన సమస్యగా మారిన ఆర్‌అండ్‌బీ రహదారి స్టేట్‌బ్యాంకు వద్ద పూర్వకాలం నుంచి చిన్నపాటి తూరలను తొలగించి కల్వర్టులు నిర్మిస్తే ముంపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించవచ్చని పంచాయతీ కార్యదర్శి కె.హనుమంతరావు తెలిపారు. అంతే కాకుండా దిగువ ప్రాంతాలకు మురుగునీరు పోయే మార్గాలను రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, నివాసస్థల యజమానులు పూడ్చిపెట్టడంతో తరచూ ఈ సమస్య తలెత్తుతుందని ఆయన పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు సహకరిస్తే ఈ ప్రాంతంలో నెలకొన్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.



రాష్ట్ర మంత్రులతో కలిసి విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న చైతన్యరాజు



రాజానగరంలో మిఠాయిలు పంచుతున్న దేశం నాయకులు

నంద్యాల విజయంతో అంబరాన్నంటిన దేశం సంబరాలు

రాజానగరం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో మండల టీడీపీ శ్రేణులు ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. మండల జన్మభూమి కమిటీ కన్వీనర్ బచ్చు ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం నాయకత్వంలో స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లోని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టీడీపీ నాయకులు దొండపాటి లాజర్, నీలపాల అరవరాజు, బైరెడ్డి మల్లిబాబు, గమిడి సత్యనారాయణ, కల్లపల్లి రామకృష్ణ, వీపు అప్పారావు, కొంతం నర్సింహరావు, తోటకూర నాగేశ్వరరావు మెయిన్ రోడ్డులోని వ్యాపారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

నంద్యాల గెలుపుపై చైతన్యరాజు హర్షం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తించారని నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని శాసన మండలిలో ప్రభుత్వ మాజీ విప్ కేవీవీ సత్యనారాయణరాజు(చైతన్యరాజు), ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కె.రవి కిరణ్ వర్మ అన్నారు. నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికి నవ్యాంధ్రప్రదేశ్‌కు రాజధాని నిర్మాణం చేయడం, నదుల అనుసంధానం, పోలవరం ప్రాజెక్టు అమలుకు చంద్రబాబు చేసిన కృషిని ప్రజలు గుర్తించారన్నారు. కాకినాడ నగర పాలక సంస్థకు జరుగుతున్న ఎన్నికల్లో కూడా తెలుగుదేశంపార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

30న 'అక్కు'లో ప్రీరిపబ్లిక్ డే పరేడ్

దివాన్‌చెరువు: నన్నయ విశ్వవిద్యాలయంలో ఈనెల 30న ప్రీరిపబ్లిక్ డేపరేడ్ నిర్వహిస్తున్నట్లు నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ 30న ఉదయం 9గంటలకు విద్యార్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించబడుతుందని చెప్పారు. ఉభయగోదావరి జిల్లాల్లోని ఆసక్తి కలిగిన విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని వీసీ కోరారు. ఈ పరేడ్‌కు వచ్చే విద్యార్థులకు నిర్వహించే పరీక్షల వివరాలను ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ నిట్టల కిరణ్‌చంద్ర తెలిపారు. విద్యార్థుల ఎత్తు 160-175 సెంటీమీటర్లు విద్యార్థినుల ఎత్తు 150-165 సెంటీమీటర్లు ఉండాలన్నారు. అలాగే పరుగులో 10నిమిషాల వ్యవధిలో 1.5కిలోమీటర్లు పరిగెత్తాలని మార్చ్‌పాస్ట్ 20నిమిషాలు ఉంటుందని హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ప్రావీణ్యం ఉండాలన్నారు. దీనితోపాటు కళానైపుణ్యాలలో ప్రవేశం ఉండాలన్నారు. కార్యక్రమానికి ప్రోగ్రాం అధికారులు కేంద్ర అధికార ప్రతినిధిగా ఆర్.గోకులకృష్ణన్, రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ పి.రామచంద్రరావు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ పీవీ కృష్ణారావు పాల్గొంటారన్నారు.

అభివృద్ధిని ప్రజలు స్వాగతిస్తున్నారు

టీడీపీ కార్యదర్శి బుడ్డిగ అప్పారావు

దివాన్‌చెరువు: ప్రజలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను స్వాగతిస్తున్నారని నంద్యాల ఉప ఎన్నికలో దేశం పార్టీకి ఘనవిజయం చేకూర్చడం ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేశారని జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ అప్పారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వంక మల్లికార్జునస్వామి, మండల టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు ఎం.సత్యానందం అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు అనంతరం సోమవారం వారు విలేఖర్లతో మాట్లాడారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ముందుగానే ఊహించామని చెప్పారు. అయితే ఇంత ఎక్కువ మెజార్టీ రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పడుతున్న అవిశ్రాంత శ్రమే కారణమని చెప్పారు. ఈనెల 29న కాకినాడలో జరుగుతున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూడా ఇదే ఫలితం పునరావృతం అవుతుందన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు కందుల బాబూరాయుడు, మాజీ ఎంపీటీసీ గంగి బ్రహ్మరాజు పాల్గొన్నారు.

ముంపునకు గురవుతున్న పురుషోత్తపట్నం భూములు

చర్యలు తీసుకోవాలంటూ రైతుల ఫిర్యాదు

సీతానగరం: పురుషోత్తపట్నం పైప్‌లైన్ వల్ల తమ పంటభూములు ముంపునకు గురై వరినాట్లు పాడవుతున్నాయని, ఇందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పురుషోత్తపట్నం ప్రాజెక్టు బాధిత రైతులు సీతానగరం తహసీల్దార్ కార్యాలయంలోనూ, పోలీస్‌స్టేషన్‌లోను ఫిర్యాదుచేశారు. పురుషోత్తపట్నం శివారు రామచంద్రపురంలో రామవరపు ఆవ ముంపు, దూళ్లపాడు కాలువ ముంపునీరు బయటికి పోవడానికి పైప్‌లైన్ అడ్డురావడమే కారణమని దీనికి తగు ఏర్పాట్లుచేస్తామని చెప్పిన అధికారులు, మెగాకంపెనీ ఇప్పటి వరకు రైతు సమస్యలకు ఏవిధమైన పరిష్కారం చూపించకపోవడం వల్లే ప్రస్తుతం రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోకపోతే పనులు అడ్డగిస్తామని రైతులు కోడెబత్తుల వరప్రసాద్, కలగర బాలకృష్ణ, నందిపాటి ఉదయభాస్కరరావు తదితరులు హెచ్చరించారు.

వైభవంగా గణపతి నవరాత్రి మహోత్సవాలు



కాపవరంలో గణేషునికి పూజలు చేస్తున్న దృశ్యం

కోరుకొండ: గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 4వరోజు సోమవారం కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వీధిలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈసందర్భంగా స్వామివారి సన్నిధిలో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని వచ్చేనెల 3వ తేదీన లడ్డూల పాట 8వ తేదీని అన్నసమారాధన కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. గణపతి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి పూజలలో వోలేటి మంగేష్, వోలేటిసాయి, వర్ధని, రోహిత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తోంది

బ్రాహ్మణ సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ మాదిరాజు



జగ్గంపేట: కాకినాడ పురపాలక సంస్థ అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర బ్రాహ్మ ణ సేవా సంఘం ఆర్గనైజింగ్‌సెక్రటరీ మాదిరాజు శ్రీనివాస్ అన్నారు. సోమవారం జగ్గంపేటలో జిల్లా యువ బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు మామిళ్ళపల్లి అయ్యప్ప అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్గనైజింగ్ సెక్రటరీ మాదిరాజు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. కాకినాడ స్మార్ట్‌సిటీగా అన్నిరకాలుగా అభివృద్ధి చెందాలంటే బ్రాహ్మణులంతా టీడీపీకి మద్దతు తెలియజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా కోశాధికారి కలగా ప్రభాకరం, కోఆర్డినేటర్ వి.జోగారావు, జిల్లా నాయకులు సోమ సుందరం, వంశీకృష్ణ, రవి పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : నక్షత్రం
రామదుర్గ : పటేల్ సార్
కోరుకొండ:
రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

దివ్యాంగులకు దుస్తులు పంపిణీ



మానసిక వికలాంగులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోరుకొండ: కోరుకొండ మండలం బూరుగుపూడి కన్నా ఆశ్రయ ఫౌండేషన్‌లోని మానసిక వికలాంగులకు రాజమహేంద్రవరంకు చెందిన కల్గిభగవాన్ మానవ సేవా సమితి వారు 50మంది విద్యార్థులకు తెల్లని యూనిఫామ్ దుస్తులు అందజేశారు. మానసిక వికలాంగుల పాఠశాల ఏర్పాటుచేసి వారికి సేవలందిస్తున్న కన్నా ఆశ్రయ ఫౌండేషన్ అధ్యక్షురాలు గంటి శకుంతలా దేవిని వారు అభినందించారు. ఈకార్యక్రమంలో సుబ్బారావు, కంటిపూడి శ్రీనివాస్, శ్రీదుర్గా, హెచ్‌ఎంటీ శ్రీనివాస్, శ్రీదుర్గా ప్రసాద్, సతీష్, కల్గిభగవాన్ మానవసేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

రేపు, ఎల్లుండి 'ఆదిత్య'లో క్యాప్ జెమిని క్యాంపస్ డ్రైవ్

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజ నీరింగ్ క్యాంపస్‌లో ప్రముఖ కంపెనీ క్యాప్ జెమిని బెంగళూరు వారు ఈనెల 30,31 తేదీల్లో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు ఆ విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. తమ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఈఈఈ, ఈసీఈ, సీఎస్ ఈ, ఐటీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఇంటర్వ్యూ ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని, ఇంటర్వ్యూలో ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ టెస్టు, రాత పరీక్ష, సూడోకోడ్ టెస్ట్, టెక్నికల్ టెస్ట్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ ప్రక్రియల ద్వారా ఎంపిక చేస్తారన్నారు. ఒక్క బ్యాగ్‌లాగ్ కూడా లేకుండా 60శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. సమావేశంలో ప్రిన్సిపాళ్లు ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ టికె రామకృష్ణారావు, ఆదిరెడ్డి రమేష్, ప్లేస్‌మెంట్ విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.



నంద్యాల విజయంపట్ల కోరుకొండలో స్వీట్లు పంచుతున్న తెలుగుతమ్ముళ్లు



కోరుకొండలో బైక్‌ర్యాలీ చేస్తున్న తెలుగు తమ్ముళ్ల

కోరుకొండలో తెలుగుతమ్ముళ్ల సంబరాలు

కోరుకొండ: నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించిన సందర్భంలో సోమవారం సాయంత్రం కోరుకొండలో తెలుగుతమ్ముళ్ల సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాతా ప్రభు ఆధ్వర్యంలో కాపవరం, కోరుకొండ సెంటర్లోగల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. పార్టీ కార్యాలయం నుంచి బైక్‌ర్యాలీగా బయలుదేరి కాపవరం,కోరుకొండ, గోనగూడెం గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షుడు మాతా సీతారాముడు, మల్ల అప్పలనర్సారావు, రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైరెడ్డి రాంబాబు, పరస శ్రీనివాస్, తెలగంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'టెక్‌ఫెస్ట్ పోలీ వేద-2కె17' విడుదల

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్‌లో పాలిటెక్నిక్ కళాశాలలు సంయు క్తంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి టెక్‌ఫెస్ట్ పోలీ వేద-2కె17 పోస్టర్‌ను ఆ విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌టివివిఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎవి మాధవరావు, విడుదల చేశారు. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భాగస్వామ్యంలేనిదే వేద కార్యక్రమం లేద ని, వినూత్నంగా ఈ పోస్టర్ విడుదల చేయడం ఆనం దంగా ఉందన్నారు. వచ్చేనెల 15,16 తేదీల్లో నిర్వహించే టెక్‌పెస్ట్‌లో విద్యార్థులు తమలోని సృజన, ప్రజ్ఞ పాఠవాల ను ప్రదర్శించి నూతన ఆవిష్కరణలతో ముందుకు రావాలని కోరారు. ఆదిత్య పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కుమార్ మాట్లాడుతూ వివిధ కేటగిరిల్లో మొదటి మూడు స్థానాలు పొందిన వారికి నగదు పురస్కారంతోపాటు జ్ఞాపిక, ప్రశం సాపత్రం అందిస్తామన్నారు.

ముద్రగడను కలవనీయండి

కిర్లంపూడి సర్పంచ్ పెంటకోట నాగబాబు

కిర్లంపూడి: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభాన్ని కలిసేందుకు జగపతినగరం సర్పంచ్ పెంటకోట నాగబాబు సోమవారం వెళ్లగా పోలీసులు ఆయన్ను అడ్డుకుని ముద్రగడను కలవడానికి అనుమతి లేదన్నారు. ఆగ్రహించిన సర్పంచ్ నాగబాబు తాను గ్రామ ప్రథమ పౌరుడినని తనకు అనుమతిలేదని చెప్పడం సరికాదని రోడ్డుపైనే బైఠాయించారు. గ్రామంలో తనకు కూడా విలువలేకుండా పోలీసులు ప్రవర్తించడంపై నిరాశ చెందారు. ఇంతలో సీఐ కాశీ విశ్వనాథం సంఘటనా స్థలానికి చేరుకుని వారికి నచ్చజెప్పడంతో సమస్య సద్దుమణిగింది. పిఠాపురం జేఏసీ నేత గుండా వెంకటరమణ, గౌతు చిన్న తదితరులు రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలపడంతో పోలీసులు వారిని ముద్రగడను కలిసేందుకు అనుమతిచ్చారు.

ఆంధ్రజ్యోతి
4
రాజమహేంద్రవరం సిటీ
మంగళవారం 29/8/2017
రాజమహేంద్రవరం సిటీ ‣ అర్బన్ ‣ దేవీచౌక్ ‣ ప్రకాష్‌నగర్ ‣ కల్చరల్ ‣ లీగల్

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనానికి రుసుము

రాజమహేంద్రవరంసిటీ: వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రక్రియలో ప్లాస్టర్‌ఆఫ్‌పారిస్ విగ్రహాలకు రుసుము చెల్లించాలని నగరపాలక సంస్థ కమిషనర్ విజయ రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో గణపతి నిమజ్జనాల సందర్భంగా మట్టి విగ్రహాల నిమజ్జనానికి నగరపాలక సంస్థకు ఎటువంటి రుసుములు చెల్లించనవసరం లేదని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు రుసుములు వసూలు చేస్తారని చెప్పారు. ఏడడుగుల విగ్రహానికి రూ.2వేలు, 7నుంచి 9అడుగుల విగ్రహాలకు రూ.3వేలు, 9నుంచి 12 అడుగుల విగ్రహాలకు రూ.7.500, 12అడుగులు దాటిన విగ్రహాలకు రూ.10వేలు చెల్లించాలన్నారు. పర్యావరణలో భాగంగా చాలామందికి మట్టివిగ్రహాలకు ప్రాధాన్యమిచ్చారని వారందరినీ అభినందిస్తున్నానన్నారు.

అర్హులైన వారికి కొత్తరేషన్‌కార్డుల జారీ

ప్రజావాణిలో ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్

రాజమహేంద్రవరం అర్బన్: అర్హులైన వారికందరికీ తప్పనిసరిగా రేషన్‌కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి వినతులు స్వీకరించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేవారి అర్హత లను పరిశీలించి ప్రభుత్వ అనుమతి రాగానే కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తామన్నారు. ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారు అధికంగా ఉంటున్నారని, వీరికి స్థలాలు కేటాయించలేమని స్పష్టం చేశారు. అర్హతను బట్టి అన్నీ పరిశీలించి దశలవారీగా ఇళ్ల నిర్మాణాలకు అన్ని చర్యలు చేపడతామన్నారు. కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేవారు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డును దరఖాస్తుతో జతపర్చాల్సి ఉంటుందన్నారు. వితంతు పింఛన్లు కోరేవారు తప్పనిసరిగా భర్త చనిపోయిన ధ్రువీకరణ పత్రం దరఖాస్తుకు జతచేయాల్సి ఉందన్నారు. ఇళ్ల కోసం దరఖాస్తులు అందజేసే వారి దరఖాస్తులన్నింటినీ కంప్యూటరీకరిస్తున్నామన్నారు. ఒకసారి దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. 44వ డివిజన్‌లో ఉంటున్న భీమవరపు నూకరత్నం తాను అద్దెకు ఉంటున్న సమయంలో తనకు ఇల్లు మంజూరు చేసినట్టు తెలియజేశారని, ఇప్పుడు ఇల్లు మంజూరుకాలేదని అంటున్నారని, తన వినతి పరిశీలించాలని కోరారు. దొడ్డిగ రత్నకుమారి తాను చాలా పేదరికంలో ఉన్నానని, విద్యార్థులకు నిత్యం నృత్యం నేర్పుతూ జీవనోపాధి చేసుకుంటున్నానని, తనను ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. ప్రజావాణిలో ఇళ్లు, పింఛన్లు కోసం ఎక్కువ మంది దరఖాస్తులు అందజేశారు. డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.వరప్రసాద్, కేఆర్‌సీ తహసీల్దార్ వెంకటలక్ష్మి, అర్బన్ తహసీల్దార్ టి.రాజేశ్వరరావు, హౌసింగ్ ఈఈ డి.సోములు పాల్గొన్నారు.



వృద్ధులకు గొడుగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

వృద్ధులకు గొడుగుల పంపిణీ

రాజమహేంద్రవరం సిటీ: లయన్స్‌క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో వృద్ధులకు గొడుగులు పంచారు. సినీ హీరో సుమన్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని లాలాచెరువు స్వర్ణాంధ్రలో వృద్ధులకు గొడుగులు, బట్టలు పంచి అన్నదానం చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రాంబాబు, ఎస్.శ్రీనివాస్, దుర్గాదేవి, త్రివేణి, గంగాధర్, వైశశికళ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి జైలు శిక్ష

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో మద్యంతాగి వాహనాలు నడుపుతున్న నలుగురికి ఒక్కొక్కరికీ పదిరోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి గరిమెళ్ల నరసింహారావు తీర్పునిచ్చారు. ట్రాఫిక్ పోలీసుల కథనం ప్రకారం.. ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ ఆధ్వర్యంలో సీఐలు చింతాసూరిబాబు, బాజీలాల్ నగరంలోని 16వ నెంబర్ జాతీయ రహదారి, పలుప్రాంతాల్లో డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 21మందిని అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరుపర్చగా 17మందికి ఒక్కొక్కరికీ రూ.2వేల చొప్పున జరిమానా విధించారు. మిగిలిన నలుగురు గోరక్షణపేటకు చెందిన ఆటోడ్రైవర్ యలమర్తి ప్రసాద్, వీరభద్రనగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ లోలుగు దుర్గాకన్నయ్య, ఆదర్శనగర్‌కు చెందిన కాజాఇమాయత్‌అలీషేక్, తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా కోదాడకు చెందిన లారీడ్రైవర్ ఎండీ జాన్సియాలకు ఒక్కొక్కరికీ పదిరోజులు జైలు, రూ.వెయ్యి చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని, నిందితులను సెంట్రల్‌జైల్‌కు తరలించామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

గిరిజనుల సంక్షేమానికి అన్నివిధాలా కృషి

ఎస్టీ శాసన కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు

రాజమహేంద్రవరం సిటీ: గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి అని విధాలా కృషి చేస్తున్నామని రాష్ట్ర షెడ్యూల్ తెగల శాసన కమిటీ చైర్మన్ మోడెం శ్రీనివాసరావు అన్నారు. తూర్పు ఏజెన్సీ పర్యటనలో భాగంగా సోమవారం ఆయన రాజమహేంద్రవరం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ప్రజలకు అవసరమైన సదుపాయాలను తెలుసుకుని వాటి అమలుకు చర్యలు చేపట్టేందుకు వచ్చామన్నారు. ఇక్కడ ఆరోగ్యం, విద్యా వంటి విషయాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు.

చైనా వస్తువులు బహిష్కరిద్దాం: ఏబీవీపీ

రాజమహేంద్రవరం అర్బన్: చైనా వస్తువుల వాడకాన్ని బహిష్కరించాలని ఏబీవీపీ నగర అభ్యాసవర్గలో నాయకులు తీర్మానించారు. ఏబీవీపీ నగర అభ్యాసవర్గ సమావేశం ఆర్యాపురంలోని రాజేంద్ర సేవా సమితి కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యులు జయచంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చైనా దురాగతాలను విద్యార్థిలోకం అంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. విద్యార్థులు విద్యార్థిదశ నుంచే దేశభక్తి, సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ఏబీవీపీ నగర నూతన కార్యవర్గాన్ని జాతీయ కార్యవర్గసభ్యులు జయచంద్ర ప్రకటించారు. నగర అధ్యక్షుడిగా కె.సురేంద్ర, ఉపాధ్యక్షుడిగా బెజవాడ ప్రణీత్, మురళి, నగర కార్యదర్శిగా సుంకర బాలు, సంయుక్త కార్యదర్శులుగా జి.అరవింద్, వీరేంద్ర, ఆశిష్, కావ్య, మహిళా కన్వీనర్‌గా శాంతి, ట్రైబల్ సెల్ కన్వీనర్‌గా బాలకృష్ణ ఎన్నికయ్యారు.

● సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్‌బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	అర్జున్‌రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	వివేకం

వ్యక్తి ఆత్మహత్య

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక ఆల్‌కాట్ తోటకు చెందిన అప్పారి దుర్గాప్రసాద్(46) గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలో జరిగిన ప్రమాదంలో అప్పారి దుర్గాప్రసాద్ తలకు గాయమై అప్పటినుంచి మానసిక స్థితి బాగోలేదు. ఈ నేపథ్యంలో ఆదివారం నుంచి అతడు కనిపించకపోవడంతో బంధువులు టూటౌన్‌లో ఫిర్యాదు చేశారు. తెల్లవారేసరికి ఆల్‌కాట్‌తోట సమీపంలోని దుర్గాఘాట్ గోదావరిరేవులో దుర్గాప్రసాద్ శవమైతేలాడు. దీంతో పోలీసులు గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. మానసిక స్థితి బాగోకపోవడంవల్లే అతడు గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దుర్గాప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

భర్తపై హత్యాయత్నం కేసు

రాజమహేంద్రవరం సిటీ: భార్యపై విచక్షణారహితంగా దాడి చేసిన ఒక భర్తపై వన్‌టౌన్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదుచేశారు. అన్నపూర్ణంపేటకు చెందిన కుమారిని ఆమె భర్త శ్యామలరావు పైశాచికంగా తీవ్రంగా దాడి చేసిగాయపర్చారు. దీంతో ఆమెను బంధువులు రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: జాంపేట వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఒక మహిళ తీవ్రంగా గాయపడింది. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. ఆనాల వెంకటప్పారావు రోడ్డుకు చెందిన పింగళి వెంకటకనకదుర్గ అనే మహిళ తన స్కూటీపై జాంపేట వెళ్లి వస్తుండగా ఒక బైక్ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో కనకదుర్గ తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆమెను వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం లాలాచెరువు జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బొమ్మూరు పోలీసులు కథనం ప్రకారం.. దివాన్‌చెరువుకు చెందిన ఇంటి వెంకటేశ్వరరావు తన బైక్‌పై రాజమహేంద్రవరం వస్తుండగా మార్గమధ్యలో లాలాచెరువు వద్ద ఏపీ5టీయూ5577 నెంబర్ గల లారీ వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వరరావును స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిద్రమాత్రలు మింగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: క్వారీసెంటర్‌లో యశ్వంత్ ఎన్‌క్లేవ్‌కు చెందిన దంగేటి సునీల్ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. బాధితుడి కథనం ప్రకారం.. అప్పుల బాధ భరాయించలేక అప్పిచ్చిన వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక సోమవారం అతడు నిద్రమాత్రలు మింగేశాడు. గమనించిన స్థానికులు అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ఈపీఎఫ్ కార్మికులకు పెన్షన్ రూ.6500 ఇవ్వాలి'

రాజమహేంద్రవరం సిటీ: ఈపీఎఫ్ కార్మికులకు కనీస పెన్షన్ రూ.6,500 ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 30న దానవాయిపేట పీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్. మోహన్‌రావు, సత్యనారాయణరాజు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మికులనుంచి లక్షలరూపాయలను కాజేసి వందల రూపాయల పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. గతంలో ఈపీఎఫ్ కార్మికులకున్న సౌకర్యాలు కూడా మోదీ ప్రభుత్వం తొలగించిందన్నారు. ఈ సమస్యల పరిష్కారంకోసం 30న ఉదయం పది గంటలకు ధర్నా చేస్తున్నామని, పెన్షనర్లు అంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆధార్ ప్రక్రియ వెనుక విదేశీ మేధావుల కుట్ర

రాజమహేంద్రవరం సిటీ: ఆధార్ ప్రక్రియ వెనుక విదేశీ మేధావుల కుట్రదాగి ఉందని రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశీ బహుళజాతి కంపెనీల వ్యాపారానికి దేశంలో ఆధార్ ద్వారా రాజబాట వేస్తున్నారన్నారు. సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు చేరవేయడానికి సాధనంగా ఆధార్‌ను వినియోగిస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే ఓటర్‌కార్డు, డెత్‌సర్టిఫికెట్‌కు ఆధార్‌ను ఎందుకు అనుసంధానం చేయడంలేదని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఆధార్ కారణంగానే దేశ ఆర్థిక పరిస్థితులకు పెను ప్రమాదం ఉందని, ప్రాథమిక హక్కు విషయంలో సుప్రీంకోర్టు ఒక అధ్యాయనం ద్వారా తిరిగి పరిశీలించేందుకు ఆలోచన చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కాసా రాజు, రమణమూర్తి, రాంబాబు, అప్పన్న, భాస్కర్‌రామ్, శ్రీనివాస్, వెంకటేష్, సూర్యనారాయణ, సుబద్రా, అప్పాయమ్మ పాల్గొన్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

28-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	32-00
వంకాయలు (నలుపు, గులాబి)	22-00
తెల్ల వంకాయలు	22-00
దొమ్మేరు వంకాయలు	30-00
పచ్చిమిర్చి	22-00
బెండకాయలు	16-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	22-00
క్యాబేజీ	20-00
క్యారెట్	44-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	8-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	30-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22-00
కంద	20-00
మునక్కాడ	4-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	18-00
అల్లం	54-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	48-00
కొత్తిమీర కట్ట (హైబ్రీడ్)	14-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

'స్వచ్ఛ రాజమహేంద్రవరానికి సహకరించండి'

రాజమహేంద్రవరం సిటీ: స్వచ్ఛ రాజమహేంద్రవరానికి నగర ప్రజలు సహకరించాలని మేయర్ పంతం రజనీశేషసాయి పిలుపునిచ్చారు. సోమవారం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో తడి, పొడి చెత్త సేకరించే మూడు చక్రాల సైకిళ్లను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచి ఇతర నగరాలను ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రజలు విధిగా వారి ఇళ్లలో తడి, పొడి చెత్తలను వేర్వేరుగా చేసి ఇంటికి వచ్చే చెత్త సేకరణ సైకిళ్లలో నీలిరంగు డెస్టుబిన్‌లో పొడిచెత్తను, ఆకుపచ్చరంగు డెస్టుబిన్‌లో తడిచెత్తను వేయాలని సూచించారు. అనంతరం అదనపు కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆహారపు వ్యర్థాలను తడిచెత్తగాను, ఇనుప వస్తువులు, కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు తదితర వాటిని పొడి చెత్తగాను గుర్తించి సేకరించాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఫణిరామ్, శానిటరీ సూపర్‌వైజర్‌లు నారాయణరావు, శ్రీనివాసరావు, కార్పొరేటర్ రెడ్డిపార్వతి, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.


తడిపొడి చెత్త సేకరణ సైకిళ్లను ప్రారంభిస్తున్న మేయర్

దేరాబాబాకు వ్యతిరేకంగా 'ఆదిత్య' విద్యార్థుల ర్యాలీ

రాజమహేంద్రవరం అర్బన్: బాబా గుర్మీత్‌సింగ్ అనుచరులు ఇటీవల బీహార్, పంజాబ్, ఢిల్లీ నగరాల్లో ప్రభుత్వ ఆస్తులను తగలబెట్టి విధ్వంసాన్ని సృష్టించడంతోపాటు అనేకమంది మరణానికి కారణమైన సంఘటనను ఖండిస్తూ సోమవారం రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు. డీలక్స్ సెంటర్ నుంచి వన్‌టౌన్ పోలీస్టేషన్, పాతకూరగాయల మార్కెట్, నల్లమందు సందు సెంటర్, కోటగుమ్మం మీదుగా పుష్కరఘాట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌పీ గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే మన ఆస్తులను మనమే ధ్వంసం చేసుకున్నట్టు అవుతుందన్నారు. ఈ విషయంపై ప్రజల్లో చైతన్యం తేవడానికి, కపట బాబాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని హెచ్చరించడానికి ఈ ర్యాలీ నిర్వహించినట్టు వెల్లడించారు. ప్రిన్సిపాల్స్ కేసీ సాగర్, సి.ఫణికుమార్, ఎన్‌ఎస్‌ఎస్ పీవో జీవీఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రోజుకో మట్టి గణపతికి లడ్డూ బహుమతి

గోదావరి సిటీ: ఉభయగోదావరి జిల్లాలో పర్యావరణానికి హాని చేయని ఎకోఫ్రెండ్లీ వినాయకునికి 25కిలోల రెడ్ గణేశా భారీ లడ్డూను 93.5 రెడ్‌ఎఫ్‌ఎమ్ నవరాత్రుల 9రోజులపాటు బహుకరిస్తోంది. ఈ కార్యక్రమాన్ని సురుచిఫుడ్స్ తాపేశ్వరం వారి సహకారంతో సింగంశెట్టి ఇంటీరియర్స్ శ్రీకార్తికేయ ట్రేడింగ్ సౌజన్యంతో నాలుగు రోజులుగా నిరహిస్తున్నామని రెడ్‌ఎఫ్‌ఎం స్టేషన్ హెడ్ శ్రీనివాస్ నిహార్ అన్నారు. మట్టి వినాయకుడితో మండపాలు నిర్మించిన వారు 99857 44668 అనే నెంబర్‌కి వాట్సప్ చేస్తే ఆయా మండపాలను ఎంపిక చేసి లడ్డూను బహుకరిస్తున్నామన్నారు. ఆదివారం నిడదవోలు మండలం అట్లపాడులో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీకి అందించామన్నారు. సోమవారం రాజమహేంద్రవరంలో జాంపేట గణేష్‌చౌక్ శ్రీగణేష్ ఉత్సవ కమిటీకి లడ్డూను అందించామన్నారు. కార్యక్రమంలో అడ్మిన్ మేనేజర్ నాగేశ్వరరావు, ఆర్‌జె మురళీ, శ్రీనుమామా, గ్రూప్ హెడ్ బుచ్చిబాబు, మార్కెటింగ్ మేనేజర్ వంశీ, ఇతర రెడ్‌ఎఫ్‌ఎం సిబ్బంది పాల్గొన్నారు.


25 కిలోల లడ్డూను బహుకరిస్తున్న దృశ్యం


జంతువుల పునరావాస కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మేయర్

వారంలోగా పందులు, పశువులను
పునరావాస కేంద్రానికి తరలించాలి: మేయర్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరంలో సంచరిస్తున్న పందులు, పశువులను వారంరోజుల్లోగా జంతువుల పునరావాస కేంద్రానికి తరలించాలని మేయర్ పంతం రజనీశేషసాయి అన్నారు. కొండగుంటూరులో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన జంతువుల పునరావాస కేంద్రాన్ని కమిషనర్ విజయరామరాజుతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి అటంకం కలిగించకుండా జంతువుల సంరక్షణ పోషణ ఉండాలని, ఈ కేంద్రంలో విద్యుత్, నీటి సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ ఓంప్రకాష్, డిప్యూటీ కమీషనర్ ఎంవీడీ ఫణిరామ్, ఎంహెచ్‌వో డాక్టర్ ఇందిరా, శానిటరీ సుపర్‌వైజర్ నారాయణరావు, ఎంఈ సత్యకుమారి, మేనేజర్ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కోసూరి చండీప్రియ, కడలి రామకృష్ణ, మానుపాటి తాతారావు, రెవెన్యూ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

మహ్మద్ ఖాసీమ్‌కు మధర్‌థెరిస్సా అవార్డు

రాజమహేంద్రవరం సిటీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సృజనాత్మకత, సాంస్కృతికశాఖ ఫిలాంత్రఫిక్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వమాత మధర్‌థెరిస్సా జాతీయ అవార్డుకు రాజమహేంద్రవరానికి చెందిన బీసీ ప్రజాసంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మహ్మద్ ఖాసీమ్ ఎంపికయ్యారు. ఈ మేరకు విజయవాడలో సోమవారం ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు అద్దంకి రాజా, స్కోర్‌మోర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ తుర్లపాటి పట్టాభిరామ్, నటుడు పిల్లిప్రసాద్‌ల నుంచి ఖాసీమ్ అవార్డునందుకున్నారు. ఇప్పటివరకూ 76మంది పేద విద్యార్థులను దత్తత తీసుకుని వారి చదువుకయ్యే ఖర్చులను అందించడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం వంటి సేవలకు గుర్తింపుగా ఖాసీమ్‌కు ఈ అవార్డు లభించింది. దీనిపై బీసీ ప్రజా సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు మేరపురెడ్డి రామకృష్ణ, ఆర్‌వి.ప్రసాదరావు, వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

దళితుల రిజర్వేషన్ 18శాతానికి పెంచాలి

ఎస్టీ శాసనసభా కమిటీకి వినతిపత్రం అందజేత

రాజమహేంద్రవరం అర్బన్: రాష్ట్ర షెడ్యూల్డు తెగల(ఎస్టీ) శాసనసభా కమిటీని సోమవారం రాష్ట్ర దళిత 18శాతం రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. రాజమహేంద్రవరంలోని లాహాస్పిన్ హోటల్‌లో ఉన్న ఎస్టీ శాసనసభా కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సభ్యులు ఎమ్మెల్సీలు టి.రత్నాభాయి, బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే వంతల రాజేశ్వరిలను సమితి అధ్యక్షుడు బేతాళ వెంకటేశ్వరరావు కలసి వినతిపత్రం అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళితులకు 15శాతం రిజర్వేషన్లు కల్పించారని, అప్పటినుంచి ఇప్పటివరకూ జనాభా పెరిగిందని, చదువులు పెరిగాయని, దీంతో రిజర్వేషన్లు సరిపోక నిరుద్యోగ సమస్య ఎక్కువైందని అన్నారు. ప్రస్తుతం ఈ రిజర్వేషన్లు సరిపోనందున దళితుల రిజర్వేషన్లు 18శాతానికి పెంచాలని, దీనికి ఎస్టీ శాసనసభా కమిటీ మద్దతు ఇవ్వాలని శాసనసభలో తీర్మానం చేసేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ తొత్తరపూడి రమణ, జిల్లా అధ్యక్షుడు యర్రా రామకృష్ణ, ఉపాధ్యక్షుడు చెన్నా వెంకటరమణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొండపాటి కష్ణాఫర్, బొర్రా సుబ్బారావు పాల్గొన్నారు.

డాక్టర్ గూటం స్వామికి తెలుగుభాషా పురస్కారం



గోదావరి సిటీ: ప్రముఖ కవి రచయిత తెలుగుభాషాభివృద్ధి సమితి అధ్యక్షుడు డాక్టర్ గూటం స్వామికి రాష్ట్రప్రభుత్వం తెలుగుభాషా పురస్కారాన్ని ప్రకటించిందని ఈ మేరకు రాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంచాలకులనుంచి ఉత్తర్వులు అందుకున్నట్టు డాక్టర్ స్వామి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా స్వామిని శ్రీరంగపట్నం ప్రధానోపాధ్యాయులు ఎం.నరసింహారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ మద్దాల యేసురాజు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనానికి రుసుము

రాజమహేంద్రవరంసిటీ: వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రక్రియలో ప్లాస్టర్‌ఆఫ్‌పారిస్ విగ్రహాలకు రుసుము చెల్లించాలని నగరపాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో గణపతి నిమజ్జనాల సందర్భంగా మట్టి విగ్రహాల నిమజ్జనానికి నగరపాలక సంస్థకు ఎటువంటి రుసుములు చెల్లించనవసరం లేదని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు రుసుములు వసూలు చేస్తారని చెప్పారు. ఏడడుగుల విగ్రహానికి రూ.2వేలు, 7నుంచి 9అడుగుల విగ్రహాలకు రూ.3వేలు, 9నుంచి 12 అడుగుల విగ్రహాలకు రూ.7.500, 12అడుగులు దాటిన విగ్రహాలకు రూ.10వేలు చెల్లించాలన్నారు. పర్యావరణలో భాగంగా చాలామందికి మట్టివిగ్రహాలకు ప్రాధాన్యమిచ్చారని వారందరినీ అభినందిస్తున్నానన్నారు.

అర్హులైన వారికి కొత్తరేషన్‌కార్డుల జారీ

ప్రజావాణిలో ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్

రాజమహేంద్రవరం అర్బన్: అర్హులైన వారికందరికీ తప్పనిసరిగా రేషన్‌కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రజవాణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి వినతులు స్వీకరించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేవారి అర్హతలను పరిశీలించి ప్రభుత్వ అనుమతి రాగానే కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తామన్నారు. ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నవారు అధికంగా ఉంటున్నారని, వీరికి స్థలాలు కేటాయించలేమని స్పష్టం చేశారు. అర్హతను బట్టి అన్నీ పరిశీలించి దశలవారీగా ఇళ్ల నిర్మాణాలకు అన్ని చర్యలు చేపడతామన్నారు. కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేవారు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డును దరఖాస్తుతో జతపర్చాల్సి ఉంటుందన్నారు. వితంతు పింఛన్లు కోరేవారు తప్పనిసరిగా భర్త చనిపోయిన ధ్రువీకరణ పత్రం దరఖాస్తుకు జతచేయాల్సి ఉందన్నారు. ఇళ్ల కోసం దరఖాస్తులు అందజేసే వారి దరఖాస్తులన్నింటినీ కంప్యూటరీకరిస్తున్నామన్నారు. ఒకసారి దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. 44వ డివిజన్‌లో ఉంటున్న భీమవరపు నూకరత్నం తాను అద్దెకు ఉంటున్న సమయంలో తనకు ఇల్లు మంజూరు చేసినట్టు తెలియజేశారని, ఇప్పుడు ఇల్లు మంజూరుకాలేదని అంటున్నారని, తన వినతి పరిశీలించాలని కోరారు. దొడ్డిగ రత్నకుమారి తాను చాలా పేదరికంలో ఉన్నానని, విద్యార్థులకు నిత్యం నృత్యం నేర్పుతూ జీవనోపాధి చేసుకుంటున్నానని, తనను ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. ప్రజవాణిలో ఇళ్లు, పింఛన్లు కోసం ఎక్కువ మంది దరఖాస్తులు అందజేశారు. డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.వరప్రసాద్, కేఆర్‌సీ తహసీల్దార్ వెంకటలక్ష్మి, అర్బన్ తహసీల్దార్ టి.రాజేశ్వరరావు, హౌసింగ్ ఈఈ డి.సోములు పాల్గొన్నారు.



వృద్ధులకు గొడుగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

వృద్ధులకు గొడుగుల పంపిణీ

రాజమహేంద్రవరం సిటీ: లయన్స్‌క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో వృద్ధులకు గొడుగులు పంచారు. సినీ హీరో సుమన్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని లాలాచెరువు స్వర్ణాంధ్రలో వృద్ధులకు గొడుగులు, బట్టలు పంచి అన్నదానం చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రాంబాబు, ఎస్.శ్రీనివాస్, దుర్గాదేవి, త్రివేణి, గంగాధర్, వై.శశికళ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి జైలు శిక్ష

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో మద్యంతాగి వాహనాలు నడుపుతున్న నలుగురికి ఒక్కొక్కరికీ పదిరోజుల చొప్పున జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి గరిమెళ్ల నరసింహారావు తీర్పునిచ్చారు. ట్రాఫిక్ పోలీసుల కథనం ప్రకారం.. ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ ఆధ్వర్యంలో సీఐలు చింతాసూరిబాబు, బాజీలాల్ నగరంలోని 16వ నెంబర్ జాతీయ రహదారి, పలుప్రాంతాల్లో డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 21మందిని అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరుపర్చగా 17మందికి ఒక్కొక్కరికీ రూ.2వేల చొప్పున జరిమానా విధించారు. మిగిలిన నలుగురు గోరక్షణపేటకు చెందిన ఆటోడ్రైవర్ యలమర్తి ప్రసాద్, వీరభద్రనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ లోలుగు దుర్గాకన్నయ్య, ఆదర్శనగర్‌కు చెందిన కాజాఇమాయత్‌ఆలీషేక్, తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా కోడూరుకు చెందిన లారీడ్రైవర్ ఎండీ జాన్మియాలకు ఒక్కొక్కరికీ పదిరోజులు జైలు, రూ.వెయ్యి చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని, నిందితులను సెంట్రల్‌జైల్‌కు తరలించామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

గిరిజనుల సంక్షేమానికి అన్నివిధాలా కృషి

ఎస్టీ శాసన కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు

రాజమహేంద్రవరం సిటీ: గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి అని విధాలా కృషి చేస్తున్నామని రాష్ట్ర షెడ్యూల్ తెగల శాసన కమిటీ చైర్మన్ మోడెం శ్రీనివాసరావు అన్నారు. తూర్పు ఏజెన్సీ పర్యటనలో భాగంగా సోమవారం ఆయన రాజమహేంద్రవరం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ప్రజలకు అవసరమైన సదుపాయాలను తెలుసుకుని వాటి అమలుకు చర్యలు చేపట్టేందుకు వచ్చామన్నారు. ఇక్కడ ఆరోగ్యం, విద్యా వంటి విషయాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు.

చైనా వస్తువులు బహిష్కరిద్దాం: ఏబీవీపీ

రాజమహేంద్రవరం అర్బన్: చైనా వస్తువుల వాడకాన్ని బహిష్కరించాలని ఏబీవీపీ నగర అభ్యాసవర్గలో నాయకులు తీర్మానించారు. ఏబీవీపీ నగర అభ్యాసవర్గ సమావేశం ఆర్యాపురంలోని రాజేంద్ర సేవా సమితి కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యులు జయచంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చైనా దురాగతాలను విద్యార్థిలోకం అంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. విద్యార్థులు విద్యార్థిదశ నుంచే దేశభక్తి, సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ఏబీవీపీ నగర నూతన కార్యవర్గాన్ని జాతీయ కార్యవర్గసభ్యులు జయచంద్ర ప్రకటించారు. నగర అధ్యక్షుడిగా కె.సురేంద్ర, ఉపాధ్యక్షుడిగా బెజవాడ ప్రణీత్, మురళి, నగర కార్యదర్శిగా సుంకర బాలు, సంయుక్త కార్యదర్శులుగా జి.అరవింద్, వీరేంద్ర, ఆశిష్, కావ్య, మహిళా కన్వీనర్‌గా శాంతి, ట్రైబల్ సెల్ కన్వీనర్‌గా బాలకృష్ణ ఎన్నికయ్యారు.

• సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్‌బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	అర్జున్‌రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	వివేకం

వ్యక్తి ఆత్మహత్య

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక ఆల్‌కాట్ తోటకు చెందిన అప్పారి దుర్గాప్రసాద్(46) గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలో జరిగిన ప్రమాదంలో అప్పారి దుర్గాప్రసాద్ తలకు గాయమై అప్పటినుంచి మానసిక స్థితి బాగోలేదు. ఈ నేపథ్యంలో ఆదివారం నుంచి అతడు కనిపించకపోవడంతో బంధువులు టూటౌన్‌లో ఫిర్యాదు చేశారు. తెల్లవారేసరికి ఆల్‌కాట్‌తోట సమీపంలోని దుర్గాఘాట్ గోదావరిరేవులో దుర్గాప్రసాద్ శవమై తేలాడు. దీంతో పోలీసులు గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. మానసిక స్థితి బాగోకపోవడంవల్లే అతడు గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దుర్గాప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

భర్తపై హత్యాయత్నం కేసు

రాజమహేంద్రవరం సిటీ: భార్యపై విచక్షణారహితంగా దాడి చేసిన ఒక భర్తపై వన్‌టౌన్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదుచేశారు. అన్నపూర్ణంపేటకు చెందిన కుమారిని ఆమె భర్త శ్యామలరావు పైశాచికంగా తీవ్రంగా దాడి చేసిగాయపర్చారు. దీంతో ఆమెను బంధువులు రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: జాంపేట వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఒక మహిళ తీవ్రంగా గాయపడింది. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. ఆనాల వెంకటప్పారావు రోడ్డుకు చెందిన పింగళి వెంకటకనకదుర్గ అనే మహిళ తన స్కూటీపై జాంపేట వెళ్లి వస్తుండగా ఒక బైక్ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో కనకదుర్గ తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆమెను వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం లాలాచెరువు జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బొమ్మూరు పోలీసులు కథనం ప్రకారం.. దివాన్‌చెరువుకు చెందిన ఇంటి వెంకటేశ్వరరావు తన బైక్‌పై రాజమహేంద్రవరం వస్తుండగా మార్గమధ్యలో లాలాచెరువు వద్ద ఏపీ5టీయూ5577 నెంబర్ గల లారీ వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వరరావును స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిద్రమాత్రలు మింగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: క్వారీసెంటర్‌లో యశ్వంత్ ఎన్‌క్లేవ్‌కు చెందిన దంగేటి సునీల్ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. బాధితుడి కథనం ప్రకారం.. అప్పుల బాధ బరాయించలేక అప్పిచ్చిన వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక సోమవారం అతడు నిద్రమాత్రలు మింగేశాడు. గమనించిన స్థానికులు అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ఈపీఎఫ్ కార్మికులకు పెన్షన్ రూ.6500 ఇవ్వాలి'

రాజమహేంద్రవరం సిటీ: ఈపీఎఫ్ కార్మికులకు కనీస పెన్షన్ రూ.6,500 ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 30న దానవాయిపేట పీఎఫ్ కార్యాయలం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్. మోహన్‌రావు, సత్యనారాయణరాజు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మికులనుంచి లక్షలరూపాయలను కాజేసీ వందల రూపాయల పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. గతంలో ఈపీఎఫ్ కార్మికులకున్న సౌకర్యాలు కూడా మోదీ ప్రభుత్వం తొలగించిందన్నారు. ఈ సమస్యల పరిష్కారంకోసం 30న ఉదయం పది గంటలకు ధర్నా చేస్తున్నామని, పెన్షనర్లు అంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆధార్ ప్రక్రియ వెనుక విదేశీ మేధావుల కుట్ర

రాజమహేంద్రవరం సిటీ: ఆధార్ ప్రక్రియ వెనుక విదేశీ మేధావుల కుట్రదాగి ఉందని రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ అధ్యక్షుడు మేడాశ్రీనివాస్ ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశీ బహుళజాతి కంపెనీల వ్యాపారానికి దేశంలో ఆధార్ ద్వారా రాజబాట వేస్తున్నారన్నారు. సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు చేరవేయడానికి సాధనంగా ఆధార్‌ను వినియోగిస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే ఓటర్‌కార్డుకు, డెత్‌సర్టిఫికెట్‌కు ఆధార్‌ను ఎందుకు అనుసంధానం చేయడంలేదని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఆధార్ కారణంగానే దేశ ఆర్థిక పరిస్థితులకు పెను ప్రమాదం ఉందని, ప్రాథమిక హక్కు విషయంలో సుప్రీం కోర్టు ఒక అధ్యాయనం ద్వారా తిరిగి పరిశీలించేందుకు ఆలోచన చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కాసా రాజు, రమణమూర్తి, రాంబాబు, అప్పన్న, భాస్కర్‌రామ్, శ్రీనివాస్, వెంకటేష్, సూర్యనారాయణ, సుబద్రా, అప్పాయమ్మ పాల్గొన్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

28-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	32-00
వంకాయలు (నలుపు, గులాబి)	22-00
తెల్ల వంకాయలు	22-00
దొమ్మేరు వంకాయలు	30-00
పచ్చిమిర్చి	22-00
బెండకాయలు	16-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	22-00
క్యాబేజీ	20-00
క్యారెట్	44-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	8-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	30-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 -00
కంద	20-00
ములక్కాడ	4-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	18-00
అల్లం	54-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	48-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	14-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

ఘనంగా గణపతి నిమజ్జనాలు

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో సోమవారం పలు గ్రామాల్లో గణపతి నిమజ్జనాన్ని నిర్వహించారు. కేశవదాసుపాలెం బెల్లంకొండవారి యూత్ ఆధ్వర్యంలో వినాయకుని ఊరేగింపు, బాణసంచా కాల్పులతో ఊరేగించారు మనంగా నిర్వహించారు. అనంతరం అంతర్వేది పుష్కర ఘాట్ వద్ద స్వామివారి నిమజ్జనాన్ని నిర్వహించారు.





రాజోలులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు



మలికిపురం సెంటర్‌లో టీడీపీ సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం



దిండి వైజంక్షన్‌లో టీడీపీ సంబరాలు

టీడీపీ విజయంపై హర్షాతిరేకాలు

రాజోలు: తెలుగుదేశం పార్టీ మూడేళ్ల పాలనకు నంద్యాల విజయమే నిదర్శనమని ఎంపీపీ అనుచూరి పురుషోత్తమ్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందిన సందర్భంగా రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు కోళ్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మరోసారి స్పష్టమైందన్నారు. కాకినాడ ఎన్నికల్లో కూడా టీడీపీ తిరుగులేని విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. తొలుత సంత మార్కెట్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆమె నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీరామ్మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి కట్టా సూరిబాబు, సర్పంచ్‌లు అనుచూరి పురుషోత్తమ్, తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ, టీడీపీ సీనియర్ నాయకులు నల్లి మోహనరావు, బోళ్ల సతీష్‌బాబు, రాజోలు గ్రామశాఖ టీడీపీ అధ్యక్షుడు బేతినీడి శ్రీనివాస్, పొదలాడ నీటి సంఘం అధ్యక్షుడు కాండ్రేగుల కుశులుడు, కోటిపల్లి రత్నమాల, మోకా పార్వతి, గుబ్బల కుమార్, కుంపట్ల చిన్నారి, ఏఎంసీ డైరెక్టర్ ర్యాలి పట్టాభిరామయ్య, మానేపల్లి బాలాజీ వేమా, కొంతం దొరబాబు, కాండ్రేగుల రాము తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం: నంద్యాలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో మండలంలో సంబరాలు నిర్వహించారు. మలికిపురం సెంటర్‌లో భారీస్థాయిలో మందుగుండు కాల్చి మిఠాయిలు పంచారు. మలికిపురం మాజీ సర్పంచ్ ఆర్.సత్యనారాయణరాజు పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.గంగాభవానీ, జడ్పీటీసీ మంగెన భూదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు అడబాల యుగంధర్, సర్పంచ్‌లు కాకి లక్ష్మీదేవి, బందెల పద్మ, మేడిచర్ల శ్రీనివాస్, డాక్టర్ గేదెల వరలక్ష్మి, ఆత్మా చైర్మన్ అడబాల సాయిబాబు, అప్పనీడి పురుషోత్తమరావు, ఆర్.శ్రీనివాసరాజు, బొక్కా గోవిందు, జంపన సత్యనారాయణరాజు, వీరా మల్లిబాబు, యెనుముల సాయి, పిండి సత్యనారాయణ, రావూరి మాణిక్యాలరావు, జక్కంపూడి శ్రీదేవి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దిండి వై జంక్షన్ వద్ద సంబరాలు: నంద్యాల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో దిండి వైజంక్షన్ నుంచి టీడీపీ శ్రేణులు సంబరాలు జరిపారు. జాతీయ రహదారిపై బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. సర్పంచ్ బందెల పద్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దేవ దేవీచిన్నమ్మ, ముదునూరి శ్రీనివాసరాజు, తాడి సురేష్, గోనిపాటి రాజు, కట్టా వెంకట్రాజు, దేవ నరేష్, కట్టా సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వెంటే జనం: నంద్యాలలో ప్రతిపక్ష నాయకుడు జగన్ ఎన్ని ఎత్తులు వేసినప్పటికీ ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటే ఉన్నారని ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. 2019 ఎన్నికల్లో కూడా చంద్రబాబుకే పట్టం కడతారన్నారు. టీడీపీ విజయంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

అంతర్వేది: నంద్యాలలో టీడీపీ విజయం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సఖినేటిపల్లి సెంటర్, అంతర్వేది దేవస్థానం 16 స్తంభాల మండపం వద్ద పలువురు సంబరాలు నిర్వహించారు. పలువురు నాయకులు టీడీపీ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



జలమయంగా మారుతున్న మోరి ఆర్‌అండ్‌బీ రోడ్డు

చిన్నపాటి వర్షానికే రహదారులు చిత్తడి

అంతర్వేది: మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు పల్లపు ప్రాంతాలు నీటమునుగుతున్నాయి. స్మార్ట్‌విలేజ్‌గా అభివృద్ధి చెందుతున్న మోరిలో ఆర్‌అండ్‌బీ రోడ్డు, వందమీటర్ల దూరంలో రోడ్డు నీటమునిగి ప్రయాణికులకు ఇక్కట్లకు గురవుతున్నారు. మోరి మహాలక్ష్మి రైసుమిల్లు, వీవీ మెరక తదితర ఆర్‌అండ్‌బీ రోడ్లు కొద్దిపాటి వర్షానికే నీళ్లు నిలిచి బురదగా మారడంతో కాలినడకన నడిచే ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ, ఆర్‌అండ్‌బీ అధికారులు దృష్టి సారించినట్లయితే వర్షాకాలంలో వాహనదారుల పాట్లు తప్పుతాయని పలువురు సూచిస్తున్నారు. అదేవిధంగా మోరి, శేషారాయుడు కాల్వగట్టు రోడ్డు కూడా వర్షాలతో చిందరవందరగా మారుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చిత్తడిగా రామరాజులంక బాడవ రోడ్డు

మలికిపురం: ఇటీవల మండలంలో కురిసిన వర్షాలకు గ్రామంలోని రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. మండలంలో వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ చిత్తడిగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రామరాజులంక బాడవ రోడ్డు చిత్తడిగా మారడంతో ఈ రోడ్డుగుండా వెళ్లే అప్పనరామునిలంక ప్రజలు, రామరాజులంక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

● సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఏపీ వీఐపీ 2
శంకర్	అర్జున్‌రెడ్డి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	ఫిదా

లక్కవరం:

వేణుగోపాల	వివేకం



ఉపాధ్యాయులు, విద్యార్థుల విరాళం

అంతర్వేది: అంతర్వేది దేవస్థానం గ్రామంలో ఉన్న సెయింట్ మేరీ స్కూలు విద్యార్థులు స్నేహ ఫౌండేషన్ (అంధుల సంస్థ) కు చేయూతనిచ్చారు. సెయింట్ మేరీ స్కూలు ఆవరణలో జరిగిన సమావేశంలో విద్యార్థులు తమ విరాళాల ద్వారా స్పందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆర్థికసాయం రూపంలో స్నేహ ఫౌండేషన్ రూ.1,01,762 అందించారు. సేవా దృక్పథంతో ముందుకొచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు, స్నేహ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. ప్రతిఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం సెయింట్ మేరీ స్కూలు ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఫాదర్ సజీజార్జ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్నేహ ఫౌండేషన్‌కు ఆర్థికసాయం అందజేస్తున్న సెయింట్ మేరీ స్కూలు విద్యార్థులు



తూర్పుపాలెంలో పశువైద్య శిబిరం

పశువైద్య శిబిరం

మలికిపురం: వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి డాక్టర్ ఎం.సాయిభాస్కర్ అన్నారు. తూర్పుపాలెంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ ఒగ్గ ఏసు ప్రారంభించారు. కార్యక్రమంలో పశువులకు గాలికుంటువ్యాధి టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ వి.త్రినాథరావు, ఎంవీ సుబ్బారావు, కార్యదర్శి ఆర్.ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణపతి హోమం

కె.గంగవరం: కె.గంగవరంలో శివాలయంలో సోమవారం గణపతి హోమం నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటిపల్లి డీసీ మాజీ అధ్యక్షుడు నల్లూరి వెంకట తిరుపతి రాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ హోమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ

రాజోలు: చంద్రన్న బీమా ఆపన్నులకు దీమా లాంటిదని మెరకపాలెం సర్పంచ్ అయినవిల్లి విజయలక్ష్మి అన్నారు. మెరకపాలెంకు చెందిన పున్నం సోమమణి(58) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. చంద్రన్న బీమా పథకంలో మంజూరైన రూ.5వేలు నగదును సోమమణి భర్తకు సోమవారం ఆమె అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అడబాల సత్యరమేష్, యెలుమర్తి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్ల పంపిణీ

మలికిపురం: బాష్యం పాఠశాలలో మదర్ థెరిస్సా జయంత్యుత్సవాలను నిర్వహించారు. పేదలకు విద్యార్థులతో దుస్తులు పంపిణీ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వరరావు, గోవిందరాజు, శ్రీనివాస్, విజయ శాంతి తదితరులు పాల్గొన్నారు.



భాష్యం పాఠశాలలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



రైతు సంక్షేమమే హెరిటేజ్ డైరీ లక్ష్యం

రీజియన్ మేనేజర్ అప్పారావు

కోటనందూరు: రైతు సంక్షేమం కోసం హెరిటేజ్ డైరీ కృషి చేస్తోందని డైరీ రీజియన్ మేనేజర్ నాగ అప్పారావు అన్నారు. సోమవారం జగన్నాథపురంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ ద్వారా 2017-18 సంవత్సరానికి తూర్పు, విశాఖ, విజయగనం, శ్రీకాకుళం జిల్లాల్లో ఇంతవరకు రైతులకు రూ.3కోట్లు రుణాలందించామన్నారు. ఇకనుంచి ప్రతినెల కోటి రూపాయలు రుణాలిచ్చేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. ఉత్తరాంధ్ర, తూర్పుగోదావరి జిల్లాలో రోజుకు 2.20లక్షలు లీటర్ల పాలు సేకరిస్తున్నామన్నారు. ట్రస్టు ద్వారా రైతులకు దాణా, దుప్పట్లు పంపిణీ చేస్తున్నారన్నారు. అలాగే స్కాలర్‌షిప్‌లు 253మంది విద్యార్థులకు 2వేలు చొప్పున రూ.5లక్షలు పంపిణీ చేస్తారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దాణా, లోన్స్ అందిస్తున్నామన్నారు. రైతులందరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. అనంతరం జగన్నాథపురంలో హెరిటేజ్ పాలరైతులకు స్టీల్ క్యాన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్ర జోగురత్నం, మాజీ సర్పంచ్ యర్ర చినసత్యనారాయణ, ఏరియా మేనేజర్ నాగప్రభు, హెరిటేజ్ మేనేజర్ శ్రీనువాస్, గొర్లి రాజు, తుంపాల నాగేశ్వరరావు, భీమిరెడ్డి తాతబ్బాయి, గుడివాడ వెంకటేష్, పల్లి నాగేశ్వరరావు, గుడివాడ రాజు, విద్యా కమిటీ ఛైర్మన్ యర్ర సత్యవరహాలబాబు, గుడివాడ గోవిందు పాల్గొన్నారు.

బతుకు భయంతో రాజీవ్‌గృహకల్ప వాసులు

● కుప్పకూలేందుకు సిద్ధంగా ఉన్న గృహ సముదాయం ● నాణ్యత లోపంతో మూన్నాళ్ళ ముచ్చట

● శ్లాబు నుంచి నీరు కారుతున్న గృహాల్లో కాపురాలు చేయలేక అవస్థలు

తుని: పేదల బతుకుల్లో వెలుగు నింపేందుకు నిర్మించిన రాజీవ్ గృహకల్ప గృహాలు నాణ్యతా లోపంతో ఎప్పుడు కూలుతాయో తెలియక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2006లో సుమారు 360 గృహాలను బహుళ అంతస్తుల భవనంగా నిర్మించి లబ్ధిదారులకు అందించారు. నాణ్యతలోపం కారణంగా కట్టిన పదేళ్లకే పెచ్చులు ఊడి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. పేక మేడలా కుప్పకూలితే దీనిలో నివసించే ఎందరో మృత్యువుకు చేరువకాక తప్పని పరిస్థితి అక్కడ నెలకొంది. వర్షాకాలం కావడంతో శ్లాబు మొత్తం నీరు కారిపోతూ భవనమంతా తడిసి ముద్దవుతోంది. ఎప్పుడూ చెమ్మతో ఉండడం వల్ల భవనం ఎప్పుడైనా పడిపోయే ప్రమాముందని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. నాణ్యతా పరీక్షలు జరిపించి తక్షణం మరమ్మతులు చేపట్టాలని గృహకల్పవాసులు కోరుతున్నారు. ఏదైనా జరిగాక హడావడి చేసే అధికార యంత్రాంగం ముందుగా మేల్కొని భవనాల పటిష్టతకు చర్యలు తీసుకోవాలని అంటున్నారు. ఏటిగట్టు ఇసుక ప్రాంతం కావడంతో ప్రమాదపు అంచున తాము కాపురాలు చేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



శిథిలావస్థకు చేరిన గృహ సముదాయలు



ఎప్పుడు కూలిపోతుందో తెలియని రాజీవ్ గృహకల్ప సముదాయాలు

● మినీ ఇంటర్వ్యూ



రేషన్ కార్డుల దరఖాస్తులు ఆన్‌లైన్ చేశాం

డీఎస్ఎస్ఆర్ మూర్తి, మండల సివిల్ సప్లయి అధికారి

● కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు మంజూరు చేస్తారు?
గత జన్మభూమిలో వచ్చిన రేషన్ కార్డుల దరఖాస్తులను ఆన్‌లైన్ చేశాం. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగానే అర్హులందరికి కార్డులు అందిస్తాం.

● డీలర్లకు వచ్చే సరుకుల్లో తూకాల్లో తేడాలను సరిచేశారా?
రేషన్ దుకాణాలకు వచ్చే సరుకుల్లో తూకాలు తేడాలు లేకుండా ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఈ-పోస్ యంత్రాలు ఏర్పాటు చేశాం. దీంతో తూకాల్లో తేడాలు జరిగే సమస్యలుండవు.

● రేషన్ దుకాణాల్లో సరుకులు ఏమేమి ఇస్తున్నారు?
ప్రస్తుతం బియ్యం అందిస్తున్నాం. అంత్యోదయ కార్డులకు బియ్యంతోపాటు చక్కెర అందిస్తున్నాం.

● ప్రతినెల రేషన్ అర్హులైన అందరికీ అందుతుందా?
రేషన్ లబ్ధిదారులకు ప్రతి నెల 1నుంచి 5వ తేదీలోపు 80శాతం మందికి సరుకులు అందించాలని డీలర్లకు ఆదేశించాం. మిగిలిన వారికి 15వ తేదీలోపు అందిస్తున్నారు

● తుని

రేపు, ఎల్లుండి 'ఆదిత్య'లో క్యాప్ జెమిని క్యాంపస్ డ్రైవ్

జగ్గంపేట/గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్‌లో ప్రముఖ కంపెనీ క్యాప్ జెమిని బెంగళూరు వారు ఈ నెల 30,31 తేదీల్లో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు ఆ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. తమ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఈఈఈ, ఈసీఈ, సీఎస్ ఈ, ఐటీ ఫైనల్ ఇయర్ విద్యార్థులను ఇంటర్వ్యూ ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని, ఇంటర్వ్యూలో ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ టెస్టు, రాత పరీక్ష, సూడోకోడ్ టెస్ట్, టెక్నికల్ టెస్ట్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ ప్రక్రియల ద్వారా ఎంపిక చేస్తారన్నారు.

● సినిమా గైడ్

తుని:

వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం

పాయకరావుపేట:

గౌతమ్	దర్శకుడు
సాయిమహల్	గౌతమ్
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

లంబోధరుడికి విశేష పూజలు

● వేడుకగా నవరాత్రిమహోత్సవాలు ● అలరిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు



డి.పోలవరంలో మట్టితో తయారుచేసిన గణపతి విగ్రహం

తునిరూరల్: గణనాథుని నవరాత్రి వేడుకలు మండలంలోని గ్రామాల్లో వైభవంగా జరుగుతున్నాయి. ఎస్.అన్నవరంలో గణపయ్యకు నిత్యపూజలతోపాటు సామూహిక దీపోత్సవం వేడుక వైభవంగా నిర్వహించారు. డి.పోలవరంలో ఏర్పాటు చేసిన ఎత్తైన మట్టి విగ్రహం భక్తులను ఆకట్టుకుంటుంది. స్వామికి సమర్పించిన లడ్డూప్రసాదం వేలం నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ తెలిపింది. తేటగుంటలో రామమందిరంలో గణనాథుడికి సామూహిక కుంకుమార్చనలతో పాటుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి వేడుకలను పురష్కరించుకుని ఏర్పాటు చేసి ప్రత్యేక ఆధ్యాత్మికక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. తపోవనం సచ్చిదానంద స్వామిజీ పీఠంలో అదిదేవుడికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామిజీ ఆశీర్వచనలు పొందుతున్నారు. మండల వ్యాప్తంగా గణనాథుడి నిమజ్జ కార్యక్రమంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఆలయ కమిటీలకు రూరల్ పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు.

'టెక్‌ఫెస్ట్ పోలీ వేద-2కె17' విడుదల



జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్‌లో పాలిటెక్నిక్ కళాశాలలు సంయు క్తంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి టెక్‌ఫెస్ట్ పోలీ వేద-2కె17 పోస్టర్‌ను ఆ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌టివివిఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎవి మాధవరావు, విడుదల చేశారు. సతీష్‌రెడ్డి మాట్లాడు తూ విద్యార్థుల భాగస్వామ్యంలేనిదే వేద కార్యక్రమం లేద ని, వినూత్నంగా ఈ పోస్టర్ విడుదల చేయడం ఆనం దంగా ఉందన్నారు. వచ్చేనెల 15,16 తేదీల్లో నిర్వహించే టెక్‌పెస్ట్‌లో విద్యార్థులు తమలోని సృజన, ప్రజ్ఞ పాఠవాల ను ప్రదర్శించి నూతన ఆవిష్క రణలతో ముందుకు రావాలని కోరారు. ఆదిత్య పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కుమార్ మాట్లాడుతూ వివిధ కేటగిరిల్లో మొదటి మూడు స్థానాలు పొందిన వారికి నగదు పురస్కారంతోపాటు జ్ఞాపిక, ప్రశం సాపత్రం అందిస్తామన్నారు.

1నుంచి స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు

తొండంగి రూరల్: సెప్టెంబరు 1నుంచి 15 వరకూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో స్వచ్ఛ ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛా విద్యాలయ ఉత్సవాలు నిర్వహించనున్నారు. అన్ని పాఠశాలల్లో ఏర్పాట్లు చేయవలసిందిగా మండల విద్యాశాఖ అధికార్లకు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు అందాయి. పదిహేను రోజులపాటు నిర్వహించే పక్షోత్సవాలకు ప్రణాళిక సిద్ధం చేసింది. విద్యార్థులతో స్వచ్ఛప్రతిజ్ఞ చేయించడం, ప్రేరణాత్మక వీడియోలు, యూట్యూబ్‌లోని 6రకాల పాటలు, పాఠశాలలో నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను ప్రభుత్వం క్షేత్రస్థాయికి పంపించాలి. ప్రజాప్రతినిధులు, అధికార్లు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో స్వచ్ఛ విద్యాలయం-ఆరోగ్యకరంపై అవగాహన కార్యక్రమాలు న్విహించాలి. వనమహోత్సవం పరిశుభ్రత, దాతల సహకారంతో మంచినీటి సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవలసి ఉంటుంది. 1నుంచి 15వ తేది వరకూ ప్రభుత్వం ఇచ్చిన రోజువారీ కార్యక్రమాలు నిర్వహించాలి. బడిరుణం తీర్చుకుందాం కార్యక్రమం ద్వారా పాఠశాల అవసరాలను సమాజానికి తెలిపి దాతల ద్వారా ఆ సదుపాయాలు కల్పించేటట్లు కృషి చేయాలి. ప్రభుత్వం ఎస్సీఆర్‌టీ ద్వారా యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసిన ఆరు పాటలను విద్యార్థులకు నేర్పించి ప్రచారం కల్పించాలి. మండలంలో స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకొన్నామని ఎంఈవో షేక్ బాబ్జి తెలిపారు. ఇప్పటికే ప్రధానోపాధ్యాయులకు తగిన సూచనలు జారీ చేశామన్నారు

వైసీపీకి ఇక భవిష్యత్తు లేదు

టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ

తొండంగి అర్బన్: రాష్ట్రంలో ఇక వైసీపీకి భవిష్యత్తు లేదని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మురాలశెట్టి సత్యనారాయణ అన్నారు. సోమవారం నంద్యాల ఫలితంపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాలలో గెలుస్తామని ఆ పార్టీ బీరాలు పలికిందని అయినా నంద్యాల ప్రజలు జగన్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్రాభివృద్ధికే ప్రజలు పెద్దపీట వేస్తారని నంద్యాల ఎన్నికల ద్వారా తేటతెల్లం చేశారన్నారు. వైసీపీ నేతలంతా రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు టీడీపీలోకి రావాలని పిలుపునిచ్చారన్నారు. జగన్‌ను తెలుగు ప్రజలు నమ్మబోరన్నారు. కార్యక్రమంలో దూలం బుజ్జి, భేరి శ్రీపతి, చీకట్ల చక్రరావు, కామిరెడ్డి సింహాద్రి, నాగం నాగబాబు మాట్లాడుతూ కాకినాడలోనూ ఇదే ఫలితం రాబోతోందని అన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకోవాలి

ఐసీడీఎస్ సీడీపీవో అమ్మాజీ



సీమంతాలు జరిపిస్తున్న సీడీపీవో

తుని: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సక్రమంగా తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో జె.అమ్మాజీ అన్నారు. స్థానిక అమ్మాజీపేట సెక్టార్‌లో దిబ్బలపాలెంలో సీమంతాలు, అన్నప్రాసనలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత సమస్యలు తలెత్తకుండా కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంలో సమతుల్యత పాటించినప్పుడే ఆరోగ్యం ఉంటారన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు జరిపించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్ వైజర్ ఎండీ సుల్తాన్‌బీబీ, కె.కుమారి, పి.ఉమాపార్వతి, పి.లక్ష్మి, బి. నారిమణి, ఆర్.సత్యకళ, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్నబీమా అందజేత



చంద్రన్న బీమా అందజేస్తున్న బెన్నేశ్వరరావు

కోటనందూరు: కాకరాపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన ఆకాసు చంటి మృతి చెందడంతో కొడుకు వెంకటేశ్వరరావుకు తక్షణ ఆర్థిక సహాయం క్రింద చంద్రన్నబీమాలో రూ.5వేలు నగదును జన్మభూమి కమిటీ సభ్యులు వాసం బెన్నేశ్వరరావు అందజేశారు. మిగిలినది తక్షణమే అందజేసేందుకు చర్యలు తీసుకుంటారని బీమామిత్ర కుమారి తెలిపారు. కార్యక్రమంలో సామినీడు కృష్ణార్జున, వాసం మణిబాబు పాల్గొన్నారు.

ఘనంగా గణేశ్ నిమజ్జనం

తొండంగి రూరల్: ఏవీ నగరం కల్యాణ వేంకటేశ్వరుని ఆలయప్రాంగణంలో పూజలందుకొన్న గణనాథుడ్ని సోమవారం ఘనంగా నిమజ్జనం చేశారు. గణనాథుడికి పూజలు నిర్వహించి ప్రత్యేక పదార్థాలు నివేదించారు. అనంతరం వాహనంపై ఉంచి గ్రామ వీధుల్లో ఊరేగింపు జరిపారు. బాజా భజంత్రీలు, బాణాసంచా కాల్పులు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యనమల నాగేశ్వరరావు, యనమల ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు యనమల శివరామకృష్ణన్, అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ యనమల రాజేష్, సర్పంచ్ వెంకటరమణ, తలపంటి అప్పారావు, వరహాలు, శేషు పాల్గొన్నారు.

'నంద్యాల'లో విజయంపై టీడీపీ సంబరాలు

● కాకినాడ ఎన్నికల్లోను విజయం సాధిస్తాం ● బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి వేడుకలు జరుపుకున్న నాయకులు, కార్యకర్తలు



తునిలో కేక్ కట్‌చేస్తున్న యనమల శివరామకృష్ణన్



తొండంగి అర్బన్‌లో విజయోత్సవ సంబరాలు



అన్నవరంలో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ శ్రేణులు

తుని: నంద్యాల ఎన్నికల్లో ప్రజలు న్యాయం-ధర్మంవైపే నిలబడి టీడీపీ అభ్యర్థిని గెలిపించారని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నంద్యాల ఎన్నికల విజయంపై సోమవారం ఉత్సవాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి మూడేళ్లయినా జగన్ హైదరాబాద్‌లోనే ఉన్నారని ఈఫలితాలతో జగన్ శాశ్వతంగా హైదరాబాద్‌కే పరిమితం చేయాల్సిన అవసరం ఉందని ఆయనఅన్నారు. ముఖ్యమంత్రినే కాల్చిచంపాలన్న వ్యక్తి ప్రజల బతకనిస్తాడా అని అన్నారు. అనంతరం టీడీపీ నాయకులు అభిమానుల మధ్య కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో తాండవ షుగర్స్ చైర్మన్ సుర్ల లోవరాజు, మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ కుచ్చర్లపాటి జగన్నాథరాజు, సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తిస్వామి, చింతంనీడి అబ్బాయి, మళ్ళ గణేష్, కుక్కడపు బాలాజీ, వంగలపూడి బుజ్జి, చాంబర్ అధ్యక్షుడు తటవర్తి రాజా, సప్పా సత్యనారాయణ, శిల్పరశెట్టి జగన్మోహన్, కూరపాటి రఘు, దిబ్బ శ్రీను, నడిగట్ల సూరిబాబు పాల్గొన్నారు. నంద్యాల గెలుపు 2019 ఎన్నికలకు మలుపు అని తాండవ షుగర్స్ చైర్మన్ సుర్ల లోవరాజు పేర్కొన్నారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ గెలుపుతో తునిలో టీడీపీ శ్రేణులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్నారు. ఈ రెండు ఎన్నికల ఫలితాలతో 2019 ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో మంచి మెజారిటీతో టీడీపీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్‌ను నమ్ముకున్న నేతలు జైలుపాలువ్వడం ఖాయమని విషయని వారు గమనించుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్ ప్రసంగించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి గొల్ల అప్పారావు సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి శ్రీనివాసథియేటర్ మీదుగా చంద్రబాబు, మంత్రి యనమల నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేసుకుంటూ పట్టణమంతా తిరిగారు. కార్యక్రమంలో సిటీకేబుల్ ఎండీచోడిశెట్టి త్రిమూర్తిస్వామి, గాది వరహాలబాబు, నడిగట్ల సూరిబాబు, తమరాన కృష్ణ, ఆవుగడ్డి వెంకటరమణ, మళ్ళ గణేష్, జల్లు వాసు, రంగాలో గోవిందు, సూరంపూడి అప్పారావు, మేకా రామ్మూర్తి, గోపిశెట్టి ప్రసాద్, ఏనుగుల నారాయణరావు, దిబ్బ శ్రీను పాల్గొన్నారు.

తునిరూరల్: నంద్యాల ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మండల గ్రామాల్లో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఎస్.అన్నవరంలో టీడీపీ మండలాధ్యక్షుడు వంగలపూడి బుజ్జి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి గెలుపు సంబరాన్ని నిర్వహించుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వంగలపూడి శ్రీనివాసరావు స్వీట్స్ పంచి ఆనందాన్ని పంచుకున్నారు. తేటగుంటలో సర్పంచ్ గజ్జి అప్పలరాజు, ఆత్మకమిటీ చైర్మన్ గొల్లపల్లి రాంబాబు, సొసైటీ అధ్యక్షుడు గొల్లపల్లి నూకరాజు నంద్యాల గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తు ప్రజల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పట్టం గట్టారన్నారు. తిమ్మాపురం, దొండవాక, రాపాక, డి.పోలవరం గ్రామాల్లో టీడీపీ శ్రేణులు స్వీట్లు పంచుకుని బాణాసంచా పేల్చి గెలుపు సంబరాలు జరుపుకున్నారు.

తొండంగి అర్బన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంపై ఆ పార్టీ శ్రేణులు సోమవారం విజయోత్సవ సంబరాల్లో మునిగి తేలాయి. ఉదయం నుంచే టీవీల వద్ద కూర్చుని ఫలితాలను వీక్షిస్తూ గడిపిన నాయకులు రౌండ్ రౌండ్‌కూ పార్టీ విజయం వైపు దూసుకుపోవడంతో సంబరాలు జరుపుకున్నారు. 27వేలకు పైగా మెజార్టీ సాధించడంతో కార్యకర్తల ఆనందాలకు హద్దులేకుండా పోయింది. బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచి వేడుకలు జరుపుకున్నారు. యనమల కృష్ణుడు మాట్లాడుతూ టీడీపీ చేస్తున్న సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పన్నారు. యడ్ల బేతాళుడు, మురాలశెట్టి సత్యనారాయణ, యన్నా మురళీకృష్ణ, చొక్కా హరిబాబు, సూరాడ రమణ, సూరాడ రాంబాబు, నేమాల దండు, మచ్చర్ల నాగేశ్వరరావు, సారిపల్లి రాంబాబు, ద్రాక్షారపు సత్తిబాబు, పోసిన నందిబాబు, నరహరిశెట్టి సూర్యప్రకాశరావు, కోట్ని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తొండంగి రూరల్: నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడం పట్ల పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. పెరుమాళ్ళపురంలో వైస్ ఎంపీపీ కాలిబోయిన చంద్రరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ ప్రదర్శన జరిపి మిఠాయిలు పంచారు. పరస్పరం ఒకరికొకరు అభినందనలు తెలుపుకొన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుతంత్రాలు పన్నినా టీడీపీని ప్రజలు ఆదరించి అఖండ విజయం చేకూర్చారని చంద్రరావు అన్నారు. చవల రాజేంద్రప్రసాద్, యాదాల సింహాచలం, కొండబాబు, అప్పారావు, శేషారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. బెండపూడిలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సాధనాల నూకరాజు, ఉపసర్పంచ్ బూసాల శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ సాధనాల వీరబాబు, పాలచర్లయర్రబ్బు, గోపి, పాలచర్ల సుబ్బారావు, వెంకట రమణ, సతీష్, వరహాలు కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. ఏవీనగరంలో నంద్యాల విజయంపై కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. యనమల నాగేశ్వరరావు, సర్పంచ్ వెంకటరమణ, యనమల రాజేష్ కార్యకర్తలకు స్వీట్లు పంచి నంద్యాల ఎన్నికల విజయాన్ని ఆనందంగా జరుపుకొన్నారు.

అన్నవరం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని సోమవారం అన్నవరంలో టీడీపీ శ్రేణులు సంబరాలను తొలిపావంచా వద్ద నిర్వహించుకున్నారు. టీడీపీ పట్టణాధ్యక్షుడు వీర్ల సూరిబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు టెంకాయలు కొట్టి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. రేపు కాకినాడలో జరగనున్న ఎన్నికల్లోనూ టీడీపీ విజయం సాధిస్తుందన్నారు. ప్రతిపక్షనేత 15రోజులు నంద్యాలలో మకాం వేసినా ప్రజలు ఆయనను నమ్మలేదన్నారు. కార్యక్రమంలో రాజాల చిట్టిబాబు, నరహరిశెట్టి సూర్యప్రకాష్, మడ్డు వీరబాబు, బొమ్మిడి సత్తిబాబు, బండారు సురేష్, నందిబాబు, చుక్కా అప్పారావు దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరు: నంద్యాలలో టీడీపీ ఘన విజయం సాధించడంతో టీడీపీ మండలాధ్యక్షుడు గాడి రాజుబాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కోటనందూరు, కాకరాపల్లి, బిళ్ళనందూరు, జగన్నాథపురం గ్రామాల్లో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుబాబు మాట్లాడుతూ కాకినాడ ఎన్నికలు కూడా టీడీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఇందుకు నంద్యాల ఎన్నికే నిదర్శనమన్నారు. అలాగే 2019 ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించేందుకు ఇదే నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లగుడు శివకుమారి, మాజీ జడ్పీటీసీ పెంటకోట సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షుడు లెక్కల భాస్కరరావు తెలుగురైతు ఉపాధ్యక్షుడు పోతల సూరిబాబు, సామినీడు కృష్ణార్జున, వాసం బెన్నేశ్వరరావు, బైలపూడి శ్రీరామ్మూర్తి, భీమిరెడ్డి అప్పలనాయుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతకాయల రవికుమార్, యర్ర చినసత్యనారాయణ, గెడ్డం కొండయ్యానాయుడు, ఆడారి రమణ, షేక్‌జానీ, వేగి గోపి, రుత్తల శ్రీనువాస్ పాల్గొన్నారు.



కోటనందూరులో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



తుని రూరల్‌లో స్వీట్లు పంచుకుంటున్న టీడీపీ శ్రేణులు



తొండంగి రూరల్‌లో సంబరాల్లో టీడీపీ నాయకులు



సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

తేటగుంటలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

తునిరూరల్: తేటగుంటలో శివారు చెరువుగట్టు సమీపంలో లిక్కర్‌షాపు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. అధికారులు అటువైపుగా వస్తున్నారన్న సమాచారంతో నిర్వాహకులు పరారయ్యారు. దీంతో చుట్టుపక్కల క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టిన అధికారులు మద్యం విక్రయాలు జరిగితే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐ ఎమ్.రామకృష్ణదాస్ పాల్గొన్నారు.

●మినీ ఇంటర్వ్యూ



పశుసంవర్ధకశాఖ ద్వారా పలు సేవలు

కె.సత్యనారాయణ
అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధకశాఖ

●పశుసంవర్ధకశాఖ ద్వారా పశువులకు అందుతున్న వైద్య సేవలు ఏమిటి?
ప్రస్తుతం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నాం. కడియం, జేగురుపాడు, దుళ్ళ, మురమండ పశువైద్యశాలలతో పాటు అన్ని గ్రామాల్లో పశువులకు ఈ టీకాలు వేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

●గాలికుంటు వ్యాధి లక్షణాలు ఏమిటి?
పశువులకు నోరు, చిగుళ్లు, నాలుక మీద గుల్లలుగా ఏర్పడి మేతమేయలేవు. నోటి నుంచి చొంగ రావడం, కాళ్ళ గిట్టల మధ్య పుండ్లు ఏర్పడడం వంటి లక్షణాలు ఉంటాయి.

●పశువులకు ఏ విధంగా దాణా ఇవ్వాలి?
గేదెలకు పచ్చ, ఎండుగడ్డి ఇవ్వాలి. 60నుంచి 65శాతం పీచు పదార్థం (పచ్చిమేత నుంచి రెండొంతులు, ఎండుగడ్డి నుంచి ఒకొంతు ఉండేలా చూడాలి). అలానే 35నుంచి 40శాతం దాణా పదార్థం గేదెకు ఇవ్వాలి.

●చూడిగేదెల సంరక్షణ ఎలా ఉండాలి?
చూడిగేదె ఈనడానికి రెండు వారాల ముందు పాలు తీయకుండా ఎండగట్టాలి. మొదట రెండు పూటల నుంచి ఒకపూటకు, తరువాత రెండు రోజులకు, మూడు రోజులకు ఒకసారి, తరువాత వారానికి ఒకసారి ఇలా పాలు తీస్తూ ఎండగట్టాలి. అపుడు మరుసటి ఈతలో గేదె పాల ఉత్పత్తి బాగా ఉంటుంది.

● కడియం





ధవళేశ్వరంలో విజయోత్సవం నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు

అభివృద్ధికే పట్టం కట్టారు

కడియంలో టీడీపీ విజయోత్సవ ర్యాలీ
పలుచోట్ల సంబరాలు

కడియం: నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయంపై కడియంలో ఆ పార్టీ నేతలు సంబరాలు జరిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి సోమవారం ర్యాలీగా దేవీచౌక్ సెంటర్ వరకు వెళ్ళారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేకుకట్ చేసి నాయకులకు, పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు పంచారు. బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అభివృద్ధి సాధిస్తుందని అందుకే ప్రజలు సీఎం చంద్రబాబునాయుడుకు మద్దతునిస్తూ తమ పార్టీ అభ్యర్థికి విజయం చేకూర్చారని హర్షం వ్యక్తం చేశారు. కాకినాడ నగరపాలక ఎన్నికలు, 2019 ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం సాధిస్తుందని వారు ఆకాంక్షించారు. ప్రజలు ఈ ఎన్నికల్లో అభివృద్ధికి ఓటేసారని, అనవసరమైన మాటలు చెప్పేవారిని దూరంగా ఉంచుతా రన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, జడ్పీటీసీ పాలపర్తి రోజా, టీడీపీ నాయకులు వెలుగుబంటి ప్రసాదు, అన్నందేవుల చంటి, డా.వెలుగుబంటి వెంకటాచలం(నాని), ప్రత్తిపాటి రామారావుచౌదరి, గుత్తుల హరిప్రసాద్, వారా రాము, అనుసూరి గోవిందరాజులు, బోడపాటి గోపి, గెడ్డం శివ, నాగిరెడ్డి వీరశివాజీ, నేలపూడి కింగ్‌మోజెస్, అల్లంపల్లి సురేష్, పాలపర్తి ప్రకాష్‌కుమార్, బొర్సు వెంకటేశ్వరరావు, చిలుకూరి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



కడియంలో కేకు కట్‌చేస్తున్న దృశ్యం

ధవళేశ్వరంలో..

నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించడంతో స్థానిక టీడీపీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. స్థానిక బస్‌స్టాండ్ సెంటర్‌వద్ద టీడీపీ పట్టణాధ్యాక్షుడు పుక్కెళ్ల సత్తిబాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఎన్‌టీఆర్ విగ్రహానికి పూమలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. అభివృద్ధికే ప్రజలు పట్టంకట్టారని దీనికి నిదర్శనమే ఈ విజయమన్నారు. అలాగే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా విజయపతాకం ఎగురవేస్తామని టీడీపీ నేతలు ధీమావెళ్ళబుచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి, అడపా శ్రీను, బర్రి సుబ్బారావు, విన్నకోట సత్తిబాబు, కొత్యాల సుబ్బారాయుడు, బత్తిన బ్రదర్స్ , ఇళ్ళ రాంబాబు, నాళ్ళ రమేష్, మల్లిపూడి శ్రీను, నందిగం సత్యానారయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

తునిరూరల్: మండలంలో తుని నర్సీపట్నం రహదారిపై డి.పోలవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి. కోటనందూరు మండలం మల్లవరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఒకే బైక్‌పై ప్రయాణిస్తు తుని నుంచి వస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైలపూడి సత్తిబాబు, గాడి కన్నబాబు, గాడి రాజ్‌కుమార్‌కు తీవ్రగాయాలవ్వడంతో స్థానికులు 108కి సమాచారం ఇచ్చారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యంఅందించారు.



ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక



ఎస్టీయూ నూతన కార్యవర్గం

కడియం: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) సర్వసభ్య సమావేశం సోమవారం సీహెచ్ వీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్టీయూ జిల్లా కార్యదర్శి చొప్పా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం మండల నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా కె.శ్యామ్‌బాబు, అధ్యక్షుడిగా కె.లక్ష్మణకుమార్, ప్రధానకార్యదర్శిగా దాసరి శివ, ఉపాధ్యక్షుడిగా కె.శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీగా ఎస్.శ్రీనివాస్, ట్రెజరర్‌గా నాగవేంద్ర ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మహిళా విభాగం సెక్రటరీ సీతామహాలక్ష్మి, సభ్యులు బొర్రా వీర్రాజు, కె.లలిత తదితరులు పాల్గొన్నారు.

అంతర్‌పంటలతో రైతులకు అధిక లాభాలు

ఆత్మాపీడీ పద్మజ



వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న ఆత్మా అధికారులు

కడియం: అంతర్ పంటలద్వారా రైతులు అధిక ప్రయోజనం పొందవచ్చునని ఆత్మ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి.పద్మజ తెలిపారు. జేగురుపాడు, కడియపుసావరం గ్రామాలలో ఆత్మా సౌజన్యంతో ఏర్పాటు చేసిన ప్రదర్శన క్షేత్రాలను సోమవారం ఆత్మాపీడీ పి.పద్మజ డీపీడీ పీవీఎస్ నాగాచారి సందర్శించారు. జేగురుపాడులో నాగంబేబి పొలంలో బొప్పాయిలో అంతర్ పంటగా బంతిపూల మొక్కలు, కడియపుసావరంలో కోడూరి సుబ్బారావు పొలంలో కాగడామల్లిపూల తోటలో అంతర్‌పంటగా కనకంబరం పూలసాగు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మా సహాయ సాంకేతిక అధికారులు కే.దుర్గాబాబు, ఎం.దీపిక, మాదవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరికి అధికారుల అభినందనలు

కడియం: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన చిలుకూరి శ్రీనివాసరావును వచ్చేనెల 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అధికారులు అభినందించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు చిలుకూరికి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి, ఎంఈవో వి.లజపతిరాయ్, గృహనిర్మాణశాఖ ఏఈ బి.సత్యనారాయణమూర్తి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది రమణమూరి అధికారులు ఉన్నారు.



చిలుకూరిని సత్కరిస్తున్న అధికారులు

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	జయ జానకి నాయక
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	వివేకం
మురళీకృష్ణ	అర్జున్‌రెడ్డి

పొలం తగాదాలో ఇద్దరికి గాయాలు

గండేపల్లి: మండలంలోని కె.గోపాలపురంలో నాయకుల సూరిబాబు పొలంలో సోమవారం తగాదా జరగడంతో ఇద్దరు గాయపడ్డారు. పొలంలో తుప్పలు నరుకుతుండగా ఒకరిపై మరొకరు కత్తులు దూసుకోవడంతో వీరెడ్డి కృష్ణమ, నాగులాపల్లి శివకుమార్ గాయాలపాలయ్యారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మోరంపూడి సెంటర్లో మిఠాయిల పంచుతున్న దృశ్యం



కాతేరులో టీడీపీ విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కాకినాడలోనూ విజయమే

రాజమహేంద్రవరంరూరల్: నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమాబ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా రాజమహేంద్రవరం రూరల్ మండలంలో పలు చోట్ల టీడీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోకూడా తెలుగుదేశంపార్టీ ఘనవిజయం సాధిస్తుందని టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు మార్ని వాసుదేవరావు, జిల్లా అధికార ప్రతినిధి గంగిన హనుమంతరావు అకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అవినీతి రహిత పాలనే ఈ విజయానికి నిదర్శనమన్నారు. తెలుగుదేశం పార్టీ విజయాలను ఎవ్వరూ అపలేరన్నారు. ఈనేపథ్యంలో మోరంపూడి సెంటర్లో టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు మార్నివాసుదేవరావు అధ్యక్షతన ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ర్యాలంగి వీరవెంకటసత్యనారాయణ, దండమూడి సత్యప్రసాద్, మచ్చేటి శివసత్యప్రసాద్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాతేరులో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గంగిన వీరహనుమంతరావు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలిపే బాబురావు, మోతా పాపాయమ్మ, గంగిన తిరుమలరావు, తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్ నున్న కృష్ణ, వేముల చిన్నా, కుళాయిల రాంబాబు, నక్కా ఆనంద బాబు తదితరులు పాల్గొన్నారు. రాజవోలులో దళిత నాయకుడు గ్రామ జన్మభూమి కమిటీ సభ్యుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మలపూడి రామకృష్ణ, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుపై టీడీపీ కార్యాలయంలో సంబరాలు

రాజమహేంద్రవరం సిటీ: నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ అఖండ విజయాన్ని సాధించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజమహేంద్రవరంలో విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. రాజమహేంద్రవరం టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మేయర్ పంతం రజనీశేషసాయి ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధిని నంద్యాల ప్రజలు గుర్తించి తమ పార్టీ అభ్యర్థిని మంచి మెజార్టీతో గెలిపించారన్నారు. ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రతిపక్షం ఎన్ని కుట్రలు చేసినా ధర్మానికీ, అధర్మానికీ నంద్యాలలో జరిగిన యుద్ధంలో అంతిమ విజయం ధర్మానిదే నని ప్రజలు నిర్ణయించారన్నారు. ఫ్లోర్‌లీడర్ వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ నంద్యాలలో టీడీపీ విజయం కాకినాడకూ వర్తిస్తుందన్నారు. ఇక్కడా తమ పార్టీయే గెల పొందుతుందని చెప్పారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద పెద్దఎత్తున బాణసంచాకాల్చారు. అక్కడినుంచి కోటిపల్లి బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విజయోత్సవ సంబరాలు నిర్వహించి బాణాసంచాతో సందడి చేశారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు బెజవాడ రాజ్‌కుమార్, కొమ్మా శ్రీనివాసరావు, బూరా దుర్గాంజనేయరావు, మర్రి దుర్గాశ్రీనివాసరావు, గరగా పార్వతి, సింహానాగమణి, మజ్జి పద్మ, రెడ్డిపార్వతి, టీడీపీ నాయకులు మానే దొరబాబు, మేరపురెడ్డి రామకృష్ణ, నక్కాదేవీవరప్రసాద్, పితాని కుటుంబరావు, గోవింద్, మజ్జి శ్రీనివాస్, సంజయ్, పండు పాల్గొన్నారు.

సీఎం కృషిని ప్రజలు గుర్తించారు

● ఎమ్మెల్సీ ఆదిరెడ్డి



సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలూ పాటుపడుతూ రాజీలేకుండా చేస్తున్న కృషిని నంద్యాల ప్రజలు గుర్తించారని ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. నంద్యాల టీడీపీ ఘనవిజయంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఏర్పడిన ఆంధ్రరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షనేత వ్యాఖ్యానించిన దానికి కట్టుబడి రాజకీయ సన్యాసం తీసుకోవాలన్నారు. రోజా ఐరెన్‌లెగ్ అని, అందుకే ఆమె ఎక్కడ అడుగు పెట్టినా అక్కడ ఆ పార్టీ ఓటమి తప్పదని అన్నారు. కాకినాడలో కూడా తమ పార్టీ అఖండ విజయం సాధించబోతోందన్నారు.

జగన్ రాజకీయ సన్యాసం తీసుకుంటారా

● గుడా చైర్మన్ గన్నికృష్ణ



టీడీపీ పాలన రెఫరెండమ్ అని వ్యాఖ్యలు చేసిన ప్రతిపక్షనేత జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల ఫలితాల నేపథ్యంలో రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని గుడాచైర్మన్ గన్నికృష్ణ ప్రశ్నించారు. నంద్యాల విజయంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ విజయాన్ని ముందుగానే ఊహించామన్నారు. ఇంత భారీ మెజార్టీ రావడానికి సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషే కారణమన్నారు. ఈ ఎన్నికల్లో జగన్ ఫ్యాక్షన్ డైలాగులు, వైసీపీ స్టార్ క్యాంపైనర్ వెకిలి చేష్టలకు ప్రజలే బుద్ధి చెప్పారన్నారు. నంద్యాల ప్రజల తీర్పును ప్రతిపక్షనేత గౌరవించి రాజకీయ సన్యాసం తీసుకోవాలన్నారు. కాకినాడ ఎన్నికల్లోను టీడీపీయే ఘనవిజయం సాధిస్తుందన్నారు.

నేతల హర్షం

రాజమహేంద్రవరం సిటీ: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంపట్ల ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హర్ష వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో కూడా టీడీపీకి తిరుగులేదన్నారు.

ఘనంగా హీరో సుమన్ పుట్టిన రోజు వేడుకలు

ధవళేశ్వరం: సినిహీరో సుమన్ పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఫ్యాన్స్ అధ్యక్షుడు మద్దాల అను ఆధ్వర్యంలో ధవళేశ్వరం యూపీ స్కూల్‌లో పిల్లలకు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి.సత్తిబాబు, కురసాల చిన్నా, సీతారామ రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సుమన్ అభిమానులు

రుణాల మంజూరులో పారదర్శకత పాటించాలి



ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందిస్తున్న ఏసు తదితరులు

రాజమహేంద్రవరంరూరల్: ప్రభుత్వం సబ్సీడీతో కూడిన రుణాల మంజూరు విషయంలో అధికారులు పారదర్శకత పాటిస్తూ అర్హులైన వారికి రుణాలు అందేలా చూడాలని బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు యానాపు యేసు ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో రమణారెడ్డి, తాహసీల్దార్ పోసియ్యలకు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా ఇంటిరుణాలు మంజూరు విషయంలో కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇళ్ళులేని నిరుపేదలందరికీ లబ్ధిచేకూరేలా చూడాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం తాహసీల్దార్, ఎంపీడీవోలు, వీఆర్‌వో, గ్రమ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జనం చేసే ప్రక్రియలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ముందుగా గ్రామాల్లో ఎన్ని చోట్ల వినాయకచవితి విగ్రహాలు నిలబెట్టారు వాటిలో ప్లాస్టర్‌ఆఫ్‌పారిస్‌తో చేసిన విగ్రహాలు ఎన్ని ఉన్నయో చూడాలన్నారు. ప్లాస్టర్‌ఆఫ్‌పారిస్ విగ్రహాలు ఏర్పాటుచేసిన వారినుంచి రుసుము వసూలు చేయాలన్నారు. 2, 3, 4 తేదీల్లో వినాయక నిమజ్జన ఎక్కువగా చేస్తారని ఉన్నతాధికారులు సూచనల ప్రకారం లా అండ్‌ఆర్డర్ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. రాత్రి 9గంటలలోపు నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ముందుగా రూట్ మ్యాప్ తయారు చేసి వినాయకచవితి నిమజ్జన కమిటీ సభ్యులకు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి ఆచూకీ లభ్యం

ఆత్రేయపురం: అనుమానాస్పదంగా మృతిచెందిన వివాహిత ఆచూకీ లభ్యమైంది. ఆత్రేయపురం మండలం లొల్ల మురుగుడ్రెయిన్‌లో ఈనెల 27న లభ్యమైన మృతదేహానికి సంబంధించి అనుమానాస్పద మృతిగా కేసునమోదు చేశారు. మృతురాలు రావులపాలేనికి చెందిన దూది కామాక్షి (30)గా గుర్తించారు. మృతి కారణాలు విచారణలో వెల్లడి కావాల్సిఉంది. మురుగుడ్రెయిన్‌లో శవమై కనిపించిన మృ తురాలి వివరాలపై పోలీసులు ఆరాతీస్తున్నారు. హత్య లేక ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు.

'ఇసుక సేకరణకు గిట్టుబాటు ధర నిర్ణయించాలి'

మామిడికుదురు: పాశర్లపూడి రీచ్‌లో నావల ద్వారా ఇసుక తీస్తున్నవారికి గిట్టుబాటు ధర కల్పించాలంటూ ఎంపీడీవో జి.రామశివాజీకి ఇసుక కార్మికసంఘ సభ్యులు కోరారు. సోమవారం ఎంపీడీవోకు సభ్యులు వినతిపత్రం అందించారు. వీటిలో పడవలు ద్వారా ఇసుకతెచ్చి ట్రాక్టర్లకు ఎగుమతి చేయడానికి యూనిట్‌కు రూ.900 చెల్లించేలా నిర్ణయం చేయాలని కోరారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మికసంఘ డివిజన్ నాయకులు కొండా దుర్గారావు మాట్లాడుతూ గతంలో యూనిట్‌కు రూ.800 ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రస్తుతం ఈర్యాంపు టూరిజంశాఖ ఆధీనంలోకి వెళ్లడం వల్ల దిగుమతి, ఎగుమతికి అదనపు భారం పడుతుందని, అందువల్ల యూనిట్‌ధర పెంచాలని కోరారు. మల్లాడి పెదసత్యనారాయణ పాల్గొన్నారు.

వీఆర్వో రాయుడుకు సన్మానం



వీఆర్వో ను సన్మానం చేస్తున్న తహసిల్దార్

పి.గన్నవరం రూరల్: విధి నిర్వహణలో సేవచేసే ప్రతి ఉద్యోగికి ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని తహసీల్దార్ డి.సునీల్‌బాబు పేర్కొన్నారు. ఉత్తమ వీఆర్వోగా అవార్డును స్వీకరించిన రాయుడును సోమవారం ఘనంగా సన్మానించి అనంతరం మాట్లాడారు. ఉత్తమ వీఆర్వోగా ఎంపికైన రాయుడును దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ డి.శ్రీనివాస్, ఆర్ఐ జి.ఉమాశంకర్, ఎన్.శ్రీనివాసరావు, పీఎస్‌పీ రమణమూర్తి, వీఆర్వోల సంఘ అధ్యక్షుడు దేశిరాజు సీతారామయ్య, సంఘ కార్యదర్శి నారాయణ, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

విభూది అలంకరణలో గణపతి

అంబాజీపేట: తహసీల్దార్ కార్యాలయం వద్ద వేంచేసియున్న శ్రీలక్ష్మిగణపతిని విభూదితో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు మర్ల శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో గణపతిని గురువారం సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయంలో మహిళా భక్తుల ఆధ్వర్యంలో లలితాపారాయణం ఆలపించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను చేపట్టారు. మండలంలో ఏర్పాటు చేసిన గణపతి మందిరాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పందిర్లలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించారు.

హోంశాఖ కార్యదర్శి పూజలు

అయినవిల్లి: పాండిచ్చేరి ప్రభుత్వ హోంశాఖ కార్యదర్శి వై.లక్ష్మీనారాయణరెడ్డి సోమవారం అయినవిల్లి సిద్ధివినాయక స్వామిని దర్శించుకున్నారు. తొలుత ఆలయ మర్యాదలతో లక్ష్మీనారాయణరెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు సురేష్ వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

దాడికేసులో ముగ్గురి అరెస్టు

మామిడికుదురు: నగరం గ్రామంలో జరిగిన దాడికేసులో ముగ్గురు నిందితులను అరెస్టుచేసి, రాజోలు కోర్టులో హాజరుపరిచినట్టు నగరం ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు తెలియజేశారు. నగరంలోని మంజులా కర్బలా వద్ద గత బుధవారం పాతకక్షల నేపథ్యంలో సర్కిల్ ఫకార్‌సాహెబ్‌పై సయ్యద్‌రూహీ, మీర్జా మహ్మద్, మీర్జా మొహిష్షీన్ దాడిచేసి గాయపర్చారని, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్టుగా ఎస్ఐ తెలిపారు. ముగ్గురు నిందితులను అరెస్టులో రాజోలు కోర్టులో హాజరుపర్చామన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	వివేకం
శ్రీనివాస	అర్జున్‌రెడ్డి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

నంద్యాల విజయంపై టీడీపీ శ్రేణుల సంబరాలు



పి.గన్నవరం త్రిరోడ్ సెంటర్‌లో నంధ్యాల విజయంపై సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ శ్రేణులు

పి.గన్నవరం రూరల్:రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లు భారీ విజయాన్ని అందించారని తెలుగుయువత జిల్లా ఉపా ధ్యక్షుడు పులపర్తి రవిబాబు పేర్కొన్నారు. నంద్యాలలో టీడీపీ విజయంపై త్రిరోడ్‌సెంటర్‌లో జరిగిన విజయోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కాకినాడలో మంగళవారం జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ హవా కొనసాగుతుందన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి మిఠాయిలు పంచారు. బాణసంచా కాల్పులతో సంబరాలు జరుపుకున్నారు. గంటి పెదపూడిలో గ్రామశాఖ అధ్యక్షుడు బొరుసు సుబ్బరాజు, లంకల గన్నవరంలో గ్రామశాఖ అధ్యక్షుడు గనిశెట్టి ఈశ్వర్ ఆధ్వర్యంలో జొన్నల్లంక యూత్ విజయోత్సవాలు జరుపుకున్నారు. చాకలిపాలెం సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో చొల్లంగి సత్తిబాబు, ముచ్చెర్ల సాయిసత్యనారాయణ, సంసాని పెద్దిరాజు, సత్యనారాయణరాజు, యాండ్ర శ్రీనివాసరావు, గుత్తుల దాసు, నేలపూడి దుర్గారావు, కుంపట్ల నాయుడు, కొండా వెంకటేశ్వరరావు, తరపట్ల ప్రసాద్, కట్టా అబ్బు, గోగి రమేష్, చీకట్ల అర్జునరావు, యాండ్ర దొరబాబు పాల్గొన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టారు:

రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారని జిల్లా ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్ మోనటరింగ్ కమిటీ సభ్యులు స్టాలిన్‌బాబు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఇందుకూరి నరసింహరాజు పేర్కొన్నారు. కాకినాడలో జరుగు కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీయే విజయదుందుభి మోగిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

టీడీపీ విజయోత్సవ ర్యాలీ

అయినవిల్లి: నంధ్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించడంతో మండలంలో టీడీపీ శ్రేణులు విజయోత్సవం నిర్వహించారు. సోమవారం టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయినవిల్లిలంక పార్టీ కార్యాలయం నుంచి ముక్తేశ్వరం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్చారు. 2019 ఎన్నికల్లోనూ టీడీపీ విజయమే లక్ష్యంగా కేడర్ కృషి చేయాలన్నారు. ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, జడ్పీటీసీ గంగుమళ్ల కాశీ అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శి నేదునూరి వీర్రాజు, సయ్యపురాజు సత్యనారాయణరాజు, మద్దాల సుబ్బారావు, సర్పంచ్‌ల సమాఖ్య కార్యదర్శి గుమ్మళ్ల శ్రీనివాస్, గంగుమళ్ల శ్రీనివాస్, నేరేడుమిల్లి వినయ్‌కుమార్, మోర్త సత్తిబాబు పాల్గొన్నారు.

ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టారు

మామిడికుదురు: నంద్యాల ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధికి పట్టం కట్టారని జడ్పీటీసీ సభ్యుడు విత్తనాల మాణిక్యాలరావు, టీడీపీ మండల అధ్యక్షుడు సూదా బాబ్జీ పేర్కొన్నారు. టీడీపీ నంద్యాల ఉప ఎన్నికలో ఘనవిజయం సాధించడంపై మండలంలోని మామిడికుదురు, పాశర్లపూడి, మగటపల్లి గ్రామాల్లో సంబరాలు నిర్వహించారు. మామిడికుదురు బస్టాండ్ కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీకి ప్రజల్లో అభిమానం ఉందనడానికి నంద్యాల విజయం నిదర్శనమని ఈసందర్భంగా పలువురు పేర్కొన్నారు. కాకినాడలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీ ఘనవిజయం సాధిస్తుందని పలువురు తెలియజేశారు. కార్యక్రమంలో బాలబాలాజీ దేవస్థానం ఛైర్మన్ మొల్లేటి శ్రీనివాస్, కొమ్ముల నాగబాబు, మెండా వెంకటేశ్వరరావు, ఈలి శ్రీనివాస్, మామిడిశెట్టి వెంకటేశ్వరరావు, కొండా జగదీష్, దొంగ సత్యనారాయణ, మొల్లేటి పార్వతి, అన్వర్ ఇనాయత్ హుస్సేన్, బోనం బాబు, చుట్టుగుళ్ల కిషోర్, మద్దాల నాగబాబు, నామన నాన్నారు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల విజయోత్సవ సంబరాలు

అంబాజీపేట: నంద్యాల ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంపై టీడీపీ నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. స్థానిక సెంటర్‌లో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు గణపతి బాబులు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి టీడీపీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. పుల్లేటికుర్రు సెంటర్‌లో గ్రామకమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బొంతు పెదబాబు, ఎంపీపీ దాసరి వీరవెంకట సత్యనారాయణ, వైస్ ఎంపీపీ నిమ్మకాయల చిన్న, సర్పంచ్ కాండ్రేగుల గోపాలకృష్ణ, మండల కార్యదర్శి గుడాల ఫణి, నాయకులు అరిగెల బలరామమూర్తి, రవణం రాము, దొమ్మేటి పరమేశ్వరరావు, చిన్నం విజయరావు, కోట మురళీధర్, కొత్తపల్లి రామకృష్ణ, నాగాబత్తుల సుబ్బారావు, యర్రంశెట్టి బలరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



అంబాజీపేటలో స్వీట్లు పంచుతున్న టీడీపీ నాయకులు



అయినవిల్లిలో టీడీపీ విజయోత్సవ ర్యాలీ



మామిడికుదురులో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

నిర్మాణాల లక్ష్యం పూర్తికాని ఉద్యోగులపై చర్యలు

అంబాజీపేట: వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మాణ లక్ష్యాలు ప్రతి ఉద్యోగి పూర్తిచేయాలని మండల ప్రత్యేకాధికారి బి.కె.దుర్గాప్రసాద్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామస్థాయి ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ దాసరి వీరవెంకట సత్యనారాయణ మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మించుకొన్న ప్రతి లబ్ధిదారునికి బిల్లులు తక్షణమే మంజూరు చేసే బాధ్యత ఉద్యోగులదేనన్నారు. ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాధ్ మాట్లాడుతూ మండలంలో ఓడీఎఫ్‌గా నాలుగు గ్రామాలను ఎంపిక చేశామన్నారు. ఇరుసుమండ, చిరతపూడి, కముజువారిలంక, పుల్లేటికుర్రు గ్రామాల్లో సంపూర్ణంగా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకున్నారన్నారు. మిగిలిన గ్రామాల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. లక్ష్యం పూర్తికాని ఉద్యోగులను తొలగించేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో హెచ్చరించారు. సమావేశంలో ఎంఈవో ఎం.సుభాష్‌బాబు, మండల మహిళా సమాఖ్య నాయకురాలు నేదునూరి దుర్గాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఎఎన్ఎం, ఉపాధి క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



పి.గన్నవరం రూరల్: పి.గన్నవరం మండలం ముంగండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు వందమంది పూర్వవిద్యార్థులు పాల్గొని ఆ సమయంలో విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సమ్మేళనం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో డీఎస్ఎన్ మూర్తి, టి.పవన్, జీఎస్ఎస్ భట్, ఎన్.చంద్రశేఖర్, ఎన్.శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయకునికి గరికపూజ

మామిడికుదురు: పాశర్లపూడి బాడవలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గరికపూజ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉండ్రాళ్లపూజ నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 1వ తేదీ శుక్రవారం 9గంటలకు వేగి లక్ష్మీనారాయణ, సుభద్ర దంపతులచే శ్రీలక్ష్మీగణపతి హోమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పై కార్యక్రమాలన్నీ మల్లుభట్ల కృష్ణశర్మ, వాడపల్లి శ్రీకాంత్ పర్యవేక్షణలో వక్కలంక వీరవెంకటసత్యమహేష్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

'వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి'



మొగలికుదురులోని శ్రీచైతన్యస్కూలులో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి కె.ప్రభాకర్

మామిడికుదురు: ప్రమాదకర వ్యాధుల పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి కాశిన ప్రభాకర్ పేర్కొన్నారు. ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం మొగలికుదురులోని శ్రీచైతన్యస్కూల్‌లో సోమవారం జరిగింది. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి పాల్గొని చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో పూర్తిస్థాయిలో వ్యాక్సిన్ వేశామని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే నగరం పీహెచ్‌సీలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని దానిని వినియోగించుకోవాలని కోరారు. ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అంటువ్యాధులకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డీసీఎంవో బి.రాజేంద్రకుమార్, స్కూలు ప్రిన్సిపాల్ వై.మీనాకుమారి, ఏవో కోటేశ్వరరావు, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు మద్దాల శ్రీనివాసరావు, ఎం.ఏడుకొండలు, విమల కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.